భవిష్యత్ ప్రజాపాలన
మా వార్త రేపటి భవిష్యత్తుకు నిదర్శనం
bhavishyatprajapalana.in / epaper.bhavishyatprajapalana.in
తెలుగు దినపత్రిక
ASN NEWS
ఎడిటర్ : చిట్ల విజయ్‌కుమార్ రెడ్డి తెలంగాణ - రంగారెడ్డి సంపుటి : 01 సంచిక : 84 ఆదివారం , ఏప్రిల్ 26 , 2026 , పేజీలు - 12 వెల : 1 /-


# మమత, మోడీ..ఇద్దరూ ఇద్దరే...

- ఆమె బెంగాల్‌ను..ఆయన దేశాన్ని నాశనం చేస్తున్నారు
- ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ నేత రాహుల్



**కోల్‌కతా,ఏప్రిల్ 25** ప్రధాని నరేంద్ర మోదీ, బెంగాల్ సీఎం మమతా బెనర్జీలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇద్దరూ అధికారం కోసం ఆరాటపడుతూ.. దేశ సంపదను ధనికులకు దోచిపెడుతున్నారని మిగతా2లో...

# ఎపి హైకోర్టు తొలి మహిళా సిజెగా జస్టిస్ లీసా గిల్ ప్రమాణ స్వీకారం




**అమరావతి,ఏప్రిల్ 25 :** ఎపి హైకోర్టు తొలి మహిళా సిజె గా జస్టిస్ లీసా గిల్ శనివారం ప్రమాణ స్వీకారం చేశారు. లోక్‌భవ న్‌లో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఆమెతో ప్రమాణం చేయించారు. ఈ మిగతా2లో...

# మే 9న తెలంగాణకు ప్రధాని మోడీ పర్యటన


- రాష్ట్రంలో పలు ప్రాజక్టులకు ప్రారంభోత్సవాలు



**హైదరాబాద్,ఏప్రిల్ 25 :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలంగాణలో వచ్చే నెల 9వ తేదీన పర్యటించనున్నారు. ప్రధాని పర్యటనలో భాగంగా సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో భారీ బహిరంగ సభ మిగతా2లో...

# కవిత పార్టీతో ఒరిగేదేమీ లేదు

- తెలంగాణలో వచ్చేదే బిజెపియే..
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు



**హైదరాబాద్,ఏప్రిల్ 25 :** కల్వకుంట్ల కవిత నేడు తెలంగాణ రాష్ట్ర సేన పార్టీ పేరు ప్రకటించారు. ఇక కవిత కొత్త పార్టీపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు స్పందించారు. కేఏ పాల్ కూడా పార్టీ పెట్టారని గుర్తు చేశారు. ఏ పార్టీ ప్రజల గురించి ఆలోచిస్తుంది.. అనేది ప్రజలు ఆలోచించాలని పిలుపు నిచ్చారు. 12 ఏళ్ల మిగతా2లో...

# తొలి ప్రైవేటు ఆర్బిటల్ రాకెట్ విక్రమ్-1

- జెండా ఊపి ప్రారంభించిన సిఎం రేవంత్

**హైదరాబాద్,ఏప్రిల్ 25 :** హైదరాబాద్ స్కైరూట్ ఏరోస్పేస్ వేదికగా దేశపు తొలి ప్రైవేటు ఆర్బిటల్ రాకెట్ విక్రమ్-1 ప్రయాణం మొదలు కానుంది. ఇందులో భాగంగా మ్యాక్స్-క్యూ క్యాంపస్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు, పలువురు అధికారులు హాజరయ్యారు. శ్రీహరి కోటకు పంపనున్న రాకెట్ విక్రమ్-1ను సీఎం జెండా ఊపి ప్రారంభించారు. ప్రీ ఫ్లైట్ పరీక్షలన్నింటినీ పూర్తి చేసుకొని తదుపరి ప్రయోగం కోసం.. సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్‌కు ఇది చేరుకోనుంది. ఇండియాలోనే తొలి ప్రైవేట్ రాకెట్ గా రికార్డుకెక్కిన విక్రమ 1 రాకెట్ ను ఫ్లాగ్ ఆఫ్ చేసి శ్రీహరి కోటకు పంపారు సీఎం రేవంత్ రెడ్డి. 2026 ఏప్రిల్ 25న శంషాబాద్ ఏరోస్పేస్ పార్క్‌లోని మిగతా2లో...







# మరో 47మంది అజ్ఞాత మావోల లొంగుబాటు

- గణపతి తదితరులు ఇంకా అజ్ఞతంలోనే ఉన్నారు
- తెలంగాణ డిజిపి శివధర్ రెడ్డి వెల్లడి

**హైదరాబాద్,ఏప్రిల్ 25 :** తెలంగాణలో మావోయిస్టు ఉద్యమం అంతిమదశకు చేరుకోవడంతో మిగిలిన వారు కూడా లొంగుబాట పట్టారు. రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మొత్తం 47 మంది అజ్ఞాత మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయి జనజీవన స్రవంతిలో చేరారు. లొంగిపోయిన వారిలో దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యులు, అలాగే దక్షిణ బస్తర్ డివిజనల్ కమిటీకి చెందిన కీలక నేతలు ఉన్నారు. మిగతా2లో...


# ఆర్టీసిని బలోపేతం చేయడమే లక్ష్యం

- సమ్మె సమయంలో కార్మికులతో చర్చించి పరిష్కరించాం
- ప్రజాప్రతినిధులతో జూమ్ కాల్‌లో చర్చించిన మంత్రి పొన్నం


2లో

# తెలంగాణ రాజకీయ యవనికపై కొత్త పార్టీ

- కవిత సారథ్యంలో తెలంగాణ రాష్ట్ర సేన ఆవిర్భావం
- తెలంగాణ కోసం పిడికిలి బిగించి కొట్లాడినం
- నా చెమటను చిందించి..పోరాటం చేశా..
- సామాజిక తెలంగాణ కల సాకారం కాలేదు
- తెలంగాణ కోసం పోరాడిన వారంతా మోసపోయారు
- మునుపటి కెసిఆర్..ఇప్పుడు లేడన్నది సత్యం
- పాలమూరు-రంగారెడ్డిని కూడా పూర్తి చేసుకోలేదు
- అందుకే ప్రజల పక్షాన..ప్రజల కోసం టిఆర్ఎస్‌తో వచ్చా
- పార్టీ పేరు, జెండా, ఎజెండాను ప్రకటించిన కవిత



**హైదరాబాద్,ఏప్రిల్ 25 :** తెలంగాణ రాజకీయ యవనికపై కొత్త పార్టీ ఆవిర్భవించింది. కల్వకుంట్ల కవిత నూతన రాజకీయ పార్టీని ప్రకటించారు. 'తెలంగాణ రాష్ట్ర సేన'గా నామకరణం చేశారు. ఈ మేరకు మేడ్చల్ జిల్లా మునీరాబాద్‌లో ఏర్పాటు చేసిన భారీ సభలో పార్టీ పేరును కవిత ప్రకటించారు. అనంతరం కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగిస్తూ.. రాష్ట్రంలో ఉన్నమూడు పార్టీలు తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడం లేదన్నారు. బిఆర్ఎస్ పదేళ్ల అవినీతి, కాంగ్రెస్ మోసం, బిజెపిల చేతగానితనం కారణంగా తెలంగాణ రాష్ట్రస సేన ఏర్పాటు తప్పలేదన్నారు. ఈ మూడు పార్టీలకు వ్యతిరేకంగా పోరాడడమే ఎజెండగా ఐదు ప్రధాన హామీలతో పాంచజన్యం పూరించారు. ఏ కలలతో తెలంగాణ తెచ్చుకున్నామో అవి నిజం కాలేదన్నారు. తను తెలంగాణ కోసం అనేక కష్టాలు పడి.. పిడికిలి బిగించి కొట్లాడామన్నారు. జాగృతి కార్యకర్తలు తెలంగాణ సాంస్కృతిక దీపాన్ని పదిలంగా కాపాడుకున్నారని చెప్పారు. కాళరాత్రిలో కాగడా వలే తెలంగాణ ఉద్యమకారులకు తెలంగాణ జాగృతి ఉద్యమకారులకు వెలుగునిచ్చింది. తెలంగాణ సమాజానికి కాంతిరేఖగా మారింది. మరోసారి బతుకమ్మను ప్రపంచానికి పరిచయం చేసుకున్నాం. ఇవాళ నా జీవితంలో మరిచిపోలేని రోజు అవుతుంది. తెలంగాణ భవిష్యత్ రాసుకోవడానికి మనందరి భాగస్వామ్యం కావాలి. కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ ఉద్యమ రథం దారి తప్పింది. బీఆర్ఎస్ రాష్ట్ర ప్రజల ఆర్తిని అర్థం చేసుకోలేకపోయింది. సామాజిక తెలంగాణ రథ చక్రం విరిగి ముక్కలైంది. కొత్త రాష్ట్రంలో జరగాల్సిన పనులు సరిగా జరగలేదు. తెలంగాణ వస్తే బానిస సంకెళ్లు పోతాయని భావించాం. కానీ, రైతులకు బేడీలు పడ్డాయి.. ఇసుక దందా వల్ల దళితులు దెబ్బలు తిన్నారు. ఫోన్లు ఎక్కడ వింటున్నారోనని భయం.. వ్యక్తిగత స్వేచ్ఛ లేదు. దారుణమైన నిఘా నీడలో తెలంగాణ అంతా బతికింది. మనం అనుకున్న తెలంగాణ రాలేదనేది ముమ్మాటికీ వాస్తవం. ఆనాడు పరిపాలించిన కుటుంబంలో నేను కూడా ఒక భాగం. అందుకే కొన్ని విషయాల్లో సిగ్గుపడుతున్నా. తెలంగాణ ప్రజలను క్షమించాలని కోరుతున్నా అని ప్రకటించారు. తెలంగాణ సాధించినందుకు చాలా గర్వపడుతున్నా. జన్మధన్యమైందని భావిస్తున్నా. కానీ, తప్పులో నాకూ భాగం మిగతా2లో...



# అసంపూర్తిగా వదిలేసిన ప్రాజెక్టులను పూర్తి చేస్తున్నాం

- ఎన్నికల హామీలు నెరవేర్చే దిశగా అడుగులు వేస్తున్నాం
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి
- 27న రెవెన్యూ,హౌసింగ్ అంశాలపై మంత్రి సమీక్షలు
- ఉమ్మడి నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లా సమావేశాలు

**హైదరాబాద్,ఏప్రిల్ 25 :** బీఆర్ఎస్ పాలనలో అసంపూర్తిగా వదిలేసిన ప్రాజెక్టులను పూర్తి చేస్తూ ముందుకు వెళ్తున్నామని రెవెన్యూ మంత్రి పొంగులేటి తెలిపారు. గత ప్రభుత్వం ప్రారంభించిన పథకాలతో పాటు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కూడా ప్రజా ప్రభుత్వం నెరవేరుస్తుందని ఆయన స్పష్టం చేశారు. ప్రతిపక్షం చేస్తున్న అసత్య ఆరోపణలను లెక్కచేయకుండా, పేదవాడే ఎజెండాగా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని వివరించారు. భూములకు సంబంధించిన సమస్యలపై కూడా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని పొంగులేటి తెలిపారు. వచ్చే 50 రోజుల్లో సాదాబైనామా అంశాల్లో న్యాయమైన సమస్యలు ఉంటే పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ప్రజలకు న్యాయం చేయడమే ప్రభుత్వ ఉద్దేశమని, అభివృద్ధి కార్యక్రమాలను మిగతా2లో...

# మహిళ విద్యా,ఉపాధిపై ప్రభుత్వం దృష్టి

- లాభదాయక వ్యాపారాలపై దృష్టి సారించాలి
- టీనేజ్ బాలికల కోసం స్నేహా సమ్మర్ ప్రోగ్రామ్: మంత్రి సీతక్క వెల్లడి



**హైదరాబాద్,ఏప్రిల్ 25:** మహిళల విద్య, ఉపాధిపై తమ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు. మహిళల ఆర్థికాభివృద్ధికి క్రమశిక్షణ, లాభదాయక వ్యాపారాలపై దృష్టి పెట్టాలని సూచించారు. టీనేజ్ బాలికల కోసం స్నేహా సమ్మర్ ప్రోగ్రామ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. లైఫ్ స్కిల్స్, భద్రత, సైకిల్ ట్రైనింగ్ కార్యక్రమాలు చేపడుతామని.. ఈ కార్యక్రమాలను బాలికలంతా సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సీతక్క దిశానిర్దేశర చేశారు. త్వరలో మహిళా సంఘ సభ్యుల ఎడ్యుకేషన్ ప్రొఫైల్ ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. మహిళల విద్యార్హతలను గుర్తించి ఉన్నత విద్య అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. శనివారం బీఆర్‌కే భవన్‌లో సెర్ప్ డైరెక్టర్లు, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షులతో మంత్రి సీతక్క సమీక్షా సమావేశం నిర్వహించారు. మిగతా2లో...

# తెలంగాణ రాజకీయ యవనికపై కొత్త పార్టీ

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నందుకు క్షమాపణ చెబితే సరిపోదు. సామాజిక తెలంగాణ కోసం నడుం బిగించి కష్టపడి పని చేయాలి. పని చేయడం కోసమే తెలంగాణ రాష్ట్ర సేన (టీఆర్ఎస్) ప్రజల ముందుకు వచ్చిందని అన్నారు. మా పని తీరు ఎలా ఉంటుందో ప్రజలు చూస్తారు. ప్రజలకు మంచి చేయాలంటే పోరాడితే సరిపోదు.. రాజకీయ అధికారం ఉండాలి. అది తోడైతేనే ప్రజలకు మంచి చేయగలం. ఏ పార్టీకైనా ఆత్మ, నేపథ్యం ఉండాలి. బీఆర్ఎస్ సాంకేతికంగా ఉన్నా ఆత్మను కోల్పోయింది. బీఆర్ఎస్ ఆత్మ కోల్పోయినందుకే తెలంగాణ రాష్ట్ర సేన వచ్చింది. నాటి టీఆర్ఎస్ కోసం నా రక్తం, చెమట, సమయం ధారపోశా. పార్టీ బలోపేతం కోసం పని చేశా. ఆనాటి కేసీఆర్ వేరు.. ఇప్పటి కేసీఆర్ వేరు. చేనేత కార్మికులు చనిపోతుంటే.. ఆనాటి కేసీఆర్ భిక్షాటన చేశారు. ఇవాళ్టి కేసీఆర్ మారిన మనిషి.. మర మనిషి.. మన మనిషి కాదు. ఎక్కడ చిన్న కష్టం వచ్చినా ఆ సార్ రారు.. ఎందుకంటే ఆయన మారిన మనిషి. గుంటనక్కలు, తోడేళ్ల చేతిలో కేసీఆర్ ఖైదీ అయ్యారు. పంజాబ్, గుజరాత్, బిహార్ వెళ్లి జాతీయ పార్టీ పెట్టాలని చూశారు. కేంద్రంతో గొడవ పెట్టుకోకుండా ఉండి ఉంటే పాలమూరు పూర్తయ్యేది.

నేను ఎన్ని మాట్లాడినా బీఆర్ఎస్ నేతలు బయటకు వచ్చి జవాబివ్వట్లేదు. సమాధానం చెప్పకపోతే.. ప్రజలే బయటకు లాగి జవాబు చెప్పేలా చేస్తారని కూడా చిన్న హెచ్చరిక చేశారు. తెలంగాణలోని 3.5 కోట్ల మందికి అమ్మగా పరిణతి చెందాలనుకుంటున్నా. అమ్మతనంతో పాలన చేస్తేనే బిడ్డలకు కష్టం వస్తే తీరుస్తుంది. తెలంగాణలో ఏళ్ల తరబడి భూస్వామ్య వ్యవస్థ నడిచింది. ఎందరో మహనీయులు పోరాడితే కొంత సమానత్వం వచ్చింది. మలిదశ ఉద్యమంలో కేసీఆర్, ఉద్యమకారులు పోరాడితే కొత్త రాష్ట్రం వచ్చింది. రాజకీయ శక్తితో పోరాటాలు మిళితం చేసి సామాజిక న్యాయ తెలంగాణ సాధిస్తాం. భాజపాకి రాష్ట్ర ఏర్పాటే ఇష్టం లేదు. 'తల్లిని చంపారు.. పిల్లను బతికించారని' ఒకరు అన్నారు. భారత్, పాక్ విడదీసినట్లు తెలుగు రాష్ట్రాలను విభజించారని మరో ఎంపీ చెప్పారు. అయినా, భాజపా బానిస ఎంపీలు ఒక్క మాట మాట్లాడలేదు.

తెలంగాణ నుంచి 7 మండలాలు లాక్కుంటే భాజపా ఎంపీలు మాట్లాడరు. విభజన హామీలు నెరవేర్చకపోతే భాజపా ఎంపీలు మాట్లాడరు. సామాజిక న్యాయానికి బద్ధ వ్యతిరేకి భాజపా. తెలంగాణ భాజపా ఎంపీలకు సవాల్ విసురుతున్నా.. తెలంగాణ తల్లి బిడ్డలైతే ఏపీలో కలిసిన కనీసం 5 గ్రామాలను వెనక్కి వచ్చేలా చూడాలి. భద్రాచలం వద్ద ఉన్న 5 గ్రామాలు పోతే రాముడి గుడి మునుగుతుంది. గ్రామాలను వెనక్కి తీసుకురావడానికి జాగృతి తరఫున కేంద్రానికి లేఖ రాశాం. మూడు పార్టీలపై అలుపెరగని పోరాటానికి కార్యకర్తలంతా సిద్ధం కావాలని కవిత అన్నారు.

# తొలి ప్రైవేటు ఆర్బిటల్ రాకెట్ విక్రమ్-1

(మొదటి పేజీ తరువాయి)

స్కైరూట్ సంస్థను సందర్శించారు సీఎం. ఆ సంస్థ తయారు చేసిన భారత తొలి ప్రైవేట్ కమర్షియల్ రాకెట్ విక్రమ్-1 గురించి తెలుసుకున్నారు. స్కైరూట్ సంస్థలో రాకెట్ తయారీ, టెక్నాలజీ తదితర అంశాల గురించి చర్చించారు. తొలి ప్రైవేట్ రాకెట్ తయారు చేసిన సంస్థ యాజమాన్యాన్ని అభినందించారు. రాకెట్ ను శ్రీహరికోట లోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి లాంచ్ చేయనున్నారు. దీంతో సీఎం రేవంత్ జెండా ఊపి శ్రీహరి కోటకు పంపారు. హైదరాబాద్‌కు చెందిన స్పేస్‌టెక్ స్టార్టప్ స్కైరూట్ ఏరోస్పేస్ అభివృద్ధి చేసిన విక్రమ్-1 భారతదేశపు మొట్టమొదటి ప్రైవేట్ కమర్షియల్ ఆర్బిటల్ రాకెట్. 2025 నవంబర్‌లో ఈ రాకెట్ ను ఆవిష్కరించారు. 480 కిలోల బరువున్న ఉపగ్రహాలను తక్కువ భూ కక్ష్యలోకి తీసుకెళ్లగలదు దీనిని పూర్తిగా కార్బన్ ఫైబర్‌తో నిర్మించడం విశేషం. ఇది 3ఆ ప్రింటెడ్ ఇంజన్‌లను కలిగి ఉండి.. పూర్తిగా కార్బన్-÷బైర్ బాడీ రాకెట్. కార్బన్ బైర్ వాడటం వలన ఇది తేలికగా, బలంగా ఉంటుంది. సుమారు 300 - 480 కిలోల బరువున్న ఉపగ్రహాలను 500 కిలోమీటర్ల లో ఎర్త్ ఆర్బిట్ లోకి ప్రవేశపెట్టగలదు. 2026 లో త్వరలో అంతరిక్షంలోకి వెళ్లనుంది. భారత అంతరిక్ష పితామహుడు విక్రమ్ సారాభాయ్ పేరు మీద ఈ రాకెట్‌కు 'విక్రమ్-1' అని పేరు పెట్టారు. ఇది పూర్తి స్వదేశీ సాంకేతికత తో, 100శాతం భారతదేశంలోనే తయారైంది.

# ఆర్టీసిని బలోపేతం చేయడమే లక్ష్యం

**హైదరాబాద్,ఏప్రిల్ 25:** తెలంగాణ ఆర్టీసీని మరింత బలోపేతం చేయడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. రెండు రోజుల పాటు జరిగిన సమ్మె సమయంలోనే కార్మికులతో పలుమార్లు చర్చలు జరిపామని, వారి ప్రధాన డిమాండ్లను పరిష్కరించామని పేర్కొన్నారు. శనివారం ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్‌లు. అధికార ప్రతినిధులు, కాంగ్రెస్ డీసీసీ అధ్యక్షులతో మంత్రి పొన్నం ప్రభాకర్ జూమ్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం కార్మికుల చిరకాల స్వప్నమని, దాన్ని తాము నెరవేర్చామని పేర్కొన్నారు. అలాగే కార్మిక సంఘాల ఎన్నికలు, 11శాతం పీఆర్సీ ప్రకటించడం వంటి అంశాలపై ఆర్టీసీ సిబ్బంది సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈ నిర్ణయాలను చారిత్రాత్మకంగా అభివర్ణిస్తూ కార్మికులు సంబరాలు జరుపుకోవాలని నిర్ణయించారని.. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ కేడర్ కూడా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రుల బృందం సుమారు 15 గంటలపాటు కార్మికులతో చర్చలు జరిపి సమస్యలకు పరిష్కారం చూపామని తెలిపారు. ఇంకా మిగిలిన సమస్యలనూ కూడా దశలవారీగా పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని స్పష్టం చేశారు. కేసీఆర్ హయాంలో ఆర్టీసీ కార్మికులు 55 రోజులపాటు సమ్మె చేసినా, వారి డిమాండ్లు నెరవేర్చలేదని విమర్శించారు. ఆ సమయంలో 30 మందికి పైగా కార్మికులు ప్రాణాలు కోల్పోయారని మంత్రి పొన్నం ప్రభాకర్ గుర్తు చేశారు. తమ ప్రభుత్వానికి కార్మికులతో విభేదాలు లేవని, వారిని కుటుంబ సభ్యుల్లా భావిస్తున్నామని చెప్పారు. సమ్మె సమయంలో ఆత్మహత్య చేసుకున్న శంకర్ గౌడ్ కుటుంబానికి తమ ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించారు. కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ శవ రాజకీయాలు చేయడం తగదని హితవు పలికారు. సమ్మె సమయంలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు వ్యవహరించిన తీరు సరికాదని అభిప్రాయపడ్డారు. 2013 బాండ్లు, 2017 పీఆర్సీ, డీఏలు, సీసీఎస్, పీఎఫ్ బకాయిల చెల్లింపులు, కొత్త బస్సుల కొనుగోలు, ఉద్యోగాల భర్తీ, కారుణ్య నియామకాలు వంటి అనేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అలాగే సర్వీసు నుంచి తొలగించిన కార్మికులను తిరిగి ఉద్యోగాల్లోకి తీసుకున్నామని ప్రస్తావించారు. ప్రస్తుతం రోజుకు సుమారు 65 లక్షల మంది ప్రయాణికులు ఆర్టీసీ సేవలను వినియోగిస్తున్నారని తెలిపారు. పేదలకు విద్య, వైద్యం, ఉపాధి అవకాశాల కోసం ఆర్టీసీ ఒక లైఫ్ లైన్‌లా పనిచేస్తోందని మంత్రి పొన్న ప్రభాకర్ పేర్కొన్నారు.

## అసంపూర్తిగా వదిలేసిన ప్రాజెక్టులను పూర్తి చేస్తున్నాం

(మొదటి పేజీ తరువాయి)

వేగవంతం చేస్తూ రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తామని మంత్రి పొంగులేటి వ్యాఖ్యానించారు. ఇదిలావుంటే ఇందిరమ్మ ఇళ్లు, రెవెన్యూ అంశాలపై రాష్ట్ర రెవెన్యూ, హసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోమవారం నుండి క్షేత్రస్థాయి సమీక్షలకు శ్రీకారం చుట్టనున్నారు. ఈ మేరకు హిమాయత్‌నగర్ లోని హౌసింగ్ కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం ఉదయం ఉమ్మడి నిజామాబాద్ జిల్లా మధ్యాహ్నం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రజా ప్రతినిధులు, కలెక్టర్లతో సమీక్షా సమావేశం నిర్వహిస్తారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు సంబంధించి ఇటువంటి సమావేశాలను దశలవారీగా నిర్వహించనున్నారు. రాష్ట్రంలో తొలి విడతగా మూడున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్ల మంజూరు. సుమారు లక్షకు పైగా ఇళ్ళు గృహ ప్రవేశాలకు సిద్ధమైన నేపథ్యంలో మంత్రి గారు నిర్వహించే ఈ సమావేశం ప్రాధాన్యతను సంతరించుకుంది. అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పూర్తి, కేటాయింపు, మౌలిక వసతుల కల్పన వంటి విషయాలను కూడా చర్చించనున్నారు. అంతేగాక త్వరలో రెండవ విడత ఇళ్ల మంజూరుకు సంబంధించి కూడా ఈ సమావేశంలో చర్చించే అవకాశాలు ఉన్నాయి. అదేవిధంగా భూ వివాదాలు, పట్టాదారు పాస్ పుస్తకాల జారీ,తాజాగా అమలు చేస్తున్న భూధార్ , సర్వేమ్యాప్‌ల వంటి కీలక రెవెన్యూ అంశాలపై జిల్లా అధికారులతో మంత్రి చర్చించనున్నారు. ఈ సమావేశంలో ఆయా జిల్లాల ఇన్‌ఛార్జి మంత్రులు, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు పాల్గొంటారు. అలాగే జిల్లా కలెక్టర్లు, అడిషనల్ కలెక్టర్లు, ఆర్డీవోలు, జిల్లా హౌసింగ్ అధికారులు పాల్గొననున్నారు.

## మహిళ విద్యా,ఉపాధిపై ప్రభుత్వం దృష్టి

(మొదటి పేజీ తరువాయి)

మహిళా సంఘ భవనాల నిర్మాణం, 'అమ్మకు అక్షరమాల', సెర్ప్ కార్యక్రమాలపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడారు. ప్రతి మహిళా అక్షరాస్యురాలిగా ఉండటమే తమ ప్రభుత్వ లక్షమని మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు. 5,239 గ్రామాల్లో మహిళా భవనాల నిర్మాణ పనులు ఊపందుకున్నాయని వెల్లడించారు. ఇప్పటికే కొన్ని వీఓ భవనాలు పూర్తి అయ్యాయని తెలిపారు. ఈ పనులను వేగవంతం చేస్తున్న అధికారులకు అభినందనలు తెలిపారు. వచ్చే ఏడాది మరో 5,000 వీఓ భవనాలను నిర్మిస్తామని చెప్పుకొచ్చారు. 'అమ్మకు అక్షరమాల' ద్వారా ఇప్పటి వరకు 6.5 లక్షల మహిళలకు అక్షరజ్ఞానం కల్పించామని వెల్లడించారు. త్వరలో మరో 6.5 లక్షల మహిళలకు గ్రామాల్లోనే విద్యాబోధన కల్పిస్తామని మంత్రి సీతక్క పేర్కొన్నారు. మహిళా సంఘాలు.. బాల్య వివాహాల వంటి సామాజిక రుగ్మతల నిరోధంలో ముందుండాలని పిలుపునిచ్చారు.

## ఆర్టీసీ కార్మికులను పొట్టన పెట్టుకున్నదే బిఆర్ఎస్

- కార్మికులతో చర్చించి పరిష్కరించిన ఘనత కాంగ్రెస్‌ది
- టీపీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్

**హైదరాబాద్,ఏప్రిల్ 25 :** బీఆర్ఎస్ హయంలో అనేక మంది ఆర్టీసీ కార్మికులను పొట్టన పెట్టుకున్న పాపం కేసీఆర్‌దని టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. ఆర్టీసీ కార్మికుల గురించి మాట్లాడటానికి బీఆర్ఎస్ నేతలకు ఏం అర్హత ఉందని ఆయన ప్రశ్నించారు. కార్మికులతో సామరస్య పూర్వంకంగా చర్చలు జరిపి, సమస్యలను పరిష్కరించడం ప్రజాస్వామ్య పాలన లక్షణమని పేర్కొన్నారు.

శనివారం గాంధీ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. '2028లో మెజార్టీ మైనారిటీ మెంబెర్స్‌కి టికెట్స్ ఇస్తాం. మైనారిటీ విభాగాన్ని బలోపేతం చేయాలి. కాంగ్రెస్ పార్టీ చరిత్రాత్మకమైన పార్టీ. అమలు కానీ హామీలు ఇచ్చి మోదీ అధికారంలోకి వచ్చారు. అంబానీ, అదానీ ఆస్తులు అమాంతం పెరిగిపోయాయి. మోదీ ప్రభుత్వంలో పేదవారు పేదవారిగానే ఉన్నారు. భారత్ జోడో యాత్రతో రాహుల్ గాంధీ దేశాన్ని సమూలంగా చదివారు. తెలంగాణలో ప్రజాస్వామ్యబద్ధంగా పాలన సాగుతోంది. విద్య, వైద్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. జిల్లాల్లో పర్యటించి సమావేశాలు ఏర్పాటు చేసి.. మైనారిటీ విభాగాన్ని బలోపేతం చేయాలని ఇర్ఫాన్ అలీకి సూచించాం' అని తెలిపారు.

# మెట్రో చైర్మన్‌గా సిఎస్ రామకృష్ణారావు

**హైదరాబాద్,ఏప్రిల్ 25 :** హైదరాబాద్ మెట్రో రైలు వ్యవస్థపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రైవేట్ భాగస్వామ్య సంస్థ ఎల్ అండ్ టీ చేతిలో ఉన్న వాటాలన్నీ స్వాధీనం చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

ఈ మేరకు ఏప్రిల్ 30వ తేదీలోగా సుమారు రూ.15 వేల కోట్ల డీల్ పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. దీంతో హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్టు పూర్తిగా ప్రభుత్వ ఆధీనంలోకి రానుంది. ఈ మార్పుల నేపథ్యంలో మెట్రో రైల్ బోర్డులో కీలక నియామకాలు కూడా జరిగాయి. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణరావును బోర్డు చైర్మన్‌గా నియమించింది. మెట్రో ఎండీగా సర్ఫరాజ్ అహ్మద్ కొనసాగనున్నారు.

అలాగే బోర్డు డైరెక్టర్లుగా జయేశ్ రంజన్, వికాస్ రాజ్,÷నాన్స్ సెక్రటరీ సుల్తానియా, అలాగే శివధర్ రెడ్డిని తెలంగాణ సర్కార్ నియమించింది. ఈ నిర్ణయంతో హైదరాబాద్ మెట్రో రైల్ నిర్వహణ, విస్తరణ, భవిష్యత్తు ప్రణాళికలు పూర్తిగా ప్రభుత్వ ఆధీనంలోకి రానున్నాయి. షేర్ అలాట్‌మెంట్‌కు కూడా ఆమోదం లభించినట్లు తెలుస్తోంది.

# మమత, మోడీ..ఇద్దరూ ఇద్దరే...

(మొదటి పేజీ తరువాయి)

ఆరోపించారు. తన చర్యలతో మమత బెంగాల్‌ను నాశనం చేస్తే.. మోదీ దేశాన్ని నాశనం చేస్తున్నారన్నారు. ప్రస్తుతం జరుగుతున్నది ఎన్నికల పోరాటం కాదని.. సిద్ధాంతాల పోరాటమని అన్నారు. ఒకవైపు కాంగ్రెస్ ఐక్యత-సౌభ్రాతృత్వం..మరోవైపు భాజపా-ఆర్ఎస్ఎస్‌ల ద్వేషం-హింస మధ్య పోరాటం జరుగుతోందన్నారు. హుగ్లీ జిల్లాలో ఎన్నికల ర్యాలీలో మాట్లాడుతూ రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. దేశ భక్తుడిని అని చెప్పుకుంటూ ప్రధాని మోదీ దేశాన్ని అమ్ముకుంటు న్నారని రాహుల్ మండిపడ్డారు. ఆయన ఎక్కడికి వెళ్లినా ప్రజల్లో ద్వేషాన్ని, భయాన్ని వ్యాపింప జేస్తారన్నారు. ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాలకు అన్ని రాష్ట్రాలు లోబడి ఉండాలని భాజపా యత్నిస్తోందన్నారు. ఆ పార్టీ పేదల గురించి ఎప్పుడూ ఆలోచించలేదని.. ధనికుల లబ్ధి కోసమే పని చేస్తుందన్నారు. కాంగ్రెస్ హయాంలో సామాన్యుల పురోభివృద్ధి కోసం తీసుకొచ్చిన మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పేరు మార్చి అస్తవ్యస్తం చేస్తోందన్నారు.

# ఎపి హైకోర్టు తొలి మహిళా సిజెగా జస్టిస్ లీసా గిల్ ప్రమాణ స్వీకారం

(మొదటి పేజీ తరువాయి)

కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ ఉన్నత స్థాయి అధికారులు హాజరయ్యారు. జస్టిస్ లీసా గిల్‌కు న్యాయవ్య వస్థలో 35 ఏళ్లకు పైగా సుదీర్ఘ అనుభవం ఉంది. మాజీ న్యాయమూర్తి జస్టిస్ హర్పాల్ సింగ్ బ్రార్ కుమార్తైన జస్టిస్ లీసా గిల్ నవంబర్ 17, 1966 న చండీగఢ్‌లో జన్మించారు. పంజాబ్ విశ్వవిద్యాలయం నుంచి బీఏ-ఎల్ఎల్‌బీ, ఎల్ఎల్ఎం పూర్తి చేశారు. 1990లో న్యాయ వాదిగా నమోదు చేసుకుని, పంజాబ్-హరియాణా హైకోర్టులో ప్రాక్టీస్ మొదలుపెట్టారు. 24 ఏళ్ల పాటు సివిల్, క్రిమినల్, రెవెన్యూ విభాగాలలకు సంబంధించిన కేసులు వాదించారు.ఆపై చండీగఢ్ కేంద్ర పాలిత ప్రాంతానికి సుదీర్ఘకాలం ప్రభుత్వ న్యాయవాదిగా, పలు బోర్డులు, కార్పొరేషన్లకు ప్రతినిధిగా పనిచేశారు. 2014 మార్చి 31న పంజాబ్-హరియాణా హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. తన కెరీర్‌లో ఎన్నో సంచలన తీర్పులను జస్టిస్ లీసా గిల్ వెలువరించారు. సుప్రీంకోర్టు కొలీజియం 'అడ్వాన్స్ ట్రాన్స్‌ఫర్' పాలసీలో భాగంగా ఈ ఏడాది మార్చిలోనే ఎపి హైకోర్టు కు బదిలీపై వచ్చారు. 2028 నవంబర్ 16 వరకూ ఎపి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా కొనసాగుతారు. హైకోర్టు సిజె జస్టిస్ లిసా గిల్‌కు సిఎం చంద్రబాబు ప్రమాణ స్వీకారానికి ముందే అభినందనలు తెలిపారు. సమావేశమై పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

# మే 9న తెలంగాణకు ప్రధాని మోడీ పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించే అవకాశం ఉంది. ఈ పర్యటనలో ప్రధానంగా రాష్ట్రంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రధాని శంకుస్థాపన చేయనున్నారని తెలుస్తోంది. అలాగే ఇప్పటికే పూర్తయిన కొన్ని ప్రాజెక్టులను జాతికి అంకితం చేసే కార్యక్రమాలు కూడా ఉండే అవకాశముంది. ముఖ్యంగా ఎంఎంటిఎస్ 2ను జాతికి అంకితం చేసే అంశం ఈ పర్యటనలో ప్రధానంగా ఉండొచ్చని సమాచా రం. హైదరాబాద్ నగర రవాణా వ్యవస్థను మెరుగుపరిచే ఈ ప్రాజెక్ట్ ప్రజా ప్రయాణానికి కీలకంగా మారనుంది. అలాగే ఎయిమ్స్ బీబీనగర్ ఆస్పత్రిని కూడా జాతికి అంకితం చేసే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. ఈ ఆస్పత్రి తెలంగాణతో పాటు సమీప రాష్ట్రాల ప్రజలకు కూడా వైద్యసేవల్లో పెద్ద మార్పు తీసుకురానుంది. ఇవే కాకుండా రాష్ట్రంలో పలు జాతీయ రహదారుల అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రధాని శంకుస్థాపనలు చేయనున్నారని సమాచారం.రవాణా, కనెక్టివిటీ రంగాల్లో ఈ ప్రాజెక్టులు కీలకమని ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నాయి. ఇక మరో అంశంగా మల్లారెడ్డి యూనివర్సిటీ పర్యటన కూడా ప్రధాని షెడ్యూల్‌లో ఉండొచ్చని చర్చ జరుగుతోంది. అయితే ఇది ఇంకా అధికారికంగా ఖరారు కాలేదని తెలుస్తోంది. ప్రధాని మోదీ పర్యటన తెలంగాణ అభివృద్ధి ప్రాజెక్టుల ప్రారంభాలు, రవాణా మౌలిక సదుపాయాల విస్తరణ, ఆరోగ్య రంగంలో కొత్త సదుపాయాలపై కేంద్రీకృతమై ఉండే అవకాశాలు ఉన్నాయి. ప్రధాని అధికారిక షెడ్యూల్ పూర్తిగా ప్రకటించాల్సి ఉంది.

# అజారుద్దీన్, కోదండ రామ్‌లకు ఊరట

- గవర్నర్ కోటా ఎమ్మెల్సీలకు గ్రీన్ సిగ్నల్

**హైదరాబాద్,ఏప్రిల్ 25:** గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకానికి సంబంధించి రాష్ట్ర మంత్రివర్గం ప్రతిపాదించిన అజారుద్దీన్, కోదండరాం అభ్యర్థిత్వాలకు లైన్ క్లియర్ అయ్యింది. వారిద్దరి అభ్యర్థిత్వాలను ఆమోదిస్తూ గవర్నర్ శివప్రతాప్ శుక్లా సంతకం చేశారు. దీనిపై త్వరలో గెజిట్ నోటిఫికేషన్ విడుదల కానుంది. గవర్నర్ కోటా ఎమ్మెల్సీలపై గత మూడేళ్లుగా వివాదం కొనసాగుతోంది. ఈ నెల 30 లోగా ఎమ్మెల్సీ కాకపోతే అజారుద్దీన్ మంత్రి పదవి కోల్పోనున్నారు. ఈ క్రమంలో ఎమ్మెల్సీ అభ్యర్థిత్వాలను త్వరగా పరిశీలించాలని గవర్నర్‌ను ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. ఈ నేపథ్యంలో రాష్ట్రమంత్రి వర్గం ప్రతిపాదించిన పేర్లను ఆమోదిస్తూ గవర్నర్ తాజాగా సంతకాలు చేశారు. దీంతో ఈ ఇద్దరు ఇక ఎమ్మెల్సీలుగా కొనసాగనున్నారు.

# కవిత పార్టీతో ఒరిగేదేమీ లేదు

(మొదటి పేజీ తరువాయి)

పాలనలో నరేంద్ర మోడీ అవినీతి రహిత పాలన అందించారని చెప్పారు. 'గతంలో టీఆర్ఎస్.. ఇప్పుడు బీఆర్ఎస్ పుట్టబోయే బిడ్డ పేరు టీఆర్ఎస్ అంటా.. ఎన్ని పార్టీలు వచ్చినా.. ఎన్ని పార్టీలు ఉన్నా బీజేపీకి ఇబ్బంది లేదు.. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తుందని రామచందర్‌రావు పేర్కొన్నారు. ఇదిలా ఉండగా.. టీఆర్ఎస్ అధినేత్రి కవిత పార్టీ ఆవిర్భావ సభలో బీజేపీపై ఫైర్ అయ్యారు. తెలంగాణ నుంచి 7 మండలాలు లాక్కుంటే బీజేపీ ఎంపీలు మాట్లాడటం లేదన్నారు. 'విభజన హామీలు నెరవేర్చకపోతే బీజేపీ ఎంపీలు మాట్లాడరు. సామాజిక న్యాయానికి బద్ధ వ్యతిరేకి బీజేపీ. తెలంగాణ బీజేపీ ఎంపీలకు సవాల్ విసురుతున్నా.. తెలంగాణ తల్లి బిడ్డలైతే ఏపీలో కలిసిన కనీసం 5 గ్రామాలను వెనక్కి వచ్చేలా చూడాలి. భద్రాచలం వద్ద ఉన్న 5 గ్రామాలు పోతే రాముడి గుడి మునుగుతుంది. గ్రామాలను వెనక్కి తీసుకురావడానికి జాగృతి తరఫున కేంద్రానికి లేఖ రాశాం. మూడు పార్టీలపై అలుపెరగని పోరాటానికి కార్యకర్తలంతా సిద్ధం కావాలని కవిత పేర్కొన్నారు. బిజెపి ప్రజలకోసం పనిచేసే పార్టీ అని రామచంద్రరావు అన్నారు. పార్టీకి కేబర్, లీడర్ ఉన్న పార్టీ అన్నారు. కవిత పార్టీతో తెలంగాణకు ఒరిగేదేమీ లేదన్నారు.


# మరో 47మంది అజ్ఞాత మావోల లొంగుబాటు

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యంగా హేమ్లా ఇతు (అలియాస్ విజ్జా), పోడియం లచ్చు (అలియాస్ మనోజ్) వంటి నాయకులు ఈ జాబితాలో ఉన్నారని డీజీపీ తెలిపారు. లొంగుబాటు సందర్భంగా మావోయిస్టులు భారీగా ఆయుధాలు కూడా అప్పగించారు. మొత్తం 32 ఆయుధాలు, అలాగే 515 తూటాలు పోలీసులకు సమర్పించినట్లు డీజీపీ వెల్లడించారు. వీటిలో ఎకె-47, పలు రకాల రైఫిల్స్‌తో పాటు పిస్టల్స్, రివాల్వర్, మస్కెట్ గన్స్ వంటి వివిధ రకాల ఆయుధాలు ఉన్నాయి.తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న పునరావాస విధానం కారణంగా ఈ మావోయిస్టు కేడర్లు లొంగుబాటుకు ముందుకొచ్చారని చెప్పారు. దక్షిణ బస్తర్ డివిజన్ ప్రస్తుతం పూర్తిగా నిర్వీర్య స్థితికి చేరిందని కూడా డీజీపీ వ్యాఖ్యానించారు. లొంగిపోయిన వారిలో ఖఒఉం బెటాలియన్‌కు చెందిన 4 మంది, ఆఐ÷ూజిఅకు చెందిన 28 మంది, అలాగే 9వ, 30వ ప్లాటూన్‌లకు చెందిన 15 మంది ఉన్నారని వివరించారు. ఇక తెలంగాణకు చెందిన కొంతమంది కీలక మావోయిస్టు నాయకులు ఇంకా అజ్ఞాతంలో ఉన్నారని డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. వారిలో లక్ష్మణరావు (గణపతి), పసునూరి నరహరి (సంతోషం), జాడి రత్నాభాయ్ (సుజాత), వార్త శేఖర్ (మంగు) ఉన్నారని పేర్కొన్నారు. వీరిని కూడా లొంగిపోవాలని డీజీపీ విజ్ఞప్తి చేశారు.

# భక్తిశ్రద్ధలతో శ్రీశనేశ్వర స్వామికి తిలతైల అభిషేక పూజలు.

**--బ్రహ్మ సూత్రం గల పరమశివునికి రుద్రాభిషేకాలు..**




**నాగర్ కర్నూల్ : భవిష్యత్ ప్రజా పాలన జర్నలిస్ట్ రఘు సాగర్ :**
శ్రీ పరాభవ నామ సంవత్సరం వైశాఖమాసం శుక్ల పక్షం నవమి శనివారం నాడు బీజినేపల్లి మండలం పరిధిలోని నంది వడ్డేమాన్ గ్రామంలో గల శ్రీశనేశ్వర స్వామికి భక్తులచే శని గ్రహదోష నివారణకు స్వామివారికి తిలతైలా అభిషేకలు భక్తితో వేదమంత్రచరణల మధ్య జరిగాయి. శ్రీసార్థాసప్త జేష్టమాత సమేత శనేశ్వర స్వామికి శనివారం నాడు ప్రత్యేకంగా తిలతైల అభిషేకాల పూజలు నిర్వహించారు.ఆలయ ప్రధాన అర్చకులు డాక్టర్ గవ్వమఠం విశ్వనాథ శాస్త్రి మాట్లాడుతూ ఈ మాసంలో స్వామివారిని కొలిచిన అత్యధిక సంతృప్తి పొంది విశేష ఫలితాన్ని భక్తులకు ఇస్తారని ఆయన అన్నారు.ప్రతి ఒక్కరు జన్మ రిత్యా,గోచార రీత్యా శనిగ్రహ దోష నివారణకు స్వామివారిని శక్తిమేరకు పూజించాలని అన్నారు. ఈ ఆలయంలో గోన బుద్ధారెడ్డి కాలంనాటి బ్రహ్మసూత్రం గల పరమశివునికి భక్తులచే రుద్రాభిషేక పూజలు, అర్చనలు,దీపారాధన నందీశ్వర స్వామి వారికి ప్రత్యేక అర్చనపూజలు భక్తులచేనిర్వహించారు.అనంతరం భక్తులకు వేద ఆశీర్వచనం తీర్థ ప్రసాదాల పంపిణీ చేశారు.ఈకార్యక్రమం లో ఆలయ ఆలయ చైర్మన్ వెల్దండ గోపాల్ రావు, గ్రామ సర్పంచ్ టి.సుగుణమ్మ,కమిటీ సభ్యులు కెంచె రాజేష్, ప్రభాకరచారి,పుల్లయ్య, అడ్వకేట్ వీర శేఖర్ చారి, శ్రీకాంత్ రెడ్డి,ఆలయ ఆర్చకులు శాంతి కుమార్, ఉమమహేశ్వర్,సిబ్బంది గోపాల్ రెడ్డి భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

# ప్రపంచ మలేరియా దినోత్సవ అవగాహన ర్యాలీ ప్రజల భాగస్వామ్యం తో మలేరియా ను అంతం చేయాలి

**--జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కే. రవికుమార్**











**నాగర్ కర్నూల్ భవిష్యత్ ప్రజా పాలన జర్నలిస్ట్ రఘు సాగర్ :**
ప్రజల భాగస్వామ్యంతో మలేరియాను అంతం చేయాలని, దోమలు పుట్టకుండా కుట్టకుండా చేయడంలో ప్రజలు సామాజిక బాధ్యత వహించాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె రవికుమార్ తెలిపారు. శనివారం నాడు ప్రపంచ మలేరియా దినోత్సవం అని పురస్కరించుకొని నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ కార్యాలయ ప్రాంగణంలో ప్రపంచ మలేరియా దినోత్సవ అవగాహన ర్యాలీని జెండా ఊపి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. రవికుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా డి ఎం హెచ్ ఓ డాక్టర్ కే. రవికుమార్ గారు మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచనల మేరకు ప్రతి 2007 సంవత్సరం నుంచి ప్రతి సంవత్సరం ఏప్రిల్ 25న ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించుకుంటున్నామని తెలిపారు. ఈ సంవత్సరం డబ్ల్యూ .హెచ్.ఓ. సూచించిన అంశం "మలేరియాను అంతం చేయాలని తపన – ఇప్పుడు మనము చేయగలం". ప్రజలకు ఎవరికైనా జ్వరం వస్తే మీ దగ్గరలోని ఆరోగ్య కేంద్రానికి వెళ్లి మొదటగా రక్త పరీక్ష చేయించుకుని మలేరియా ఉందా లేదా అని నిర్ధారించుకోవాలన్నారు. మలేరియా రక్త పరీక్ష కిట్టు ఆర్. డి. టి. లు అన్ని ఆరోగ్య కేంద్రాలు ఉచితంగా అందుబాటులో ఉంటాయి అని తెలిపారు. ప్రతి ఒక్కరూ వారి ఇంటి పరిసరాల్లో నీరు నిలవకుండా చూసుకోవాలని, ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలని, నీటి తొట్టెలలో , డ్రమ్ములు, ట్యాంకులు నీటిని ఖాళీ చేసి ,కొబ్బరి పీచుతో శుభ్రపరుచుకుని, 30 నిమిషాలు ఆరబెట్టుకొని తిరిగి నీరు నింపుకోవాలని ప్రతి ఒక్కరు ఈ విధంగా చేయడం వలన దోమలు పెరుగుదలను అరికట్టగలమని తెలియజేశారు. ఇంటి లోనికి దోమలు ప్రవేశించకుండా కిటికీలకు, తలుపులకు మెష్ ( జాలీ ని)బిగించుకోవాలని, దోమతెరలు వాడాలని దోమ కాటు నుండి రక్షించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ కృష్ణమోహన్, డాక్టర్ రాజశేఖర్ , డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ భరత్ కుమార్ రెడ్డి, వైద్యాధికారి డాక్టర్ సృజన, ఎం ఎల్ హెచ్ పి లు, పర్యవేక్షణ సిబ్బంది సుకుమార్ రెడ్డి, వై శ్రీనివాసులు, విజయ్ కుమార్, కొ్ట్ర నిరంజన్, విజయ్, ఫసియుద్దిన్, కోట్ర బాలాజీ,ల్యాబ్ టెక్నీషియన్ కళ్యాణ్ కృష్ణారావు, ఫార్మసీ అధికారులు సురేష్ కుమార్, కుమార్, హెల్త్ అసిస్టెంట్ రాజ వర్ధన్ రెడ్డి, ఏఎన్ఎంలు జి జె కవిత, సరస్వతి, ఆశా కార్యకర్తలు తదితర సిబ్బంది పాల్గొన్నారు

# దేవరకొండ 20వ 8వ వార్డులో ప్రమాదకరంగా ఓపెన్ డ్రైనేజీ: కాలువలో పడ్డ బాలుడు



**దేవరకొండ భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి తిరుపతి వడ్త్య**
మున్సిపాలిటీ పరిధిలోని 20వ మరియు 08వ వార్డు మూల మడత ప్రాంతంలో మురికి కాలువలు ప్రమాద ఘంటికలు మోగిస్తున్నాయి. స్లాబులు లేకుండా తెరిచి ఉన్న డ్రైనేజీలో శుక్రవారం ఓ బాలుడు పడిపోయాడు. సైకిల్‌పై వెళ్తుండగా ప్రమాదవశాత్తు కాలువలో పడిపోయిన బాలుడిని స్థానికులు కాపాడారు. ప్రస్తుతం బాలుడు క్షేమంగా ఉన్నాడు. చుట్టూ చెత్తాచెదారం పేరుకుపోయి దుర్వాసన వస్తోంది. ఈ ప్రాంతంలో చాలా కాలంగా డ్రైనేజీపై స్లాబులు వేయాలని, శుభ్రం చేయాలని స్థానికులు అధికారులను కోరుతున్నా పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేసు_న్నారు."పిల్లలు, వృద్ధులు నడిచే దారిలో ఇలా ఓపెన్ కాలువ ఉంటే ఎలా రాత్రి వేళ అస్సలు కనిపించదు. ఇప్పటికే చాలా మంది కాలు జారి పడ్డారు. ఇకనైనా మున్సిపల్ అధికారులు స్పం దించి వెంటనే స్లాబులు వేయాలి. దోమలతో రోగాలు కూడా వస్తున్నాయి" అని వార్డు వాసులు తెలిపారు.

1. ఓపెన్ డ్రైనేజీలపై వెంటనే స్లాబులు వేయాలి.
2. కాలువలను రెగ్యులర్‌గా శుభ్రం చేయాలి.
3. ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి.

ఈ ఘటనపై మున్సిపల్ కమిషనర్ స్పందన తీసుకునేందుకు ప్రయత్నం చేస్తున్నాం అని అన్నారు 20వ వార్డులోనే కాకుండా పట్టణంలోని పలు వార్డుల్లో ఇదే పరిస్థితి ఉందని ప్రజలు చెబుతున్నారు.

# పోలీసుల పేరుతో దళారుల దందా: దేవరకొండ పోలీస్ స్టేషన్ లో కలకలం









**దేవరకొండ భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి**
దేవరకొండ మండలం తాటికోల్ గ్రామంలో పోలీసుల పేరుతో దళారులు సాగిస్తున్న వసూళ్ల పర్వం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. భార్యాభర్తల మధ్య తలెత్తిన వివాదాన్ని పరిష్కరిస్తామని నమ్మబలికి, బాధితుడి నుంచి భారీ మొత్తంలో నగదు వసూలు చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.అసలేం జరిగిందంటే?తాటికోల్ గ్రామానికి చెందిన జూలూరు నగేష్ అనే వ్యక్తికి తన భార్యతో గొడవలు జరుగుతున్నాయి. ఈ వివాదాన్ని పరిష్కరించే క్రమంలో గ్రామ పెద్దగా చెప్పుకునే జూలూరు రేణు గౌడ్ మధ్యవర్తిత్వం వహించారు. ఈ క్రమంలో, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సిఐ) కి ఇవ్వాలని, అప్పుడే కేసు సద్దుమణుగుతుందని నమ్మబలికి నగేష్ వద్ద నుంచి ఒక లక్ష రూపాయలు తీసుకున్నట్లు బాధితుడు ఆరోపిస్తున్నారు.వరుస ఆరోపణలు – అధికారుల పేరు దుర్వినియోగంగతంలో కూడా సదరు వ్యక్తులు సీఐ పేరు చెప్పి ఇలాగే వసూళ్లకు పాల్పడినట్లు సమాచారం. పోలీసు అధికారుల ప్రమేయం ఉందో లేదో తెలియదు కానీ, వారి పేరును అడ్డం పెట్టుకుని గ్రామస్థుల మధ్య పంచాయతీల్లో దళారులు చక్రం తిప్పుతుండటం పట్ల స్థానికులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.తన వద్ద నుండి లక్ష రూపాయలు వసూలు చేసి మోసం చేశారని బాధితుడు నగేష్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఈ వ్యవహారంపై బాధితుడు స్వయంగా సీఐని కలిసి ఫిర్యాదు చేయగా, పూర్తి స్థాయిలో విచారణ జరిపి నిందితులపై చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు.విచారణలో తేలాల్సిన నిజాలునిజంగానే ఈ దందాలో పోలీసుల పాత్ర ఉందా? లేక దళారులు అమాయక ప్రజలను భయపెట్టి పోలీసుల పేరుతో జేబులు నింపుకుంటున్నారా? అన్న కోణంలో విచారణ జరగాల్సి ఉంది. గ్రామాల్లో ఇలాంటి మధ్యవర్తుల మోసాలకు గురికావద్దని, నేరుగా పోలీసులను ఆశ్రయించాలని ఉన్నతాధికారులు సూచిస్తున్నారు.

# పాలెం వెంకన్న దేవాలయంలో నాగర్ కర్నూల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ పూజలు

**బిజినపల్లి: భవిష్యత్ ప్రజా పాలన జర్నలిస్ట్ రఘు సాగర్ :**
మండల పరిధిలోని పాలెం గ్రామంలో గల శ్రీ అలెర్మెల్ మంగ సమేత వేంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం నాడు నాగర్ కర్నూల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) జీ.వి.శ్యాంప్రసాద్ లాల్ పూజలు నిర్వహించడం జెరిగింది.శ్రీ వెంకటేశ్వరస్వామి అమ్మవార్ల దర్శనం అనంతరం ఆలయ బ్రాహ్మణులచే శాలువాతో ఘనంగా సన్మానించి వేద ఆశీర్వచనం చేశారు. అలాగే గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, కార్యదర్శి, బాలస్వామి శాలువాలతో సత్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రీ స్వామి వారిని దర్శించుకోవడం ఎంతో సంతోషంగా, ప్రశాంతత ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు కురవి రామానుజాచార్యులు, వేద బ్రాహ్మణులు సిబ్బంది పాల్గొన్నారు.





# మహనీయుల ఆశయాలే యువతకు ఆదర్శం: చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి

**- ఫతేపూర్‌లో అంబేద్కర్, జ్యోతిరావు పూలే, జగ్జీవన్ రామ్ విగ్రహాల ఆవిష్కరణ**
**- శంకర్‌పల్లి మాజీ ఎంపీపీ ధర్మన్నగారి గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘన ఏర్పాట్లు**
**- చేవెళ్ల కాంగ్రెస్ ఇంచార్జ్ భీమ్ భరత్‌తో కలిసి కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు**

**శంకర్‌పల్లి ఏప్రిల్ 25 భవిషత్ ప్రజాపాలన ప్రతినిధి / చేవెళ్ల నియోజకవర్గం :-**
మహనీయుల అడుగుజాడల్లో నేటి యువత నడవాలని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం రాత్రి శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని ఫతేపూర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, జ్యోతిరావు పూలే, జగ్జీవన్ రామ్ విగ్రహాలను ఆయన చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ భీమ్ భరత్‌తో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ మహనీయుల జీవితాలు యువతకు స్ఫూర్తి అని, వారి ఆశయాలను ఆచరణలో పెట్టాలని సూచించారు. కార్యక్రమ



ఏర్పాట్లలో శంకర్‌పల్లి మాజీ ఎంపీపీ ధర్మన్నగారి గోవర్ధన్ రెడ్డి కీలక పాత్ర పోషించి సభను విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ధర్మన్నగారి వెంకటరెడ్డి, సీనియర్ నాయకుడు చిన్న శ్రీశైలం యాదవ్, కౌన్సిలర్ అఖిలతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# శక్రుతాండ గ్రామపంచాయతీ లో కరువు పనుల పరిశీలన







**దేవరకొండ భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి తిరుపతి వడ్త్య**

మండల కేంద్రంలోని శక్రుతాండ గ్రామపంచాయతీలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన కరువు పనులను అధికారులు పరిశీలించారు.శక్రుతాండ గ్రామపంచాయతీలో ఈరోజు ఉపాధి హామీ కూలీలు పెద్ద ఎత్తున పనుల్లో పాల్గొన్నారు. ఎంపిడిఓ డ్యానియల్ మరియు పంచాయతీ కార్యదర్శి కీర్తి పనుల ప్రదేశానికి చేరుకొని కూలీల హాజరును, పని నాణ్యతను పరిశీలించారు.సర్పంచ్ రామావత్ మోహన్ లాల్, ఫీల్డ్ అసిస్టెంట్ సామ్లా నాయక్ దగ్గరుండి పనులను ప్రారంభించారు. మహిళా కూలీలు ఉత్సాహంగా కాలువ పనుల్లో నిమగ్నమయ్యారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, "కరువు కాలంలో ఉపాధి హామీ పథకం ద్వారా ప్రతి కుటుంబానికి పని కల్పించడమే లక్ష్యం. కూలీలకు నీడ, మంచినీటి సౌకర్యం, ప్రథమ చికిత్స కిట్ తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి" అని సూచించారు.ఈ కార్యక్రమంలో తండా పెద్దలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జనగణన--2027 స్వీయ లెక్కింపునకు శ్రీకారం

**ఏప్రిల్ 26 నుంచి మే 10 వరకు కుటుంబ వివరాల నమోదు**

**ప్రజలు తప్పనిసరిగా పాల్గొని ఖచ్చితమైన సమాచారం అందించాలి : జిల్లా కలెక్టర్**

**శంకర్ పల్లి ఏప్రిల్ 25 భవిషత్ ప్రజా పాలన ప్రతినిధి చేవెళ్ల నియోజకవర్గం :-**

భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో పనిచేస్తున్న జనగణన కమిషనర్ కార్యాలయం జనగణన--2027లో భాగంగా స్వీయ లెక్కింపు కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ విధానం ద్వారా ప్రజలు తమ కుటుంబ వివరాలను ప్రత్యేకంగా రూపొందించిన అంతర్జాల వేదిక ద్వారా స్వయంగా నమోదు చేసుకునే అవకాశం కల్పించబడింది. దీనివల్ల గణనలో ఖచ్చితత్వం పెరగడంతో పాటు మానవ తప్పిదాలు తగ్గే అవకాశం ఉంది.ఈ స్వీయ లెక్కింపు సౌకర్యం ఏప్రిల్ 26, 2026 నుంచి మే 10, 2026 వరకు అందుబాటులో ఉంటుంది. జిల్లాలో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం సమగ్ర కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసింది. గ్రామాలు, వార్డులు, పట్టణ ప్రాంతాల్లో ప్రత్యేక చర్యలు చేపట్టనున్నారు.ప్రజలకు సౌలభ్యం కల్పించేందుకు గ్రామ సచివాలయాలు, వార్డు కార్యాలయాలు మరియు ఇతర ప్రజా సేవా కేంద్రాల్లో సహాయ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారు. అదేవిధంగా సామాజిక మాధ్యమాలు, పత్రికలు, దూరదర్శన్ ప్రసారాలు మరియు ఇతర ప్రచార మార్గాల ద్వారా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు.జిల్లా కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ ప్రతి కుటుంబం తమ వివరాలను ఖచ్చితంగా నమోదు చేసుకోవాలని కోరారు. సరైన సమాచారం అందించడం ద్వారా ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి ప్రణాళికలు రూపొందించడంలో ప్రభుత్వానికి ఉపయోగపడుతుందని తెలిపారు.అలాగే జనగణన అధికారులు, జిల్లా, విభాగ, మండల స్థాయి అధికారులు మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేసి ప్రజల్లో విస్తృత ప్రచారం నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి పౌరుడు ఈ అవకాశాన్ని వినియోగించుకుని నిర్దేశిత గడువులోగా స్వీయ లెక్కింపు పూర్తి చేయాలని జిల్లా పరిపాలన కోరింది.

# ఉప్పరిపల్లి లో పాక్షిక మద్యపాన నిషేధం అమలు .

**అచ్చంపేట: భవిష్యత్ ప్రజాపాలన జర్నలిస్టు జలగం సురేందర్:**





ఉప్పునుంతల మండలం ఉప్పరపల్లి గ్రామంలో జరిగిన గ్రామా సభ లో ప్రజల కోరిక మేరకు పాక్షిక మద్యపాన నిషేధం అమలు చెయ్యాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది, కావున ఆదివారం నుండి అమలు చేయడం జరుగుతుంది.గ్రామం లో ప్రతిరోజు మద్యపాన నిషేధం రాత్రి 11:00 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు అమలులో ఉంటుంది . సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు అమ్ముకోవొచ్చు మరియు సేవించవచ్చు.గ్రామ పంచాయతీ మరియు గ్రామా ప్రజల నిర్ణయాన్ని కాదని ఎవరయినా నిషేధ సమయంలో అమ్మితే వారికి 5000/- రూపాయల జరిమానా విధించబడను .మద్యం నిషేధ సమయాలు : రాత్రి 11:00 గంటల నుంచి సాయంత్రం 4 వరకు . ( 11 ,రావీ ‾శీ 4 ,రావీ).అమ్ముకునే వేళలు : సాయంత్రం 4:00 నుంచి రాత్రి 11:00 గంటల వరకు .గమనిక 1: మద్యం నిషేధం నుంచి చెట్టు కళ్ళు కు మినహాయింపు ఇవ్వడం జరిగింది .గమనిక 2: ఇదే విషయాన్నీ పోలీస్ శాఖ వారికి మరియు ఎక్సైజ్ శాఖ వారికి తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొజ్జ గీత అమరేందర్ రెడ్డి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# దళిత మోర్చా రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్‌గా తొండ రవి ఎంపిక

**- సామాజిక న్యాయం కోసం మరింత బలంగా ముందుకు అడుగులు**
**- డా. బి.ఆర్. అంబేద్కర్ ఆశయ సాధనకు కట్టుబాటు**
**- దళిత సమాజ సాధికారతకు నాయకత్వం వహించనున్న తొండ రవి**

**ఏప్రిల్ 25 భవిషత్ ప్రజా పాలన ప్రతినిధి / చేవెళ్ల నియోజకవర్గం :-**



BHARATIYA JANATA PARTY - TELANGANA
Dr. ShyamprasadMukherjiBhavan, Kattelamandi, HYD-500 001
040-24653535 fax: 040-24653929, email: bjptsonline@gmail.com
Date: 24.04.2026

Press Release
S.C. Morcha State Committee

As instructed by Sri N. Ramchander Rao, Ex.MLC, BJP State President, the S.C. (Scheduled Caste) Morcha State Office Bearers and State Executive Members are hereby announced.

| # | Designation | Name | District |
|---|---|---|---|
| 1 | Vice President | Shivaji Kasipeta | Peddapalli |
| 2 | Vice President | Praveen Bagdi | Golconda Goshamahal |
| 3 | Vice President | Thonda Ravi | Ranga Reddy Rural |
| 4 | Vice President | Ankuri Narsimha | Nalgonda |
| 5 | Vice President | P. Sunil Kumar | Mahankali Secunderabad |
| 6 | Vice President | Boyala Venkat | Khammam |
| 7 | General Secretary | Dasi Nagaraju | Medchal |
| 8 | General Secretary | Oraganti Chandrashekar | Jagityal |
| 9 | Secretary | Santi Mahesh | Rajanna Siricilla |
| 10 | Secretary | Ashwanth | Sanga Reddy |
| 11 | Secretary | N. Srinivas | Mahabubnagar |
| 12 | Secretary | Rajeshwar Rao | Bhagyanagar Malakpet |
| 13 | Secretary | Surekha | Medchal Urban |
| 14 | Secretary | Jai Deep | Ranga Reddy Urban |
| 15 | Treasurer | Shiva Kumar | Nizamabad |
| 16 | Co-Treasurer | Thandra Ravider | Ranga Reddy Rural |
| 17 | Media Convenor | Arvind Kumar | Golconda Goshamahal |
| 18 | Media Co-Convenor | Kolla Bikshapathi | Yadadri Bhongir |
| 19 | Social Media Convenor | Padmini | Medchal Urban |
| 20 | IT Convenor | Arvind | Golconda Goshamahal |
| 21 | Office Secretary | Ramdas | Hyderabad |
| 22 | Office Jt. Secretary | S. Raju | Mahankali Secunderabad |
| 23 | Tour & Monitoring Convenor | Tulasi | Medchal |
| 24 | Tour & Monitoring Co-Convenor | Satish | Medchal Urban |
| 25 | Spokesperson | Linga Swamy | Nalgonda |
| 26 | Spokesperson | Nandi Dwarkesh | Secunderabad |



రంగారెడ్డి జిల్లాకు చెందిన తొండ రవి దళిత మోర్చా రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్‌గా ఎన్నిక కావడం పట్ల పలువురు నాయకులు, సామాజిక కార్యకర్తలు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. దళిత సమాజ సాధికారత, సమానత్వం, స్వాభిమాన పరిరక్షణలో ఆయన మరింత కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు.డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టుతూ అణగారిన వర్గాల హక్కుల పరిరక్షణ కోసం తొండ రవి చేసే ప్రతి ప్రయత్నం సమాజానికి మార్గదర్శకంగా నిలవాలని పేర్కొన్నారు. ఆయన నాయకత్వంలో దళిత మోర్చా మరింత బలపడుతూ సామాజిక న్యాయం సాధనలో కొత్త దిశగా ముందుకు సాగాలని కోరుతూ "భారత్ మాతాకీ జై" నినాదాలతో అభినందనలు తెలిపారు.

# పోలీసుల పేరు చెప్పి బాధితుల నుండి డబ్బులు వసూలు చేసిన దళారుల పై చీటింగ్ కేస్ నమోదు చేసిన సిఐ వెంకట్ రెడ్డి

**దేవరకొండ భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి తిరుపతి వడ్త్య**




దేవరకొండ మండల కేంద్రంలోని తాటికోల్ గ్రామ నివాసి అయిన జూలూరు నాగేశ్ నా/శీ బాలయ్య , వయస్సు: 30ఎతీం, కులం: గౌడ్, వృత్తి: అగ్రికల్చర్, =/శీ తాటికోల్ గ్రామం, దేవరకొండ మండలం, తన భార్య రాధిక కు గత కొన్ని రోజులుగా సంసార విషయం లో గొడవలు జరుగుతున్నాందున ఇట్టి విషయం లో పేద్ద మనుషులు జూలూరు రేణు గౌడ్ మరియు వెంకటయ్య లు నీపై దేవరకొండ పోలీసు స్టేషన్ లో కేస్ అయినది ఇట్టి విషయం లో దేవరకొండ జ× గారు లక్ష రూపాయలు అడుగుతున్నారు, అని అతని వద్ద జూలూరు రేణు గౌడ్ మరియు వెంకటయ్య లు లక్ష రూపాయలు వసూలు చేసి తనను మోసం చేసి నట్లు దరఖాస్తు ఇవ్వగా అట్టి దరఖాస్తుపై దేవరకొండ పోలీస్ స్టేషన్లో క్రైమ్ నెంబర్ 155/2026 ఖ/ం 318(4) తీ/ష 3(5) దీచీా ాూష్-2023 గా చీటింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించానేయినది.ఇట్టి కేసు విచారణలో భాగంగా దరఖాస్తు దారుడు జూలూరు నాగేశ్ పై దేవరకొండ పోలీసు స్టేషన్ లో ఎలాంటి కేస్ నమోదు కాలేదు, జూలూరు నాగేశ్ తన అత్త మామ లు తన ఇంటిపై దాడి చేసినందుకు గాను అతడి దరఖాస్తుపై జతీ.చీశీ: 125/2026 ఖ/ం 329(4), 126(2), 115(2), 351(2), 352 తీ/ష 3(5) దీచీా ాూష్ పై కేస్ నమోదు చేసి దర్యాప్తు చేయ నైనది, అతడు ఇట్టి కేస్ లో దరఖాస్తు దారుడు మాత్రమే ఉన్నాడు. పేద్ద మనుషులు ఐనా జూలూరు రేణు గౌడ్ మరియు వెంకటయ్య లు దరఖాస్తు దారుడు పై తనభార్య రాధిక వెల్దండ పోలీసు స్టేషన్ లో ఇచ్చిన కేస్ విషయం లో దరఖాస్తు దారుడు జూలూరు నాగేశ్ పై కేస్ కాకుండా చూసుకుంటాం అని జూలూరు నాగేశ్ వద్ద లక్ష రూపాయలు వసూలు చేసి అతనిని మోసం చేసినట్టు తెలిసినది, అతని పై కేస్ విషయం వెల్దండ పోలీసు స్టేషన్, నాగర్ కర్నూల్ జిల్లా కు సంబందించినది. అతని పై కేస్ విషయం కానీ, డబ్బులు లక్ష రూపాయలు అడుగుతున్న విషయం గాని దేవరకొండ ఇన్స్పెక్టర్ గారికి గాని, దేవరకొండ పోలీసు స్టేషన్ తో గాని ఎటువంటి సంబందం లేదు. కేవలం వెల్దండ పోలీసు స్టేషన్, నాగర్ కర్నూల్ జిల్లా లో దరఖాస్తు దారుడు జూలూరు నాగేశ్ పై కేస్ కాకుండా చూడడం కోసం పేద్ద మనుషులు ఐనా జూలూరు రేణు గౌడ్ మరియు వెంకటయ్య లు దరఖాస్తు దారుడు వద్ద నుండి లక్ష రూపాయలు వసూలు చేసి అతనిని మోసం చేసారు. పోలీసు స్టేషన్ లో బాదితులు ఎటువంటి పిర్యాదులు ఉన్న నేరుగా పోలీసు స్టేషన్ ను ఆశ్రయించవలేను, మద్యవర్తులు ఐనా ఎటువంటి దళారులను నమ్మి మోసపోకూడదు. నేరుగా పోలీసు స్టేషన్ ను ఆశ్రయించి సేవలను ఉచితంగా పొంది తమ సమస్యలను పరిష్కరించుకోవలసిందిగా దేవరకొండ పోలీసు వారి విజ్ఞప్తి. దళారులను ఎవరైనా అమాయక ప్రజలను పోలీసు వారి పేరు చెప్పి డబ్బులు వసూలు చేస్తే వారిపై పోలీసు కేస్ లు నమోదు చేసి వారి పై చట్ట రీత్యాచర్యలుతీసుకోబడును.సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకట్ రెడ్డి

# కుళ్ళిపోయిన కోళ్లతో చేపల పెంపకం ప్రజల ప్రాణాలతో చెలగాటం రాకొండ ఘటన

**--కలెక్టర్ కి వచ్చినా ఏం చేయలేదు....?**



**నాగర్ కర్నూల్ : భవిష్యత్ ప్రజా పాలన జర్నలిస్ట్ రఘు సాగర్**

నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా ఆంధ్రప్రదేశ్ నుండి వలస వచ్చిచెరువులు తోడి కుళ్ళిపోయిన వ్యర్థ్యాలతో చేపలను పెంచి ప్రజలకు అమ్ముతున్నారు, ఎందుకు ఇలా ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు అంటే రాష్ట్ర వ్యాప్తంగా నడుస్తుంది, ఇక్కడ కూడా చేస్తున్నామని ఈ విషయంలో కలెక్టర్ వచ్చినా ఏం చేయలేడనడం గమనార్హం, అధికారుకు కూడ మాముళ్లు ఇస్తున్నారట, మరి ఆ అధికారులు ఎవరు....? పొలం యజమాని స్థానిక రిపోర్టర్ ఇంటికి వచ్చి బెదిరించాడు, నిజాయితీగా వార్తలు రాస్తే బెదిరిస్తున్న వారిపై చర్యలు తీసుకొని ప్రజల ప్రాణాలకు హానికరమైన చేపల చెరువులను వెంటనే మూసివేయాలని ప్రజలు కోరుకుంటున్నారు,

# క్రీడాకారులు జాతీయస్థాయిలో రాణించాలి : ఇండియన్ ఉమెన్స్ హాకీ మాజీ టీం కోచ్

**హనుమకొండ చౌరస్తా :**




క్రీడాకారులు పతకాలు సాధించి జాతీయస్థాయిలో రాణించాలని మాజీ ఇండియన్ ఉమెన్స్?? హాకీ మాజీ టీం కోచ్ మధుకరణ్ ( సూచించారు. 8వ తెలంగాణ హ్యాండ్ బాల్(ట్యాలెంట్ హంట్, 41వ సౌత్ ఇండియా హ్యాండ్‌బాల్ ఛాంపియన్ షిప్ పోటీలు హనుమకొండలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం హ్యాండ్‌బాల్ కోర్టులో రెండోరోజు హోరాహోరీగా కొనసాగాయి.మూడురోజుల ఈ పోటీలను డీఎస్పీ(ఏఆర్), జాతీయ హ్యాండ్‌బాల్ ప్లేయర్ పీఎస్ శశిధర్ జ్ఞాపకార్థం రెడ్ షూటర్స్?? అండ్ తెలంగాణ హ్యాండ్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలంగాణ హ్యాండ్‌బాల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి శ్యామల పవన్‌కుమార్ తెలిపారు. రెండోరోజు మధుకరణ్ ముఖ్యఅతిథిగా పాల్గొని పోటీలను ప్రారంభించి మాట్లాడారు.క్రీడలు మానసికోల్లాసానికి ఎంతో దోహదపడతాయని, హ్యాండ్‌బాల్ క్రీడాకారుల్లోని ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి పోటీలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించి భారత్‌కు పతకాలు సాధించాలని సూచించారు. ఈ సందర్భంగా మధుకరణ్‌ను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో హ్యాండ్‌బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు సాంబశివరావు, ఖోఖో అసోసియేషన్ కార్యదర్శి శ్యాం, కోచ్‌లు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# జనగణన 2027 స్వీయ గణన

**- జనగణన ప్రక్రియలో భాగంగా ప్రవేశపెట్టిన స్వీయ గణన విధానాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని దేవరకొండ రాజస్వ మండల అధికారి రమణ రెడ్డి పిలుపునిచ్చారు.**

**దేవరకొండ భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి తిరుపతి వడ్త్య**



రాష్ట్రంలో స్వీయ గణన ప్రక్రియ ఈ నెల 26 నుండి మే 10వ తేదీ వరకు జరుగుతుందని తెలిపారు. జనగణనను ప్రభుత్వం రెండు దశల్లో నిర్వహిస్తోంది. మొదటి విడతగా మే 11 నుండి జూన్ 9 వరకు హౌస్ లిస్టింగ్, హౌస్ సెన్సెస్ ఉంటుంది. రెండో విడతగా 2027 ఫిబ్రవరి 9 నుండి ఫిబ్రవరి 28 వరకు అసలు జనగణన జరుగుతుంది. ప్రజల సౌకర్యం కోసం తెచ్చిన స్వీయ గణన విధానాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలి.స్వీయ గణన ద్వారా ప్రజలు తమ వివరాలను స్వయంగా నమోదు చేసుకునే వెసులుబాటు ఉంది. దీనివల్ల సమయం ఆదా అవడంతో పాటు ఖచ్చితమైన సమాచారం సేకరణకు వీలవుతుంది. అని అన్నారు

భవిష్యత్ ప్రజాపాలన
తెలుగు దినపత్రిక
ఆదివారం , ఏప్రిల్ 26 , 2026


# సీఐడీతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి దర్యాప్తు చేయండి : హెచ్‌సీఏలో అవకతవకలపై హైకోర్టు తీర్పు




**హైదరాబాద్:** క్రికెట్ అసోసియేషన్‌లో చోటు చేసుకున్న అక్రమాలపై ప్రత్యేక దర్యాప్తు బృందంతో దర్యాప్తు చేయాలని హైకోర్టు ఆదేశించింది. సీనియర్ ఐపీఎస అధికారి నేతృత్వంలో దర్యాప్తు జరగాలన్న న్యాయస్థానం, అపెక్స్ కౌన్సిల్ జస్టిస్ నవీన్ రావు పర్యవేక్షణలో హెచ్‌సీఏ పని చేయాలని ఆదేశించింది. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్‌కు స్వయం ప్రతిపత్తి ఉందన్న కారణంగా న్యాయ వ్యవస్థ పరిధి నుంచి తప్పించుకోలేరని, అవినీతి అక్ర మాలు జరిగినప్పుడు పారదర్శకత విషయంలో కోర్టులు జోక్యం చేసుకుంటాయని జస్టిస్ నగేశ్ భీమపాక తీర్పు వెలువరించారు సీఐడీతో ప్రత్యేక బృందం ఏర్పాటు చేయండి : హెచ్‌సీఏలో జరిగిన అవకతవకలపై దర్యాప్తునకు సీఐడీతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయాలని హైకోర్టు ఆదేశించింది. ఐపీఎస్ హోదాలోని అదనపు కమిషనర్ నేతృత్వం వహించాలని ఆదేశించింది. అంతేకాకుండా ఏకసభ్య కమిటీగా నియమించిన జస్టిస్ పి.నవీన్‌రావు నేతృత్వంలో అసోసియేషన్ అపెక్స్ కౌన్సిల్ పని చేయాలని ఆదేశించింది. హెచ్‌సీఏను బీసీసీఐ స్వాధీనం చేసుకోవాలని, ఆర్థిక అవకతవకలపై సీబీఐతో దర్యాప్తు చేయించాలని, 2025లో జరిగిన సమావేశాన్ని రద్దు చేయాలని కోరుతూ సఫిల్‌గూడ క్రికెట్ క్లబ్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఆ పిటిషన్‌ను విచారించిన జస్టిస్ నగేశ్ భీమపాక ఈ మేరకు తీర్పు వెలువరించారు. జస్టిస్ నవీన్‌రావుకు బాధ్యతలు : హెచ్‌సీయూలో జరుగుతున్న అవకతవకలకు తార్కిక ముగింపునిచ్చేందుకే సిట్ దర్యాప్తునకు ఆదేశిస్తున్నట్లు పేర్కొన్నారు. తప్పు చేశారని గానీ, చేయలేదని గానీ అభిప్రాయం వ్యక్తం చేయడం లేదని, అనుమానాలను నివృత్తి చేసి చట్టబద్ధ వ్యవస్థగా కొనసాగించడానికి ఇది ఒక అడుగు అని నగేశ్? భీమపాక పేర్కొన్నారు. అసోసియేషన్‌లో అవకతవకలపై విచారణకు హైకోర్టుతో పాటు సుప్రీంకోర్టు వరకు పలు కమిటీలను ఏర్పాటు చేశాయని, లోపాలు, ఆర్థిక అవకతవకల వివరాలను ఆయా కమిటీలు సమర్పించిన నివేదికల్లో స్పష్టంగా పేర్కొన్నారని తెలిపారు. కొత్తగా ఎంపికైన అపెక్స్ కౌన్సిల్‌కు బాధ్యతలు అప్పగిస్తే మళ్లీ నిర్వహణ లోపాలు, ఆరోపణలపై పిటిషన్ దాఖలు కావడంతో పర్యవేక్షణ బాధ్యతను మాజీ తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ పి.నవీన్‌రావుకు హైకోర్టు అప్పగించిందని వివరించారు. విచారణ ప్రక్రియకు ముగింపు కనిపించట్లేదు : అసోసియేషన్‌తో ప్రత్యక్ష, పరోక్ష సంబంధం ఉన్న శక్తిమంతమైన వ్యక్తుల ప్రోత్సాహంతోనే కేసుల విచారణ ప్రక్రియకు ముగింపు కనిపించట్లేదని జస్టిస్ నగేశ్ భీమపాక వ్యాఖ్యానించారు. సిట్ కేసు నమోదు చేసి పరిపాలన, నిర్వహణ, ఆర్థిక వ్యవహారాలపై దర్యాప్తు చేపట్టాలని ఆదేశించారు. ప్రస్తుత కమిటీ వద్ద ఉన్న రికార్డులు, జస్టిస్ అనిల్ ఆర్.దవే, జస్టిస్ జి.వి.సీతాపతి, జస్టిస్ నిసార్ అహమ్మద్ కక్రూ, జస్టిస్ నవీన్‌రావు ఇచ్చిన నివేదికలు సహా ఇతర సమాచారాన్ని సిట్ సేకరించవచ్చని తెలిపారు. రాష్ట్ర ఏజెన్సీలు, హెచ్‌సీఏ కార్యనిర్వాహకులు, ఉద్యోగులు, అధికారులు సిట్‌కు సహకరించి, అవసరమైన రికార్డులు, సమాచారం అందించాలని ఆదేశించారు. సిట్ దర్యాప్తునకు ఆదేశించినందున పరిపాలన బాధ్యతను బీసీసీఐకి అప్పగించాల్సిన అవసరం ప్రస్తుతం లేదని తీర్పులో పేర్కొన్నారు. ఆయన పర్యవేక్షించకపోవడం సహా నవీన్‌రావు ఉనికిని అపెక్స్ కౌన్సిల్ అంగీకరించలేదన్నారు. నవీన్‌రావు హయాంలో 1500కు పైగా మ్యాచ్‌లు జరిగాయని, పలు టోర్నమెంట్లలో జట్ల ఆటతీరు గణనీయంగా మెరుగుపడటం, జాతీయ స్థాయిలో రాష్ట్రం రెండు టైటిళ్లు గెలుపొందిందని గుర్తు చేశారు. ఆయన నియామకం ఫలితాన్నిచ్చిందని, మరింత స్వేచ్ఛ కల్పిస్తే క్రికెట్ ప్రమాణాల్లో మెరుగుదల కొనసాగుతుందని జస్టిస్ నగేశ్ భీమపాక పేర్కొన్నారు. అందుకే దర్యాప్తు పూర్తై, కోర్టు నిర్ణయం వెలువరించే వరకు జస్టిస్ నవీన్‌రావు పర్యవేక్షణలోనే అపెక్స్ కౌన్సిల్ పనిచేయాలని ఆదేశించారు. క్రికెట్‌కు సంబంధించి నిర్ణయాలు తీసుకునేందుకు ఏకసభ్య కమిటీకి పూర్తి అధికారం ఉందని స్పష్టం చేశారు. ఏకసభ్య కమిటీ సభ్యులుగా జస్టిస్ నవీన్‌రావుకు రూ.5 లక్షల వేతనం చెల్లించాలని ఆదేశిస్తూ తీర్పు వెలువరించారు.

# కవిత తెలంగాణ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు



**హైదరాబాద్, ఏప్రిల్ 25 :** కల్వకుంట్ల కవిత కొత్త పార్టీపై కాంగ్రెస్ భువనగిరి లోక్‌సభ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ రాష్ట్ర సేన పార్టీ పెట్టినందుకు ఆమెకు ధన్యవాదాలు తెలిపారు. అమ్మగా జేబులు చూసి కాదని.. కడుపు చూసి పాలిస్తానని కవిత చెప్పారని ప్రస్తావించారు. (శనివారం) హైదరాబాద్ వేదికగా కిరణ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ పదేళ్ల అధికారంలో ఉన్నప్పుడు జేబులు చూసి పరిపాలించారని కవిత చెప్పారని అన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో గతంలో టీఆర్ఎస్‌ను ఏర్పాటు చేశారని ప్రస్తావించారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడే కవిత బయటకు వచ్చి పార్టీ పెట్టి ఉంటే ప్రజల్లో మంచి ఆదరణ వచ్చేదని చెప్పుకొచ్చారు. కేసీఆర్ హయాంలో దోపిడీ చేశారు..నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో తెలంగాణను కేసీఆర్ హయాంలో దోపిడీ చేశారని ఎంపీ చామల ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ హయాంలోని పదేళ్లు కవిత ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. పంచుకునే వాటాల్లో తేడాలు వచ్చి ఆమె బయటకు వచ్చారని తెలంగాణ ప్రజలు భావిస్తున్నారని అన్నారు. కవిత ఇప్పుడు బయటకు వచ్చి సీఎం, సీఎం అని నినాదాలు చేయించుకుంటున్నారని విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డిని కర్కోటకుడు, హిట్లర్ అంటే కవితకు మార్కులు పడవని ఆక్షేపించారు. రేవంత్‌రెడ్డి రైతు రుణమాఫీ, ఫ్యూచర్ సిటీ, ఉద్యోగాలు, మూసీ ప్రక్షాళన చేస్తున్నందుకు కర్కోటకుడు అయ్యారా...? అని ఫైర్ అయ్యారు.

# హైదరాబాద్‌లో భారీగా లొంగిపోయిన మావోయిస్టులు



**హైదరాబాద్, ఏప్రిల్ 25:** తెలంగాణ పోలీసుల ఎదుట మావోయిస్టుల లొంగుబాటు ప్రక్రియ కొనసాగుతుంది. శుక్రవారం హైదరాబాద్‌లో పోలీస్ ఉన్నతాధికారుల ఎదుట 47 మంది మావోయిస్టులు లొంగిపోయారు. ఈ సందర్భంగా వారి వద్ద ఉన్న 34 ఆయుధాలను పోలీసులకు అప్పగించారు. వారిని తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి మరికాసేపట్లో మీడియా ముందు ప్రవేశపెట్టనున్నారు. లొంగిపోయి మావోయిస్టులంతా ఛత్తీస్‌గఢ్ వాసులేనని పోలీసులు తెలిపారు. గతేడాది డిసెంబర్‌లో 41 మంది మావోయిస్టులు.. డీజీపీ శివధర్ రెడ్డి ఎదుట లొంగిపోయారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో మావోయిస్టు అగ్రనేతలు తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్ జీ, మల్లారాజి రెడ్డి అలియాస్ సంగ్రామ్, బడే చొక్కారావు అలియాస్ దామోదర్, నూనె నరసింహా రెడ్డి అలియాస్ గంగన్న సైతం లొంగిపోయారు. ఈ నెల రెండో వారంలో దాదాపు 30 మంది మావోయిస్టులు డీజీపీ ఎదుట లొంగిపోయిన విషయం విదితమే. తాజాగా మరో 47 మంది మావోయిస్టులు లొంగిపోయారు. వీరిలో అత్యధికులు ఛత్తీస్‌గఢ్ వాసులే కావడం గమనార్హం. దేశంలో మావోయిస్టులను నిర్మూలించేందుకు కేంద్రంలోని మోదీ సర్కార్ 'ఆపరేషన్ కగార్'ను తెరపైకి తీసుకు వచ్చింది. ఈ ఏడాది మర్చి 31 నాటికి దేశంలో మావోయిస్టులను నిర్మూలించడమే లక్ష్యంగా కేంద్రం వ్యూహాత్మకంగా అడుగులు వేసింది. ఈ నేపథ్యంలో మావోయిస్టుల ప్రభావిత రాష్ట్రం ఛత్తీస్‌గఢ్‌లో భద్రతా బలగాలు నిరంతరం కూంబింగ్ చేపట్టాయి. ఈ క్రమంలో భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య పలు ఎన్‌కౌంటర్లు జరిగాయి. వీటిలో వందలాది మంది మావోయిస్టులు మరణించారు. వేలాది మంది మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. భారీగా మావోయిస్టులను అరెస్ట్ చేశారు. దీంతో మావోయిస్టుల సంఖ్య దేశంలో దాదాపుగా తగ్గిపోయింది.

# ప్రభుత్వంతో జేఏసీ నేతల చర్చలు సఫలం - రాష్ట్రవ్యాప్తంగా రోడ్డెక్కిన ఆర్టీసీ బస్సులు



టీజీఎస్‌ఆర్టీసీ ఐకాస నాయకులతో తెలంగాణ ప్రభుత్వం జరిపిన చర్చలు ఫలించాయి. 11 % ఫిట్‌మెంట్ ఇవ్వడానికి నిర్ణయించినట్లు అర్ధరాత్రి ఒంటిగంటకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వంలో టీజీఎస్‌ఆర్టీసీ ఉద్యోగుల విలీనంపై అధికారులు, కార్మిక సంఘాల నాయకులతో కమిటీ వేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. గుర్తింపు సంఘాల ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు పేర్కొన్నారు. మిగతా అంశాలను టీజీఎస్‌ఆర్టీసీ యాజమాన్యం, కార్మిక సంఘాలు కూర్చొని పరిష్కరించుకోవాలని తీర్మానించినట్లు డిప్యూటీ సీఎం చెప్పారు. ప్రభుత్వం ముందు 32 డిమాండ్లను ఉంచిన ఐకాస నేతలు : చర్చలు సఫలం అయ్యాయని, బస్సులు యథావిధిగా నడుస్తాయని రవాణాశాఖ మంత్రి పొన్నంప్రభాకర్ తెలిపారు. చర్చలు సఫలమవడంతో కార్మిక సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. శుక్రవారం ఉదయం 11 గంటల నుంచి అర్ధరాత్రి వరకు సుదీర్ఘంగా చర్చలు జరిగాయి. దీంతో 3 రోజులపాటు జరిగిన సమ్మెకు తెరపడినట్లయ్యింది. ఈరోజు ఉదయం తొలి షిఫ్టు నుంచి బస్సులు రోడ్డెక్కాయి. డిప్యూటీ సీఎం, మంత్రుల బృందంతో చర్చలు జరిపిన ఐకాస నేతలు 32 డిమాండ్లను తెలంగాణ ప్రభుత్వం ముందు ఉంచారు. ఆత్మహత్య చేసుకున్న నర్సంపేట ఆర్టీసీ డిపో డ్రైవర్ శంకర్‌గౌడ్‌కి నివాళి అర్పిస్తూ మీటింగ్? ప్రారంభంలో మంత్రులు, అధికారులు, ఐకాస నాయకులు 2 నిమిషాల పాటు మౌనం పాటించారు. శంకర్‌గౌడ్ కుటుంబానికి రూ.10 లక్షలు, ఇందిరమ్మ ఇల్లు, ఒకరికి ఉద్యోగం కల్పిస్తామని పొన్నం ప్రభాకర్ ప్రకటించారు. తొలుత అధికారులతో, తర్వాత మంత్రులతో సమావేశం : తెలంగాణ ప్రభుత్వం చర్చలకు ఆహ్వానించడంతో ఐకాస ఛైర్మన్ ఈదురు వెంకన్నతో పాటు నేతలు అశ్వత్థామరెడ్డి, థామస్‌రెడ్డి, మౌలానా, హనుమంతు ముదిరాజ్, మల్లేశ్ తదితరులు ఉదయం సచివాలయానికి వచ్చారు. ఉదయం 11 గంటలకు కమిటీలోని సీనియర్ ఐఏఎస్ అధికారులతో ప్రారంభమైన చర్చలు భోజన విరామ సమయంలో ముగిశాయి. అనంతరంపొన్నం ప్రభాకర్, కమిటీలోని అధికారులు భట్టి విక్రమార్క ఛాంబర్‌కు వెళ్లి చర్చల సారాంశాన్ని వివరించారు. ఆ తరువాత డిప్యూటీ సీఎం అధ్యక్షతన టీజీఎస్?ఆర్టీసీ జేఏసీ నాయకులతో సచివాలయంలో మీటింగ్ మొద లైంది. ఈ మీటింగ్ మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, వివేక్ వెంకటస్వామితో పాటు సీఎస్ రామకృష్ణారావు, అధికారుల కమిటీ ఛైర్మన్ వికాస్‌రాజ్, ఉన్నత అధికారులు సందీప్‌కుమార్ సుల్తానియా, దానకిశోర్, ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి, ఐకాస నాయకులు హాజరయ్యారు. వేతన సవరణలు చేయాలి : తొలుత ఐకాస నేతలు తమ 32 డిమాండ్లు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై మాట్లాడారు. ఒక్కో అంశంపై సమగ్రంగా ఉపముఖ్యమంత్రికి, మంత్రులకు వివరించారు. వారంతా చెప్పిన విషయాలన్నింటినీ మంత్రుల బృందం సవివరంగా నోట్ చేసుకుంది. టీజీఎస్‌ఆర్టీసీ అంతకువ ుందు భట్టి విక్రమార్క ఐకాస నేతలతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఎవరినీ శత్రువులుగా చూసే స్వభావం ప్రభుత్వానికి లేదని, 'ఇది మన ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం' అని స్పష్టం చేశారు. ఆర్టీసీ తెలంగాణలోనే అతిపెద్ద ప్రభుత్వ రంగ సంస్థ అనీ, ప్రభుత్వ సహకారం ఉంటుందని తెలిపారు. ఆర్టీసీ డ్రైవర్ శంకర్‌గౌడ్ మృతి చెందడం చాలా బాధాకరమని, వ్యక్తి ఏ స్థాయిలో ఉన్నా సరే, ప్రాణం అత్యంత విలువైనదని అన్నారు. శంకర్‌గౌడ్ మృతితో ఆ కుటుంబ పరిస్థితి తలకిందులైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి విషాదకర సంఘటనలు పునరావృతం కాకుండా తెలంగాణ ప్రభుత్వం తరఫున తాము, కార్మిక సంఘాల నేతలుగా మీరు సమష్టిగా కార్మికులకు పిలుపునిద్దామని సూచించారు.

గత ప్రభుత్వం అమలు చేయలేదు : ఐకాస నేతలు మాట్లాడుతూ 2 వేతన సవరణలు అమలు చేయడం, ప్రభుత్వ సర్వీసులో ఉద్యోగుల విలీనంతో పాటు కార్మిక సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని కోరారు. ఉద్యోగుల ఇతర సమస్యలనూ వివరించారు. టీజీఎస్ ఆర్టీసీలో యూనియన్లు లేకపోవడంతోనే రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న కార్మిక సంక్షేమ కార్యక్రమాలకు ప్రచారం జరగలేదని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో 55 రోజుల సమ్మె చేసినప్పటికీ హామీల్ని అమలు చేయలేదని గుర్తు చేశారు. ఇప్పుడున్న ప్రభుత్వం 2013 వేతన సవరణ బాండ్స్ రూ.280 కోట్ల బకాయిల్ని తీర్చడంతో పాటు 2017 సంవత్సరానకి సంబంధించి పీఆర్సీ, పెండింగ్ డీఏలు లేకుండా ఇచ్చిందని తెలిపారు.

శంకర్‌గౌడ్ కుటుంబానికి ఆర్థిక సాయం : శంకర్‌గౌడ్ కుటుంబానికి ఆర్థిక సాయం చేసేందుకు ఆర్టీసీ జేఏసీ నేతలు నిర్ణయించారు. కార్మికుల వేతనం నుంచి రూ.300 లేదా రూ.200 ఇవ్వాలని భావిస్తున్నారు. ప్రతీ ఉద్యోగి రూ.300 లు ఇస్తే రూ.1.30 కోట్లు, రూ.200 లు ఇస్తే రూ.75 లక్షలు శంకర్‌గౌడ్ కుటుంబానికి ఇవ్వనున్నారు.

# కొత్త రాజకీయ పార్టీ ప్రకటించిన కవిత - 'టీఆర్ఎస్'గా నామకరణం




**మేడ్చల్ జిల్లా :** మునీరాబాద్ వేదికగా నూతన రాజకీయ పార్టీ ఆవిర్భవించింది. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తన కొత్త పార్టీని ప్రకటించారు. పార్టీకి 'తెలంగాణ రాష్ట్ర సేన'గా నామకరణం చేసినట్లు ఆమె వెల్లడించారు. నేడు పార్టీ ప్రకటన నేపథ్యంలో ఉదయం ఇంట్లో సర్వమత ప్రార్థనలు నిర్వహించిన కవిత, తన భర్త, కుటుంబ సభ్యుల ఆశీర్వాదం తీసుకున్నారు. ఉదయం పది గంటలకు మునీరాబాద్ సమీపంలోని ఓ కన్వెన్షన్ హాల్‌లో రాజకీయ పార్టీ ఆవిర్భావ సభ జరిగింది. పార్టీ పేరు ప్రకటన సహా జెండా, ఎజెండాను కవిత వెల్లడించారు. అంతకుముందు గన్ పార్క్ వద్ద తెలంగాణ అమరవీరులకు నివాళులు అర్పించిన అనంతరం పార్టీ ఆవిర్భావ సభకు హాజ రయ్యారు. అమరవీరుల కుటుంబాలతో పాటు ఉద్యమకారులు ఈ సమావేశానికి హాజర య్యారు. అన్ని జిల్లాల నుంచి సభకు జనాన్ని సమీకరించారు. ఆవిర్భావ సభకు హాజరైన కార్యకర్తలు, అతిథులకు 35 రకాల తెలంగాణ రుచులతో భోజనాలు ఏర్పాటు చేశారుఇది నా జీవితంలో మరిచిపోలేని రోజు అవుతుంది. తె లంగాణ భవిష్యత్తు రాసుకోవడానికి మనందరి భాగస్వామ్యం కావాలి. పని చేయడం కోసమే తెలంగాణ రాష్ట్ర సేన ప్రజల ముందుకు వచ్చింది. మా పనితీరు ఎలా ఉంటుందో ప్రజలు చూస్తారు. ప్రజలకు మంచి చేయాలంటే పోరాడితే సరిపోదు, రాజకీయ అధికారం ఉండాలి. రాజకీయ అధికారం తోడైతేనే ప్రజలకు మంచి చేయగలం. ఏ పార్టీకైనా ఆత్మ, నేపథ్యం ఉండాలి. బీఆర్ఎస్ సాంకేతికంగా ఉన్నా, ఆత్మను కోల్పోయింది. బీఆర్ఎస్ తెలంగాణ ఆత్మ కోల్పోయినందుకే తెలంగాణ రాష్ట్ర సేన వచ్చింది.

# ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి



**కట్టంగూర్, ఏప్రిల్ 25 :** ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేసి రైతుల సమస్యలను పరిష్కరించాలని అఖిల భారత రైతు కూలీ సంఘం నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షుడు గజ్జి రవి డిమాండ్ చేశారు. శనివారం కట్టంగూర్ మండలంలోని మునుకుంట్లలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి సమస్యలను రైతులను అడిగి తెలుసుకున్నారు. లారీ కొరతతో కాంటాలు వేయడం లేదని రైతులు తెలుపడంతో అక్కడే వారితో కలిసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు, మిల్లర్ల నిర్లక్ష్యంతో కొనుగోళ్ల ప్రక్రియ మందగించిందని విమర్శించారు. వారానికి ఒక లారీ కూడా ధాన్యం ఎగుమతి కావడం లేదని, అకాల వర్షాలు కురిస్తే ధాన్యం తడిచి రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. ధాన్యం కొనుగోళ్లను చేపట్టకపోతే సోమవారం తాసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.

# కవితకు రాజకీయ సమాధి కట్టింది బీజేపీనే



**హైదరాబాద్, ఏప్రిల్ 25:** సామాజిక తెలంగాణ రాలేదు కాబట్టే.. ప్రజలు బీఆర్ఎస్ పార్టీ వారిని, బీజేపీని గెలిపించారని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ తెలిపారు. శనివారం కల్వకుంట్ల కవిత కొత్త పార్టీ పేరు ప్రకటించారు. ఈ సందర్భంగా కవిత పలు వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై ఎంపీ ధర్మపురి అర్వింద్ స్పందించారు. నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. ఇప్పటి వరకు పిట్టల దొరను చూశారని.. ఇప్పుడు పిట్టల దొరసానిని చూస్తారని వ్యంగ్యంగా విమర్శించారు. కవితకు బీజేపీ రాజకీయ సమాధి కట్టిందని గుర్తు చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం బీజేపీ మద్దతు లేకుండా వచ్చిందా? అంటూ కవితను ఆయన సూటిగా ప్రశ్నించారు. ఇండియా–పాకిస్తాన్ విభజన ప్రక్రియలో ఎంతో మంది చనిపోయారని వివరించారు. వీళ్లు ప్రకటించి వెనక్కి తీసుకున్నారు కాబట్టే.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం అనేక మంది చనిపోయారని చెప్పారు. ఇదే విషయంపై బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య లోక్‌సభలో ప్రస్తావించారని పేర్కొన్నారు. తేజస్వి వ్యాఖ్యలను బీఆర్ఎస్ కళ్ళద్దాలతో చూడకండం టూ రాజకీయ పార్టీల నేతలకు ఆయన స్పష్టం చేశారు. అజారుద్దీన్ అదృష్టం బాగుందని.. అందువల్ల ఆయన మంత్రి అయ్యారన్నారు. గవర్నర్ తీసుకున్న నిర్ణయం వల్ల అజారుద్దీన్ ఎమెల్సీ అయ్యారని ఎంపీ అర్వింద్ పేర్కొన్నారు.

# 5 రోజులే గడువు అజారుద్దీన్ రాజీనామా తప్పదా ప్లాన్ 'బి' సిద్ధం చేసిన సర్కార్!



**హైదరాబాద్, ఏప్రిల్ 25:** అజారుద్దీన్ మంత్రి పదవి కొనసాగింపుపై అనిశ్చితి నెలకొంది. ఎమ్మెల్సీ అభ్యర్థిత్వాన్ని ఐదు రోజుల్లో గవర్నర్ ఆమోదించకపోతే రాజీనామా చేయక తప్పని పరిస్థితి నెలకొంది. రెండు, మూడు రోజుల్లో లోక్‌భవన్ నుంచి శుభవార్త వస్తుందని ప్రభుత్వవర్గాలు ఆశాభావంతో ఉన్నాయి. ఒకవేళ గవర్నర్ సానుకూల నిర్ణ యం తీసుకోకపోతే రాజీనామా చేయించి, కొన్ని రోజుల తర్వాత మంత్రిగా మళ్లీ ప్రమాణం చేయించాలని ప్లాన్ బి సిద్ధం చేసినట్లు ప్రచారం సాగుతోంది. చట్టపరంగా వీలుకాకపోతే కేబినెట్ నుంచి వైదొలగాల్సి వస్తే ఏం చేయాలనే అంశంపై కాంగ్రెస్‌లో విస్తృత చర్చ సాగుతోంది. లోక్‌భవన్ నిర్ణయం కోసం ఎదురుచూపులు : జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక సమయంలో అనూహ్యంగా కేబినెట్‌లో చేరిన అజారుద్దీన్ మంత్రి పదవిపై ఉత్కంఠ కొనసాగుతోంది. అజారుద్దీన్ మంత్రి పదవి చేపట్టి ఈ నెల 30కి ఆరు నెలలు కానుంది. గతేడాది అక్టోబరు 31న మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన ఆయన ఆరు నెలల్లో ఎమ్మెల్సీ లేదా ఎమ్మెల్యే కాకపోతే పదవికి రాజీనామా చేయక తప్పదు. పెండింగ్‌లో ఉన్న అజారుద్దీన్ ఎమ్మెల్సీ అభ్యర్థిత్వంపై లోక్‌భవన్ నిర్ణయం కోసం అజార్ మద్దతుదారులతో పాటు ప్రభుత్వం, కాంగ్రెస్ వర్గాలు ఎదురు చూస్తున్నాయి. ఈ నెల 18న సీఎస్ రామకృష్ణారావు, అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి గవర్నర్ శివప్రతాప్ శుక్లాను కలిసి న్యాయ, పరిపాలన పరిస్థితి, నిబంధనలు, ఉత్తర్వులపై వివరణ ఇచ్చారు. ఎదురు చూస్తూనే ప్లాన్ బి సిద్ధం : మరుసటి రోజు స్వయంగా గవర్నర్‌ను కలిసిన సీఎం రేవంత్ రెడ్డి అజారుద్దీన్, కోదండరామ్ అభ్యర్థిత్వాలను ఆమోదించాలని కోరినా ఇంకా ఎలాంటి నిర్ణయం రాలేదు. లోక్‌భవన్ నుంచి త్వరలో సానుకూల నిర్ణయం వెలువడుతుందని ప్రభుత్వం, కాంగ్రెస్ వర్గాలు ఆశిస్తున్నాయి. ఎమ్మెల్సీ అభ్యర్థిత్వాన్ని గవర్నర్ ఆమోదిస్తారని ఎదురు చూస్తూనే ప్లాన్ బి సిద్ధం చేసినట్లు ప్రచారం సాగుతోంది. గవర్నర్ సానుకూలంగా నిర్ణయం తీసుకోకపోతే అజారుద్దీన్‌తో రాజీనామా చేయించి, కొన్నిరోజుల వ్యవధితో మంత్రిగా మళ్లీ ప్రమాణం చేయించాలని ఆలోచిస్తున్నట్లు సమాచారం. ఆ అంశంపై న్యాయ నిపుణులతో చర్చించినట్లు తెలుస్తోంది. పదవి దక్కుతుందని పార్టీలో ప్రచారం : గవర్నర్ వద్ద సీఎం ఆ ప్రస్తావన తెచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. అజారుద్దీన్ ఎమ్మెల్సీ అభ్యర్థిత్వాన్ని గవర్నర్ ఆమోదిస్తారా లేదా రాజీనామా చేసి మరోసారి మంత్రిగా ప్రమాణం చేస్తారా లేదా కేబినెట్ నుంచి తప్పుకుంటారా అనే అంశాలు ప్రస్తుత రాజకీయ వర్గాల్లో హాట్‌టాపిక్‌గా మారాయి. అజార్ మంత్రివర్గంలో కచ్చితంగా కొనసాగుతారని, తప్పనిసరి పరిస్థితి ఏర్పడితే మరో కీలక పదవి దక్కుతుందని పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఈ పరిస్థితికి కారణం ఏంటంటే? : సుమారు మూడేళ్లుగా కొనసాగుతున్న గవర్నర్ కోటా ఎమ్మెల్సీ వివాదమే ఈ పరిస్థితికి దారి తీసింది. 2023 జులై 31న దాసోజు శ్రవణ్, ఎమ్మెల్సీలుగా బీఆర్?ఎస్? ప్రభుత్వం సిఫార్సు చేసింది. అయితే వారిద్దరికీ రాజకీయ అనుబంధం ఉందన్న కారణంతో అదే ఏడాది సెప్టెంబర్ 19న అప్పటి గవర్నర్ తమిళిసై కేబినెట్ నిర్ణయాన్ని తిరస్కరించారు. గవర్నర్ నిర్ణయంపై శ్రవణ్, సత్యనారాయణ హైకోర్టును ఆశ్రయించారు. విచారణ పెండింగ్‌లో ఉండగానే అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, 2024 జనవరి 13న కోదండరామ్, అమీర్ అలీఖాన్‌ను ఎమ్మెల్సీగా నామినేట్ చేయాలని గవర్నర్‌కు సిఫార్సు చేసింది.


# ఇంధన సరఫరాపై పెట్రోలియం డీలర్స్‌తో అధికారుల చర్చలు



**అమరావతి, ఏప్రిల్ 25:** ఏపీలో ఇంధన కొరత లేకుండా చూడాలంటూ అధికారులకు ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారు. సీఎం ఆదేశాలతో వెంటనే స్పందించిన అధికారులు.. ఇంధన సరఫరాపై పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్‌తో ఫోన్‌లో చర్చలు జరిపారు. తక్షణం స్టాక్ లేని బంకుల వివరాలు అందించాలని అధికారులు ఆదేశించారు. దీంతో జిల్లాల అధ్యక్షులకు రాష్ట్ర డీలర్ల అసోసియేషన్ సమాచారం పంపించింది. స్టాక్ సమస్య ఉంటే తక్షణం టోల్‌ఫ్రీ నం.1967కు కాల్ చేయాలని పౌరసరఫరాలశాఖ కమిషనర్ సూచించారు. టోల్?ఫ్రీకి ఫోన్ చేసి వివరాలు నమోదు చేయాలని ఆదేశించారు.గత ఏప్రిల్ కంటే పదిశాతం అదనపు సరఫరాకు ఆయిల్ కంపెనీలు అంగీకారం తెలిపాయి. పెట్రోల్ డీలర్ల నుంచి ఏపీఎఫ్?పీటీ అధ్యక్షుడు రావి గోపాలకృష్ణ వివరాలు సేకరిస్తున్నారు. ఆయిల్ కంపెనీల సరఫరా తీరుపై క్షేత్రస్థాయి నివేదిక సమర్పణకు చేపట్టారు. పౌరసరఫరాలశాఖ కమిషనర్‌కు నివేదిక సమర్పించేందుకు అసోసి యేషన్ ప్రతినిధులు కసరత్తు చేస్తున్నారు.

# భీమవరం డీఎస్పీపై హైకోర్టు ఆగ్రహం ఎస్పీ హాజరు కావాలని ఆదేశం

**అమరావతి, ఏప్రిల్ 25:** తనపై లైంగిక దాడికి పాల్పడ్డారంటూ 13 ఏళ్ల దళిత బాలిక ఫిర్యాదు చేస్తే బాధితురాలికి అం డగా నిలవకుండా కేసును వెనక్కి తీసుకోమని బెదిరిస్తారా' అంటూ భీమవరం పట్టణం డీఎస్పీ రఘువీర్ విష్ణును హైకోర్టు నిలదీసింది. నింది తులను చట్టం ముందు నిలబెట్టాల్సిన పోలీ సులు బాధితులను బెదిరించడం ఏమిటని ప్రశ్ని ంచింది. నిందితులకు కొమ్ముకాయడం సిగ్గ పడాల్సిన విషయమని న్యాయస్థానం ఘాటుగా వ్యాఖ్యానించింది.కేసు నమోదు వెనక రాజకీయ ప్రమేయం ఉందని విచారణకు హాజరైన భీమవరం పట్టణం డీఎస్పీ రఘువీర్ విష్ణు చెప్పడాన్ని హైకోర్టు తీవ్రంగా తప్పుపట్టింది. కేసు నమోదు వెనక రాజకీయ కారణమా? కాదా? అని చూడాల్సిన పని మీది కాదని, ఈ విషయాన్ని విచారణ సమయంలో ట్రయల్ కోర్టు చూసుకుంటుందని తేల్చి చెప్పింది. రాజ కీయ కారణాలున్నాయని మీరెలా చెబుతారు? మీకేమైనా దివ్య దృష్టి ఉందా? అంటూ నిలదీసింది. రాజకీయ ఒత్తిడి తట్టుకోలేకపోతే ఉద్యోగం మానేయండి అంటూ ఘాటుగా వ్యాఖ్యానించింది. కేసు రికార్డులతో తమ వద్దకు రావాలని సంబంధిత ఎస్పీని ఆదేశించిందిరి




కార్డులతో హాజరుకావాలని స్పష్టం: ఫిర్యాదులో నిర్దిష్టమైన ఆరోపణలు, వాంగ్మూలాలు ఉన్న ప్పుడు ఈ కేసులో పోలీసులు దర్యాప్తు చేయడం తప్ప వేరే మార్గం లేదంది. డీఎస్పీ ఇచ్చిన వివరణపై సంతృప్తి చెందని కోర్టు తదుపరి విచారణకు రికార్డులతో హాజరుకావాలని జిల్లా ఎస్పీని ఆదేశించింది. విచారణను మే 1కి వాయిదా వేసింది. హైకోర్టు న్యాయమూర్తి డాక్టర్ జస్టిస్ వై. లక్ష్మణరావు ఈ మేరకు ఉత్తర్వులిచ్చారు. పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం పట్టణానికి చెందిన చెన్ను చంటి, అతని కుమారుడు తనపై లైంగిక దాడికి పాల్పడ్డారని, కులం పేరుతో దూషించారని 13 ఏళ్ల బాలిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆ తర్వాత నిందితులపై ఫోక్సో తదితర సెక్షన్ల కింద ఫిబ్రవరి 18న భీమవరం రెండో పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు.హైకోర్టును ఆశ్రయించిన బాధితురాలి తల్లి: అయితే నిందితులపై పెట్టిన కేసును ఉపసంహరిం చుకోవాలని డీఎస్పీ, సీఐ, ఎస్ఐ తన మైనర్ కుమార్తెను బెదిరిస్తున్నారంటూ బాలిక తల్లి హైకోర్టును ఆశ్రయించారు. పోలీసులు దర్యాప్తు సక్రమంగా న్నారన్నారు. బాధ్యులైన పోలీసులపై క్రమ శిక్షణ చర్యలు తీసుకునేలా ఎస్పీని ఆదేశించాలని కోరారు. ఈ కేసులో దర్యాప్తు సక్రమంగా నిర్వహించి నిందితులపై అభియో గపత్రం దాఖలు చేసేలా ఆదేశిం చాలని కోరా రు.గతంలో కోర్టు ఆదేశాల నేపథ్యంలో భీమవ రం డీఎస్పీ రఘువీర్ విష్ణు కోర్టు ముందు హాజరై వివరణ ఇచ్చారు. పిటిషనర్ తరఫున న్యాయవాది ఎమ్మార్కే చక్రవర్తి వాదనలు విని పిస్తూ పోలీసులు నిష్పాక్షికంగా దర్యాప్తు చేయ డం లేదన్నారు. కేసు ఉపసంహరిం చుకోవాలని బాలికను, తల్లిని బెదిరిస్తున్నారని పేర్కొన్నారు.

# ఇంధన కొరతపై సీఎం సమీక్ష- తక్షణ చర్యలకు ఆదేశం

**అమరావతి, ఏప్రిల్ 25:**
రాష్ట్రంలో తలెత్తిన ఇంధన కొరతపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గురువారం సమీక్షించారు. పలు జిల్లాల్లో పెట్రోల్ బంకులు మూతపడటంతో వాహనదారులు, రైతులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. సమస్యను తక్షణమే పరిష్కరించాలని సీఎం ఆదేశించారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా చర్యలు చేపట్టాలని సీఎస్ సాయిప్రసాద్, పౌరసరఫరాల శాఖ అధికార ులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్లతో సమన్వ యం చేసుకుని పరిస్థితిని చక్కదిద్దాలన్నా రు. పెట్రోల్ బంకుల యజమానులు, ఆయిల్ కంపెనీలతో మాట్లాడి సరఫరాను పునరుద ్ధరించాలని సూచించారు.10 శాతం అదనపు ఇంధన సరఫరా: సీఎం ఆదేశాలతో అధిక రులు అప్రమత్తమయ్యారు. పౌరసరఫరాల శాఖ అధికారులు పెట్రోలియం డీలర్స్ అసోసి యేషన్‌తో ఫోన్‌లో చర్చించారు. స్టాక్ లేని బంకుల వివరాలను వెంటనే అందించాలని ఆదేశించారు. దీంతో రాష్ట్ర డీలర్ల అసోసియేషన్



జిల్లాల అధ్యక్షులకు సమాచారం పంపింది. స్టాక్ సమస్య ఉన్న డీలర్లు టోల్‌ఫ్రీ నంబర్ 1967కు ఫోన్‌చేసి వివరాలు నమోదు చేయాలని పౌరసరఫరాల కమిషనర్ కోరారు. కాగా, గత ఏప్రిల్ కంటే 10 శాతం అదనపు ఇంధనాన్ని సరఫరా చేసేందుకు ఆయిల్ కంపెనీలు అంగీకరించాయి.క్షేత్రస్థాయి నివేదిక: పెట్రోల్ డీలర్ల నుంచి ఏపీఎఫ్‌పీటీ అధ్యక్షుడు రావి గోపాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి పేరం రవికుమార్ వివరాలు సేకరిస్తున్నారు. ఆయిల్ కంపెనీల సరఫరా తీరుపై క్షేత్రస్థాయి నివేదికను కమిషనర్‌కు సమర్పించేందుకు అసోసియేషన్ కసరత్తు చేస్తోంది. రానున్న రోజుల్లో ఇంధన కొరత ఉండబోదని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.కొరతతో కష్టాలు: రాష్ట్రంలో ఇంధన కొరత సెగలు పుట్టిస్తోంది. ఇదిలా ఉండగా మరోవైపు ఉమ్మడి గోదావరి జిల్లాల్లో డీజిల్ కొరత వ్యవసాయ రంగాన్ని దెబ్బతీస్తోంది. రబీ కోతలు ముమ్మరంగా సాగుతున్న తరుణంలో కలుగుతోంది. అటు ఆక్వా రైతులు, ఇటు వాహనదారులు చమురు కోసం వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. 10 ఎకరాల వరి కోయాలంటే యంత్రం కనీసం 10 నుంచి 15 గంటలు పనిచేయాల్సి ఉంటుంది. దీనికోసం రోజుకు 100 నుంచి 160 లీటర్ల డీజిల్ అవసరం. కానీ గ్రామీణ ప్రాంతాల్లోని బంకుల్లో స్టాక్ లేకపోవడంతో యంత్రాలు షెడ్లకే పరిమితమయ్యాయి. ఉన్నచోట కూడా ఒక్కొక్కరికి 50 లీటర్లకు మించి ఇవ్వడం లేదు.

# పెద్ద దస్తగిరి హత్య వెనుక ఎవరున్నా వదలం


**అమరావతి, ఏప్రిల్ 25 :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఏపీ రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తీవ్ర ఆగ్రహ ం వ్యక్తం చేశారు. జగన్ కనుసన్నల్లోనే పెద్ద దస్తగిరి హత్య జరిగిందని ఆరోపించారు. జగన్ కనుసన్నల్లో జరిగిన మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్యను చంద్రబాబు మీదకు నెట్టే యత్నం చేశారని విమర్శించారు. అలాగే, పెద్ద దస్తగిరి హత్యను తప్పుదోవ పట్టించాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. శనివారం) అమరావతి వేదికగా మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మీడియాతో మాట్లాడారు.అది జగన్‌కే సాధ్యం..నేర సామ్రాజ్యంతో సంబంధం ఉన్న నాయకుడు అధికారంలో ఉన్నా.. ప్రతిపక్షంలో ఉన్నా తన నైజాన్ని వీడరని మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఎద్దేవా చేశారు. జగన్ అధికారం కోల్పోయి రెండేళ్లవుతున్నా తన పంథాను ఇంకా మార్చుకోవట్లేదని ఆగ్రహిం చారు. తాడేపల్లి ప్యాలెస్ నుంచి కుట్రలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. నేర సామ్రా జ్యాలు స్థాపించి వాటిని ముందుకు తీసుకెళ్లడం జగన్‌కే సాధ్యమని సెటైర్లు గుప్పించారు. పెద్ద దస్తగిరి రవీంద్రనాథ్ రెడ్డి బినామీ నా కాదా? అని ప్రశ్నించారు. బినామీ డాక్యుమెంట్లు



బట్టబయలైనా ఇంకా బుకాయించి వైసీపీ నేతలు తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు.ఆ శక్తి జగన్‌కు ఉందా?..పెద్ద దస్తగిరి హత్య వెనుక ఎవరున్నా వదలబోమని మంత్రి హెచ్చరించారు. ఆయన హత్యతో రేపు తమ పరిస్థితి ఏంటనే భయం కడప వైసీపీ నేతల్లో మొదలైందని చెప్పుకొచ్చారు. జగన్‌లో నీతి, నిజాయితీ, చిత్తశుద్ధి ఏ కొంచెం ఉన్నా వెంటనే అనంతబాబుతో ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయించాలని డిమాండ్ చేశారు. అనంతబాబు తప్పు చేయలేదని జగన్ భావిస్తే.. ఆయనతో రాజీనామా చేయించి మళ్లీ నిలబెట్టి గెలిపించుకునే శక్తి జగన్‌కు ఉందా? అని మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రశ్నించారు.

# ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు అస్వస్థత

**అమరావతి, ఏప్రిల్ 25:**
ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ అస్వస్థతకు గురయ్యా రు. కడుపు నొప్పి రావడంతో తెల్లవారుజామున ఆయన్ను తాడేపల్లిలోని మణి పాల్ ఆస్పత్రిలో చేర్చారు. ప్రస్తు తం ఆయన పరిస్థితి నిలక డగానే ఉన్నట్లు సమాచారం. వివరాల్లోకి వెళ్తే.. గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ శు క్రవారం రాత్రి బెంగళూర్ నుంచి హైద రాబాద్‌కు రావా ల్సి ఉంది. కానీ విమానం ఆల స్యం కావడంతో అర్ధరాత్రి రెండు గంటల ప్రాం తంలో ఆయన విజయవాడ చేరుకున్నారు. ఈ క్రమంలోనే శనివారం తెల్లవారుజామున 4.30 గంటలకు కడుపు నొప్పితో తీవ్రంగా ఇబ్బంది పడ్డారు. దీంతో ఆయన్నను తాడేపల్లిలోని మణిపాల్ ఆస్పత్రికి తరలించారు.అక్కడ వైద్య పరీక్షలు చేసిన వైద్యులు కిడ్నీలో రాళ్లు ఉన్నాయని గుర్తించారు. దీంతో శస్త్ర చికిత్స వాటిని తొలగించాలని వైద్యులు సూచించారు. అయితే ముఖ్యమైన పనులు ఉండటంతో.. ఆపరేషన్ కోసం మరోసారి వస్తానని గవర్నర్ చెప్పినట్లు సమాచారం. కాగా, చికిత్స అనంతరం పరిస్థితి నిలకడగా ఉండటంతో మణిపాల్ ఆస్పత్రి నుంచి విజయవాడలోని తన నివాసానికి గవర్నర్ బయల్దేరి వెళ్లారు.



# గంజాయి, డ్రగ్స్ కేసుల విచారణకు 13 ప్రత్యేక కోర్టులు

**అమరావతి, ఏప్రిల్ 25:** గంజాయి, డ్రగ్స్ కేసుల్లో నిందితుల విచారణకు రాష్ట్రంలో 13 ప్రత్యేక కోర్టులను పెట్టనున్నామని రాష్ట్ర డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా వెల్లడించారు. ఈ కోర్టుల ద్వారా కేసుల విచారణ వేగవంతం కానున్నట్లు ఆయన వివరించారు. మంగళగిరిలోని రత్నాల చెరువులో కొత్తగా ఏర్పాటు చేసిన ఈగల్ హెడ్? క్వార్టర్? కార్యాలయాన్ని డీజీపీ లాంఛనంగా ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈగల్ కార్యకలాపాలను ఇక్కడి నుంచే పర్యవేక్షణ చేయనున్నారు. ఈ సందర్భంగా డీజీపీ హరీశ్ కుమార్ మాట్లాడుతూ ఈగల్ సంస్థ ఏడాదిన్నర కాలంలో గంజాయి, డ్రగ్స్ నిరోధించడంలో మంచి పనితీరు కనప రిచిందని ప్రశంసించారు.డ్రగ్స్ పరీక్షలకు 10వేల కిట్లు: రాష్ట్రంలో వేల ఎకరాల్లో ఉండే గంజాయి సాగును ప్రస్తుతం జీరో స్థాయికి తెచ్చారని గుర్తు చేశారు. ఎన్డీపీఎస్ యాక్టు అమలులో రాష్ట్రం ముందు వరుసలో



ఉందన్నారు. గంజాయి వినియోగదారులపై ప్రస్తుతం దృష్టి పెడుతున్నామని, విజయవాడలో డ్రగ్స్ టెస్టింగ్ కిట్స్ ద్వారా అనుమానితులకు పరీక్షలు చేస్తున్నామని చెప్పారు. భవిష్యత్తులో రాష్ట్ర మంతటా డ్రగ్స్ పరీక్షలు చేయనున్నామని 10వేల కిట్లను తెప్పిస్తున్నామని చెప్పారు.వ్యవస్థను నిందించడం సరికాదు: గంజాయి, డ్రగ్స్ నిరోధానికి సాంకేతికను పకడ్బందీగా అమలు చేస్తున్నామని డీజీపీ చెప్పారు. రాష్ట్రాన్ని డ్రగ్స్? ఫ్రీ సొసైటీగా మార్చడమే తమ లక్ష్యమని డీజీపీ స్పష్టం చేశారు. గంజాయి, డ్రగ్స్ నిరోధం సామాజిక బాధ్యతని గుర్తు చేశారు. పల్నాడు, అనంతపురంలో పోలీసులపై వచ్చిన హనీ ట్రాప్ విమర్శలను ప్రస్తావించగా మానవ బలహీనతే కారణమని, పోలీసు వ్యవస్థను నిందించడం సరికాదని డీజీపీ అన్నారు.'డ్రగ్స్? అక్రమరవాణా చేసే వారిపై ఈగల్? దృష్టి పెట్టింది. డ్రగ్? ఫ్రీ సొసైటీ మా లక్ష్యం ఆ దిశగా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నాం. ఇతర ప్రాంతాల నుంచి ఇక్కడికి వచ్చి కొన్ని ముఠాలు మాదకద్రవ్యాల క్రయ విక్రయాల్లో కీలక పాత్రలు పోషిస్తున్నాయి వారిని అదుపులోకి తీసుకునేందుకు రంగం సిద్ధం చేస్తున్నాం. డ్రగ్స్ వినియోగం, సరఫరాపై ప్రజలంతా అవగాహన కలిగి ఉండాలి.'

# డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య కేసు - ఎమ్మెల్సీ అనంతబాబుకు 14 రోజుల రిమాండ్

**కాకినాడ:** దళిత యువకుడు వీధి సుబ్రహ్మణ్యం హత్య కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న వైఎ స్సార్సీపీ నేత, ఎమ్మెల్సీ అనంతబాబును పోలీ సులు కాకినాడలోని స్పెషల్ మొబైల్ కోర్టులో హాజరుపరచగా 14 రోజులు రిమాండ్ విధిం చింది. అనంతరం రాజమహేంద్రవరం కేంద్ర కారాగానికి అనంతబాబు తరలించనున్నారు. వైద్యపరీక్షలు అనంతరం కోర్టుకు తరలించారు. (శుక్రవారం) సాయంత్రం నుంచి ఈ ఉదయం వరకు ఆయన్ని పోలీసులు విచారించారు. సాక్షు ల బెదిరింపు కేసులో శుక్రవారం అరెస్టు అయిన వైఎస్సార్సీపీ నేత అనంతబాబు విచారణ కాకి నాడలోని సర్పవరం పోలీస్ స్టేషన్‌లో ముగి సింది. అనంతబాబుపై పోలీసులు ప్రశ్నల వర్షం కురిపించారు. 'డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య కేసులో శిక్ష పడుతుందని ముందే భయపడుతు న్నారా? ఈ కేసులో నలుగురు సాక్షులకే డబ్బు లు ఇచ్చారా? ఇంకా ఎంతమందిని ప్రలోభా లకు గురి చేయాలనుకున్నారు? మీ తరఫున సాక్షులను బెదిరించిన ఆ ముగ్గురు, మధ్య వర్తిత్వం నడిపిన అడ్వొకేట్‌తో మీకు ఎప్పటి నుంచి పరిచయాలున్నాయి?' అంటూ పలు



ప్రశ్నలు సంధించారు. ముందు తనకు ఆరోగ్యం బాగోలేదని, ఆపై సాక్షులకు డబ్బులిచ్చిన వారెవ రో తెలియదని అనంతబాబు పోలీసులకు చెప్పి నట్లు తెలిసింది.మూడు రోజులు ఎక్కడెక్కడ ఉన్నారు? : అడ్వొకేట్‌తో, సాక్షులను బెదిరించిన నిందితుల్లో ఒకరితో అనంతబాబు మాట్లాడిన కాల్ రికార్డులను ముందుంచి అధికారులు ప్రశ్నించారు. అది తన గొంతు కాదంటూ ఆయన బుకాయించినట్లు సమాచారం. మీరు తప్పు చేయకుంటే పోలీసుల కళ్లుగప్పి ఎందుకు తిరుగుతున్నారని ప్రశ్నించారు. అపార్ట్‌మెంట్ నుంచి పనిమీద బయటకు వచ్చానన్న అనంత బాబు తిరిగి వద్దామనుకునేసరికి 20 నుంచి 30 మంది పోలీసులు వచ్చి హడావిడి చేస్తున్న ట్టు తెలిసిందన్నారు. దీంతో అటునుంచి అటే వెళ్లిపోయానంటూ చెప్పుకొచ్చినట్లు తెలిసింది. ఈ మూడు రోజులు ఎక్కడెక్కడ ఉన్నారు? ఎవరు ఆశ్రయం ఇచ్చారని అడిగితే అనంతబా బు సమాధానం చెప్పలేదు. సాక్షులను మీరు గుర్తుపడతారా? అంటూ కొంతమంది ఫొటోలు చూపించగా తనకెవరూ తెలియదంటూ మిన్నకుండిపోయారని తెలిసింది.సాక్షులను బెదిరించారని, ప్రలోభపెట్టి! : పోలీసుల విచారణ పూర్తి అయిన తర్వాత కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి అనంతబాబును తరలిం చారు. డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్యకేసులో సాక్షులను ప్రభావితం చేశారన్న అభియోగాలపై నిన్న (శుక్రప్రభుత్వ ఆసుపత్రికి అనంతబాబును తరలిం వారం) అనంతబాబు అరెస్టు అయ్యారు. సాక్షులను బెదిరించారని, ప్రలోభపెట్టారని వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీ అనంతబాబుపై ఈనెల 21 కేసు నమోదైంది. అయితే సుబ్రహ్మణ్యం హత్య కేసులో అనంత బాబు బెయిల్ రద్దు పిటిషన్‌పై నిన్న విచారణ జరిగింది. రాజమహేంద్రవరం ప్రత్యేక కోర్టుకు అనంతబాబు, ఆయన భార్య లక్ష్మీదుర్గ హాజ రయ్యారు. కోర్టు బయటకు రాగానే అనంత బాబును సర్పవరం పోలీసులు అరెస్టు చేశారు.

# ఏపీ లిక్కర్ స్కామ్ కేసు.. కారుమూరి పాత్రపై సిట్ స్పెషల్ ఫోకస్

**హైదరాబాద్, ఏప్రిల్ 25:**
వైసీపీ మాజీ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరావును సిట్ అధికారులు ) హైదరాబాద్‌లో విచారించారు. నాలుగు గంటల పాటు కారుమూరిని విచారించి స్టేట్‌మెంట్ రికార్డ్ చేశారు. కారుమూరిని ఎస్పీ, ఇద్దరు డీఎస్పీలు విచారించారు. మద్యం రవాణా టెండర్ల జారీలో కారుమూరి పాత్రపై సిట్ కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా సిట్ ఎస్పీ మీడియాతో మాట్లాడారు. ఏపీ లిక్కర్ స్కామ్‌లో మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావుని విచారించామని తెలిపారు. ఆయన వయసు 60 సంవత్సరాలు పైనే ఉండటంతో చట్టప్రకారం ఆయన కోరిన చోటే విచారించామని వెల్లడించారు.కారుమూరి స్టేట్‌మెంట్ రికార్డ్ చేశాం..ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో ఆయన స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేశామని సిట్ ఎస్పీ చెప్పుకొచ్చారు. విచారణకు ఆయన సహకరి ంచారని.. అవసరమైతే మరోసారి విచారిసా్తమని తెలిపారు. మద్యం రవాణా, టెండర్లు సబ్ కాంట్రాక్టుల అవకతవకల



విషయంలో కారుమూరిపై, ఆయన కుమారుడిపై కేసు నమోదైందని చెప్పారు. మద్యం రవాణా ద్వారా ప్రభుత్వ ఆదాయానికి రూ.200 నుంచి రూ. 250 కోట్ల వరకు గండి కొట్టినట్లు ఆయనపై ఆరోపణలు ఉన్నాయని అన్నారు. కారుమూరి కుమారుడు సునీల్‌ను సిట్ కార్యాలయంలోనే విచారిస్తామని స్పష్టం చేశారు. కోర్టు ఆదేశాల ఆయన కుమారుడు విచారణకు హాజరు కావాలని సూచించారు. అనారోగ్య కారణాలతో సునీల్ సమయం కోరారని.. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని సిట్ ఎస్పీ పేర్కొన్నారు.

# బంగాల్ ఎన్నికల్లో అక్రమాలు- ఐదుగురు పోలీసులు సస్పెండ్!

**బంగాల్:** బంగాల్ లో జరిగి మొదటి దశ ఎన్నికల్లో నిష్పక్షపాతంగా వ్యవహరించలేదన్న ఆరోపణలపై భారత ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. డైమండ్ హార్బర్ ప్రాంతానికి చెందిన ఐదుగురు పోలీసు అధికారులను తక్షణమే సస్పెండ్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సమర్పించిన నివేదిక ఆధారంగా ఆ నిర్ణయం తీసుకున్నట్లు ఈసీ తెలిపింది. ఎన్నికల విధుల్లో పోలీసుల ప్రవర్తనపై వచ్చిన ఫిర్యాదులను పరిశీలించిన తర్వాత చర్యలు తీసుకున్నట్లు పేర్కొంది. ఈ అధికారులపై శాఖాపరమైన చర్యలు కూడా ప్రారంభించాలని ఈసీ ఆదేశించింది.సస్పెండ్ అయిన అధికారులు డైమండ్ హార్బర్ ప్రాంతానికి చెందిన అదనపు ఎస్పీ సందీప్ గరాయ్, ఎస్డీపీఓ సజల్ మండల్, డైమండ్ హార్బర్ పోలీస్ స్టేషన్ ఇన్‌చార్జ్ మౌసమ్ చక్రవర్తి, ఫాల్టా పోలీస్ స్టేషన్ ఇన్‌చార్జ్ అజయ్ బాగ్, ఉస్తీ పోలీస్ స్టేషన్ అధికారి సుభేచ్ఛా బాగ్‌లను తక్షణమే సస్పెండ్ చేయాలని ఈసీ ఆదేశించింది. అదనపు ఎస్పీ సందీప్ గరాయి ఐపీఎస్ అధికారి కావడంతో, ఆయనపై ప్రత్యేక నివేదికను కేంద్ర హోంమంత్రిత్వ శాఖకు పంపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది.
ఎస్పీకి ఈసీ హెచ్చరిక డైమండ్ హార్బర్ ఎస్పీ ఇషానీ పాల్‌కు కూడా ఈసీ హెచ్చరిక జారీ చేసింది. ఎన్నికల సమయంలో కిందిస్థాయి




అధికారుల్లో క్రమశిక్షణ, నిష్పక్షపాతాన్ని నిర్ధరించడంలో విఫలమయ్యారని ఆరోపించింది. ఈ ఆదేశాలను తక్షణమే అమలు చేసి, ఏప్రిల్ 25 ఉదయం 11 గంటలలోపు అమలు నివేదిక సమర్పించాలని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది.బంగాల్‌లో రీ-పోలింగ్ అవసరం లేదు: ఈసీమరోవైపు, ఏప్రిల్ 23న జరిగిన బంగాల్ తొలిదశ ఎన్నికలు ఎక్కడా రీ-పోలింగ్ అవసరం లేదని ఎన్నికల సంఘం తెలిపింది. గురువారం జరిగిన పోలింగ్ అనంతరం అన్ని పోలింగ్ కేంద్రాల నివేదికలను సమీక్షించిన తర్వాత ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. క్షేత్రస్థాయి నుంచి అందిన నివేదికలలో పోలింగ్ ప్రక్రియ సమగ్రతను ప్రభావితం చేసే ఎలాంటి అవకతవకలు బయటపడలేదని ఈసీ పేర్కొంది. మమత నాలుగోసారి సీఎం అవుతారు: తేజస్వీఇక బంగాల్‌లో టీఎంసీ అధినేత మమతా బెనర్జీ వరుసగా నాలుగోసారి ముఖ్యమంత్రి అవుతారని ఆర్‌జేడీ నేత తేజస్వీ యాదవ్ విశ్వాసం వ్యక్తం చేశారు. బంగాల్? ప్రజల్లో మమతా బెనర్జీపై అపార విశ్వాసం ఉందని పేర్కొన్నారు. ఇక, ఆప్ నేత రాఘవ్ చద్దా బీజేపీలో చేరిన విషయంపై స్పందిస్తూ, కొందరు నాయకులు భయం లేదా స్వార్థంతో నిర్ణయాలుతీసుకు-టారని తేజస్వీ వ్యాఖ్యానించారు. ఆయన భయం లేదా లోభంతో బీజేపీలో చేరి ఉండొచ్చు అని అన్నారు.బంగాల్‌లోని 9 ప్రాంతాల్లో ఈడీ సోదాలఇదిలా ఉండగా, రెండో విడత అసెంబ్లీ ఎన్నికల వేళ బంగాల్‌లో పలుచోట్ల ఈడీ సోదాలు నిర్వహిస్తోంది. పీడీఎస్ రేషన్ కుంభకోణం మనీలాండరింగ్ కేసు దర్యాప్తులో భాగంగా ఈ సోదాలు చేస్తోంది. కోల్‌కతా, బర్ధమాన్, హౌరా ప్రాంతాల్లోని సప్లయర్లు, ఎగుమతిదారులకు చెందిన సుమారు 9 ప్రాంగణాల్లో ఈ సోదాలు కొనసాగుతున్నాయి. ఘోజదంగాలోని కస్టమ్స్ డిప్యూటీ కమిషనర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు 2020 అక్టోబర్‌లో బసిర్హత్ పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈ మనీలాండరింగ్ కేసు నమోదైంది. పేదల సంక్షేమ పథకాలకు ఉద్దేశించిన రేషన్ గోధుమలను భారీ ఎత్తున పక్కదారి పట్టించారన్నది ప్రధాన ఆరోపణ. గోధుమలు ఎక్కడి నుంచి వచ్చాయో తెలియకుండా ఉండేందుకు ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, బంగాల్ ప్రభుత్వ మార్కింగ్ ఉన్న అసలైన గోనె సంచులను నిందితులు తొలగించడం లేదా మార్చేయడం చేసేవారని తెలుస్తోంది. ఆ గోధుమలను వేరే సంచుల్లోకి నింపి, వాటిని చట్టబద్ధమైన స్టాక్‌గా మార్చి బహిరంగ మార్కెట్లో విక్రయించడం లేదా విదేశాలకు ఎగుమతి చేయడం చేసేవారని ఈడీ దర్యాప్తులో తేలింది. ఈ కుంభకోణం కేసుకు సంబంధించి పశ్చిమ బెంగాల్ మాజీ ఆహార మంత్రి జ్యోతి ప్రియ మల్లిక్‌తో పాటు మరికొందరిని ఈడీ అధికారులు ఇదివరకే అరెస్టు చేశారు



**గౌహతి:** అస్సాం, బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధిస్తుందని అస్సాం సీఎం హిమంత బిశ్వ శర్మతెలిపారు. తొలి దఫా ఎన్నికల తర్వాత బీజేపీ గ్రాఫ్ మరింత దూకుడుగా మారిందన్నారు. అస్సాం, బెంగాల్ రాష్ట్రాల్లో తమ పార్టీ అద్భుత విజయాలు నమోదు చేయనున్నట్లు వెల్లడించారు. ప్రజల్లో తమ పార్టీపై సెంటిమెంట్ పెరిగిందన్నారు. ఓ మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తొలి దశ ఎన్నికలు పూర్తి అయ్యాయని, పూర్తి విశ్వాసంతో చెబుతున్నానని, తొలి దశ బెంగాల్ ఎన్నికల్లో బీజేపీ 119 సీట్లు గెలుస్తుందని, ఇక అస్సాంలో 100 సీట్లు, బెంగాల్‌లో 200 సీట్లు గెలుస్తామని బిశ్వశర్మ అన్నారు.తమిళనాడు, బెంగాల్‌లో ఏప్రిల్ 23వ తేదీన పోలింగ్ సజావుగా సాగింది. అక్కడ రీపోలింగ్‌కు ఎటువంటి ప్రతిపాదన రాలేదు. 234 స్థానాలు ఉన్న తమిళనాడులో ఒకే రోజు పోలింగ్ నిర్వహించారు. కానీ బెంగాల్‌లో రెండు దఫాలుగా నిర్వహిస్తున్నారు. ఫస్ట్ ఫేజ్‌లో 151 స్థానాలకు ఎన్నికలు ముగిశాయి. ఇక 29వ తేదీన జరిగే రెండో దశ ఎన్నికల్లో 142 స్థానాలకు పోలింగ్ జరగనున్నది.

## ఫిరాయింపు ఎంపీలను అనర్హులుగా ప్రకటించండి.



**న్యూఢిల్లీ:** ఆమ్ ఆద్మీ పార్టీ కి చెందిన ఎంపీ రాఘవ్ చద్దా తో సహా ఏడుగురు ఎంపీలు పార్టీకి ఉద్వాసన చెప్పి బీజేపీలో చేరడం రాజకీయంగా సంచలనమైంది. వీరిపై తక్షణ చర్యలకు కేజ్రీవాల్ సారథ్యంలోని 'ఆప్' కసరత్తు చేస్తోంది. బీజేపీలో విలీనమవుతున్నట్టు ప్రకటించిన ఏడుగురు ఎంపీల సభ్యత్వంపై అనర్హత వేటు వేయాలని ఉపరాష్ట్రపతి, రాజ్యసభ చైర్మన్ సీపీ రాధాకృష్ణన్‌ను కోరనున్నట్టు ఆప్ సీనియర్ నేత సంజయ సింగ్ శనివారంనాడు తెలిపారు. ఈమేరకు రాజ్యసభ చైర్మన్‌కు లేఖ రాయనున్నట్టు చెప్పారు.ఎగువసభలోని పార్టీ మెజారిటీ ఎంపీలు బీజేపీతో విలీనం కావాలని నిర్ణయించినట్టు రాఘవ్ చద్దా శుక్రవారంనాడు సంచలన ప్రకటన చేశారు. రాజ్యాంగంలోని నిబంధనలకు అనుగుణంగా రాజ్యసభలోని 2/3 వంతు ఆప్ ఎంపీలు బీజేపీలో విలీనం అవుతున్నట్టు తెలిపారు. తమ సంతకాలతో కూడిన లేఖను రాజ్యసభకు చైర్మన్‌కు సమర్పించామని చెప్పారు.కాగా, పార్టీ ఎంపీల ఫిరాయింపులను రాజ్యాంగంలోని పార్టీ ఫిరాయింపుల నిరోధక ప్రొవిజన్స్ ప్రకారం సవాలు చేస్తామని సంజయ్ సింగ్ తెలిపారు. బీజేపీలో చేరిన రాఘవ్ చద్దా, అశోక్ మిట్టల్, సందీప్ పాఠక్‌ల రాజ్యసభ సభ్యత్వంపై అనర్హుల వేటు వేయాలని కోరనున్నట్టు సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పేర్కొన్నారు. వచ్చే ఏడాది పంజాబ్ అసెంబ్లీ ఎన్నికల వేళ తమ ఎంపీలు బీజేపీలో చేరడం ఆప్‌ను తీవ్ర కలవరపాటుకు గురిచేసింది.

# బెంగాల్‌లో బీజేపీ సునామీ.. 200 సీట్లకు పైనే గెలుస్తాం

**కోల్‌కతా:** పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు అస్సాంకు కూడా కీలకమని, బంగ్లాదేశీయుల అక్రమ వలసల వల్ల హిందువులు త్వరలోనే మెజారిటీ కోల్పోనున్నారని అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ అన్నారు. కోల్‌కతాలో మీడియాతో శనివారంనాడు ఆయన మాట్లాడుతూ, బెంగాల్‌లో జరిగిన మొదటి విడత పోలింగ్‌లో బీజేపీకి వచ్చిన సపోర్ట్ చూస్తే 200కు పైగా సీట్లు గెలుచుకున్నా ఆశ్చర్యపడాల్సిన పనిలేదన్నారు. రాష్ట్రంలో వాతావరణం పూర్తిగా మారిపోయిందని, బీజేపీ సునామీ కనిపిస్తోందని చెప్పారు.ఓటు బ్యాంకు రాజకీయాల కోసం మమతా బెనర్జీ సారథ్యంలోని తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వం చొరబాట్లను ప్రోత్సహించిందని శర్మ ఆరోపించారు. బంగ్లాదేశ్ సరిహద్దు ఫెన్సింగ్ కోసం బీఎస్ఎఫ్‌కు భూమిని టీఎంసీ కేటాయించలేదన్నారు. సురక్షిత భారతదేశం కావాలని కోరు కుంటే పశ్చిమబెంగాల్‌లో బీజేపీ ప్రభుత్వం వచ్చితీరాలని, చొరబాట్లను ఆపకుంటే దేశంలోని ఈశాన్య ప్రాంత మొత్తం బంగ్లాదేశ్‌లో భాగమవుతుందని హెచ్చరించారు. రెండో విడత పోలింగ్‌లోనూ బీజేపీకి ఓటు వేయాలని ప్రజలను కోరారు.రెండు రాష్ట్రాలకూ కీలకంఈ ఎన్నికలు పశ్చిమబెంగాల్‌తో పాటు



అస్సాంకూ కీలకమని, భౌగోళిక మార్పు తమకు అతిపెద్ద సవాలుగా ఉందని చెప్పారు. 'ఐదు రాష్ట్రాలతో ఇండో-బంగ్లాదేశ్ సరహద్దులున్నాయి. పశ్చిమబెంగాల్, త్రిపుర, మేఘాలయ, మిజోరం, అస్సాం. ఈ ఐదు రాష్ట్రాల్లో ఏ ఒక్క రాష్ట్ర సరిహద్దులు తెరిచినా అది ఇతర రాష్ట్రాలపై ప్రభావం చూపుతుంది. బిహార్, జార్ఖాండ్‌పై కూడా ప్రభావం ఉంటుంది' అని వివరించారు. అస్సాంలో వేగంగా భౌగోళిక మార్పులు చోటుచేసుకుంటున్నాయని, ప్రస్తుతం 60 శాతం హిందువులు, 40 శాతం హిందువులు ఉన్నారని, రాబోయే రెండేళ్లలో పశ్చిమబెంగాల్, అస్సాంలో హిందువులు మెజారిటీ కోల్పోనున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇది అ తర్వాత బిహార్, జార్ఖాండ్‌కు కూడా విస్తరిస్తుందన్నారు. ఆ ప్రస్తుత బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు తూర్పు, ఈశాన్యభారతానికి చాలా కీలకమని చెప్పారు.

# మహిళలపై నేరాలు పెరుగుతున్నాయ్- ప్రధాని ప్రకటనలు ప్రదర్శనకు మాత్రమే


**న్యూఢిల్లీ:** మహిళలపై పెరుగుతున్న నేరాల అంశంపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ మరోసారి ప్రధాని నరేంద్ర మోదీపై తీవ్ర విమర్శలు గుప్పించారు. మహిళల భద్రతపై ప్రధాని చేసే గొప్ప వ్యాఖ్యలు కేవలం ప్రదర్శన కోసం మాత్రమేనని ఆమె ఆరోపించారు. ఉత్తరప్రదేశ్ లోని గాజీపూర్ జిల్లాలో జరిగిన చిన్నారి హత్య ఘటనను ప్రస్తావిస్తూ ప్రియాంక గాంధీ ప్రభుత్వంపై మండిపడ్డారు. ఈ మేరకు ఎక్స్?లో పోస్ట్ చేశారు. మహిళలకు అన్యాయం జరిగిన ప్రతిచోటా బీజేపీ తన పూర్తి అధికారాన్ని ఉపయోగించి బాధితులను అణచివేస్తుందని ఆరోపించారు.'బీజేపీ బాధితుల పక్షంలో ఉండదు"గాజీపూర్ ఘటనలో కేసు పెట్టడానికి విముఖత చూపడం, ఆ తర్వాత బాధిత కుటుంబాన్ని బెదిరించడం, ప్రభావశీలులు కలకలం సృష్టించడం ఇవన్నీ రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాల తీవ్రతను చూపిస్తున్నాయి. బీజేపీ పాలనలో మహిళలపై అన్యాయం జరిగితే బాధితురాలినే మరింత వేధించే పరిస్థితి ఏర్పడింది. మహిళల గురించి ప్రధానమంత్రి చేసే గొప్ప ప్రకటనలు కేవలం ప్రదర్శన మాత్రమే. ఉన్నావ్ అత్యాచార, హత్రాస్,



ప్రయాగ్‌రాజ్, గాజీపుర్ ఇలా ఎక్కడైతే మహిళలు అన్యాయానికి గురయ్యారో అక్కడ బీజేపీ తన పూర్తి అధికారాన్ని ఉపయోగించి నిందితుల పక్షాన నిలుస్తోంది. దేశవ్యాప్తంగా మహిళలు ఈ అంధకార పాలనను చూస్తున్నారు' అని ప్రియాంక గాంధీ ఆరోపించారు. గాజీపుర్‌లో ఏప్రిల్ 14న అదృశ్యమైన మైనర్ బాలిక ఏప్రిల్ 15న గంగా నదిపై ఉన్న వంతెన సమీపంలో శవమై కనిపించింది. ఇక ఘటనపై పోలీసులు వెంటనే స్పందించి కేసు నమోదు చేసి ప్రధాన నిందితుడిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు.మహిళల భద్రతపై దిల్లీ ఉదాహరణ ఏమిటి?: అమిత్ షాపై టీఎంసీ దాడి ఇటీవల బంగాల్ పర్యటనలో అమిత్ షా మాట్లాడు తూ, బీజేపీ అధికారంలోకి వస్తే మహిళలు రాత్రి 1 గంటకైనా భయంలేకుండా బయట తిరగగలరని హామీ ఇచ్చారు. ఈ వ్యాఖ్యలపై శ్యాంపుకూర్ టీఎంసీ అభ్యర్థి శశి పంజా స్పందిస్తూ, కేంద్రంపై ఘాటు విమర్శలు చేశారు. మహిళల భద్రతపై మాట్లాడుతున్న బీజేపీ నాయకులు, దిల్లీలో జరుగుతున్న నేరాలపై ఎందుకు మౌనం వహిస్తున్నారని ప్రశ్నించారు. మహిళల భద్రతా ప్రోటోకాల్‌లను విస్మరిస్తున్నందుకు దిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తాపై విమర్శలు గుప్పించారు.' బంగాల్‌లో రాత్రి 1 గంటకైనా మహిళలు సురక్షితంగా బయట తిరుగుతారని బీజేపీ చెబుతోంది. అయితే దిల్లీలో పరిస్థితి ఏమిటి? ఇటీవల 22 ఏళ్ల ఐఐటీ విద్యార్థిని అత్యాచారం చేసి హత్య చేసిన ఘటనపై దిల్లీ ప్రభుత్వం ఏమంటుంది. , రాజధానిలో మహిళలపై జరుగుతున్న నేరాల సంఖ్య, మిస్సింగ్ కేసులపై అవగాహన ఉందా? గత నాలుగేళ్లుగా అత్యంత సురక్షిత రాష్ట్రంగా కేంద్ర హోంశాఖ ప్రకటించింది. అయితే దిల్లీలో పోలీస్ వ్యవస్థ అమిత్ షా పరిధిలో ఉండగా, అక్కడ మహిళలపై నేరాలు ఎందుకు ఆగడం లేదు బంగాల్ ఎన్నికల సమయంలో భారీగా సెంట్రల్ ఫోర్సులను పంపిన కేంద్రం, మణిపూర్‌లో హింస చెలరేగినప్పుడు అదే స్థాయిలో సైన్యాన్ని ఎందుకు పంపలేదు. అక్కడ మహిళలపై జరిగిన దారుణాలను అరికట్టడంలో బీజేపీ ప్రభుత్వం విఫలమైంది' అని శశి పంజా అన్నారు.'ప్రధాని మోదీ ఫోటో షూట్ కోసమే వెళ్లారు'ప్రధాని మోదీ గంగానదికి ఉపనది అయిన హుగ్లీలో శుక్రవారం పడవలో ప్రయాణించారు. కెమెరా చేతపట్టి నది అందాలను ఫొటోలు తీశారు. ఆ ఫొటోలను సోషల్ మీడియాలో పోస్టు చేశారు. దీనిపై కాంగ్రెస్ ఎంపీ ప్రమోద్ తివారీ విమర్శలు గుప్పించారు. ఆ పర్యటనను ఆయన ఫోటో షూట్?గా అభివర్ణిస్తూ గంగా నది శుభ్రతపై ప్రశ్నలు లేవనెత్తారు. 'బనారస్‌లో మొదటి ఎన్నికల సమయంలో నేను స్వయంగా రాలేదని, గంగా మాత పిలించిందని ప్రధాని మోదీ చెప్పారు. 100 రోజుల్లో శుభ్రమైన నీరు ఇస్తాను' అన్నారు. కానీ దశాబ్దం గడిచినా పరిస్థితి మారలేదు. ప్రయాగ్‌రాజ్‌లో జరిగిన కుంభమేళాలో కూడా గంగాజలం స్నానం చేయడానికి పనికిరాదని నివేదికలు వెల్లడించాయి' ప్రమోద్ తివారీ పేర్కొన్నారు.

# ఆప్‌ను వీడిన చడ్డాకు సోషల్ మీడియా సెగ- ఇన్‌స్టాలో తగ్గిన 10లక్షల ఫాలోవర్స్- కేజ్రీతో సిసోదియా భేటీ

**న్యూఢిల్లీ:** రాఘవ్ చడ్డా ఆమ్ ఆద్మీ పార్టీని వీడి బీజేపీలో చేరుతున్నట్లు ప్రకటించడంతో సోషల్ మీడి యాలో ఆయనపై తీవ్రమైన విమర్శలు వస్తుం న్నాయి. ముఖ్యంగా ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లలో నెటిజన్లు చడ్డాను తీవ్రంగా ట్రోల్ చేస్తున్నారు. అలాగే ఆప్‌లో ఉన్నప్పుడు చడ్డా ఇన్‌స్టాగ్రామ్ ఫాలో వర్లు 14.6 మిలియన్ల ఉండగా, ఇప్పుడు ఆ సంఖ్య 13.7 మిలియన్లకు పడిపోయింది. అంటే ఏకంగా దాదాపు 10 లక్షల మంది ఫాలో వర్లు తగ్గారు. మరోవైపు, పార్టీలో సంక్షోభాన్ని చక్కదిద్దే పనిలో ఆమ్ ఆద్మీ పార్టీ నిమగ్నమైంది. పార్టీలో నెలకొన్న పరిస్థితులపై నాయకులు చర్చలు జరిపారు. శుక్రవారం రాత్రి గుజరాత్ పర్యటన ముగించుకుని దిల్లీకి వచ్చారు ఆప్ సీనియర్ నేత మనీశ్ సిసోదియా. విమానాశ్రయం నుంచి నేరుగా ఆప్ పార్టీ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌ను నివాసానికి వెళ్లారు. పార్టీలో నెలకొన్న సంక్షోభంపై ఇరువురు నేతలు చర్చించారు.రాఘవ్ చడ్డాపై సోషల్ మీడియాలో ట్రోలింగ్ ఆప్‌ను వీడిన రాఘవ్ చడ్డాపై సోషల్ మీడియా వేదికగా నెటిజన్లు విమర్శలు గుప్పిస్తున్నారు. 'రాఘవ్ చడ్డాను అన్‌ఫాలో చేయండి', 'హీరో టు జీరో' 'పంజాబ్ దా గద్దర్' అని కామెంట్లు పెడుతున్నారు. అలాగే చడ్డాను అన్ని సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లలో అన్‌ఫాలో చేయాలని కోరుతూ ఇంకొందరు పోస్టులు పెడుతున్నారు. గతంలో సామాన్యుల



ప్రజా సమస్యలపై పార్లమెంట్ వేదికగా గళం విప్పడంతో చడ్డాకు ప్రజాదరణ పెరిగింది. సోషల్ మీడియాలో మంచి ఫాలోయింగ్ వచ్చింది. అయితే తాజాగా ఆప్‌నకు గుడ్‌బై చెప్పి కమలం గూటికి చేరడంతో ఆయనపై వ్యతిరేకత వెల్లువెత్తింది. దీంతో చడ్డా ఇన్‌స్టాగ్రామ్ ఫాలోవర్లు 10 లక్షల మంది తగ్గిపోయారు. విమానాశ్రయం నుంచి నేరుగా కేజ్రీవాల్ ఇంటికి సిసోదియా ఏడుగురు ఆప్ రాజ్యసభ సభ్యులు బీజేపీలో చేరుతున్నట్లు ప్రకటించడంతో ఆమ్ ఆద్మీ పార్టీ అప్రమత్తమైంది. పార్టీలో పరిస్థితులను చక్కదిద్దేందుకు సిద్ధమైంది. ఈ క్రమంలో ఆప్ తరపున గుజరాత్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొనేందుకు రాజ్‌కోట్ వెళ్లిన దిల్లీ మాజీ డిప్యూటీ సీఎం మనీశ్ హుటాహుటిన శుక్రవారం రాత్రి దిల్లీ చేరుకున్నారు. విమానాశ్రయం నుంచి నేరుగా దిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ నివాసానికి చేరుకుని, ఆయనతో అరగంట కుపైగా చర్చలు జరిపారు. పార్టీలో చీలిక వల్ల కలిగే ప్రభావం, భవిష్యత్ వ్యూహం ఎలా ఉండా నే దానిపై ఇరువురు నేతలు చర్చించారు. ఈ మేరకు ఆమ్ ఆద్మీ పార్టీ వర్గాలు వెల్లడించాయి. రాజ్యసభ ఛైర్మన్‌కు లేఖ రాఘవ్ చడ్డా, సందీప్ పాఠక్, అశోక్ మిత్తల్‌లకు వ్యతిరేకంగా ఆప్ రాజ్యసభ చీఫ్ విప్ ఎన్‌డీ గుప్తా రాజ్యసభ ఛైర్మన్ సీపీ రాధాకృష్ణన్‌కు లేఖను సమర్పించనున్నట్లు ఆప్ వర్గాలు తెలిపాయి. " పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం ప్రకారం రాఘవ్ చడ్డా, సందీప్ పాఠక్, అశోక్ మిత్తల్‌పై చర్యలు తీసుకోవాలని గుప్తా తన లేఖలో కోరుతారు. ఈ ముగ్గురు నాయకులు బహిరంగంగా బీజేపీలో చేరడం కనిపించింది. మిగిలిన నలుగురు ఎంపీలు బీజేపీలో చేరుతున్నట్లు ఎక్కడా బహిరంగంగా కనిపించలేదు. అందువల్ల బీజేపీ కార్యాలయంలో కనిపించిన ముగ్గురు ఎంపీలపై ఆప్ చీఫ్ విప్ గుప్తా రాజ్యసభ ఛైర్మన్‌కు ఫిర్యాదు చేస్తారు. " అని ఆప్ వర్గాలు స్పష్టం చేశాయి. మరోవైపు, ఆ ముగ్గురు ఎంపీలపై అనర్హత వేటు వేయాలని కోరుతూ రాజ్యసభ ఛైర్మన్ సీపీ రాధాకృష్ణన్‌కు తాను కూడా లేఖ రాస్తానని ఆప్ సీనియర్ నాయకుడు సంజయ్ సింగ్ తెలిపారు. స్వార్థ ప్రయోజనాల కోసం పార్టీలు మారడం సరికాదు : అన్నా హజారేఆప్‌నకు రాఘవ్ చడ్డా గుడ్‌బై చెప్పడంపై సామాజిక కార్యకర్త అన్నా హజారే స్పందించారు. స్వార్థ ప్రయోజనాల కోసం ఇలా రాజకీయ పార్టీలు మారడం సరికాదని విమర్శించారు. ఇది రాజ్యాంగ విలువలకు అనుగుణంగా లేదని ఆరోపించారు. ఎన్నికైన ప్రజాప్రతినిధులు రాజ్యాంగ స్ఫూర్తికి లోబడి వ్యవహరించాలని, వ్యక్తిగత లాభాపేక్షతో కూడిన నిర్ణయాలకు దూరంగా ఉండాలని అభిప్రాయపడ్డారు. నైతిక విలువలను కాపాడాలని పిలుపునిచ్చారు. బకాసురుల పార్టీగా మారింది- వారు దేన్నైనా తినేస్తారు : సంజయ్ రౌత్ఆప్ రాజ్యసభ ఎంపీలు ఆ పార్టీని వీడి బీజేపీలో చేరడంపై శివసేన (యూబీటీ) సీనియర్ నేత సంజయ్ రౌత్ మండిపడ్డారు. బీజేపీని సిగ్గులేని పార్టీగా అభివర్ణించారు. కమలం పార్టీని ఎప్పటికీ తీరని ఆకలి కలిగిన రాక్షసుడు బకాసురుడితో పోల్చారు. పార్టీ మారిన ఆప్ ఎంపీలపైనా రౌత్ విరుచుకుపడ్డారు. ఈ నాయకులు గూండాలు, అవినీతి పరుల పార్టీలో చేరారని ఎద్దేవా చేశారు. ఈ ఎంపీలు ఒక నరకంలోకి అడుగుపెట్టామని త్వరలోనే గ్రహిస్తారని అన్నారు. ఈ మేరకు మీడియా సమావేశంలో రౌత్ వ్యాఖ్యానించారు.

# ఇరాన్ సీజ్ చేసిన నౌకలో ఇండియన్ ఆఫీసర్..!

**న్యూఢిల్లీ:** పశ్చిమాసియా లో ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ ఇరాన్ మరో అంతర్జాతీయ నౌకను తన ఆధీనంలోకి తీసుకుంది. భారత్‌కు వస్తున్న 'ఎపామినోండెస్ ' అనే కంటైనర్ నౌకను హర్మూజ్ జలసంధి లో ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ స్వాధీనం చేసుకుంది. ఆ నౌకలో రాజస్థాన్ రాష్ట్రం గంగానగర్ జిల్లా కు చెందిన 38 ఏళ్ల సంజయ్ మహర్ సహా మొత్తం 21 మంది సిబ్బంది ఉన్నారు. సంజయ్ మహర్.. సీజైన నౌకలో వైస్ కెప్టెన్‌గా పనిచేస్తున్నాడు. నౌక సీజ్ వార్త తెలిసి సంజయ్ కుటుంబసభ్యులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.వివరాల్లోకి వెళ్తే.. సౌదీ అరేబియా నుంచి గుజరాత్‌లోని ముంద్రా పోర్టుకు ఈ నౌక బయలుదేరింది. గత మూడు నాలుగు రోజులుగా హర్మూజ్ జలసంధి దాటేందుకు క్లియరెన్స్ కోసం వేచి చూస్తోంది. శుక్రవారం జలసంధిలోకి ప్రవేశించగానే ఇరాన్ గార్డ్స్ నౌకను చుట్టుముట్టి కాల్పులకు తెగబడినట్లు తెలుస్తోంది. ఈ ఘటన తర్వాత సంజయ్ మహర్ తన కుటుంబసభ్యులతో ఫోన్‌లో మాట్లాడారు. ఇరాన్ దళాలు నౌకను స్వాధీనం చేసుకున్నాయని, కాల్పుల సమయంలో తామంతా నౌకలోని సురక్షిత ప్రదేశంలోకి వెళ్లామని, ప్రస్తుతం అందరూ క్షేమంగానే ఉన్నామని ఆయన తెలిపినట్లు కుటుంబసభ్యులు వెల్లడించారు.మొదట మీడియా ద్వారా ఈ విషయం తెలిసి తాము చాలా కంగారుపడ్డామని, తర్వాత వారి




అబ్బాయి ఫోన్ చేసి క్షేమంగా ఉన్నానని చెప్పాడని కుటుంబసభ్యులు తెలిపారు. అయినప్పటికీ తమకు చాలా ఆందోళనగా ఉందన్నారు. నౌకలోని భారతీయులందరినీ సురక్షితంగా వెనక్కి తీసుకురావాలని తాము ప్రభుత్వాన్ని వేడుకుంటున్నామని చెప్పారు. సంజయ్ కుటుంబసభ్యులు స్థానిక ఎమ్మెల్యే జైదీప్ బిహానీని కలిసి విషయాన్ని వివరించారు. ఈ సమస్యను ముఖ్యమంత్రి, ప్రధానమంత్రి దృష్టికి తీసుకెళ్లి తమ వారిని సురక్షితంగా రప్పించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.లైబీరియా జెండాతో ప్రయాణిస్తున్న ఈ నౌకలో భారత్‌తోపాటు ఫిలిప్పీన్స్, ఉక్రెయిన్, శ్రీలంక దేశాలకు చెందిన సిబ్బంది ఉన్నట్లు సమాచా రం. సుమారు 15 ఏళ్లుగా మర్చంట్ నేవీలో పనిచేస్తున్న సంజయ్.. 20 రోజుల క్రితమే డ్యూటీ కోసం ఇంటి నుంచి వెళ్లినట్లు ఆయన కుటుంబసభ్యులు తెలిపారు.

# పాంచజన్యం పూరించిన కవిత !

కల్వకుంట్ల కవిత..ఈ పేరు పెద్దగా పరిచయం అక్కర్లేదు. తెలంగాణలో కవిత అంటే బతుకమ్మ అన్న స్థాయిలో ప్రాచుర్యం పొందారు. తెలంగాణ సంస్కృతిని ప్రపంచవ్యాప్తంగా దివిటీ పట్టి వెలగించారు. తండ్రి కెసిఆర్ ఒడిలో రాజకీయ ఓనమాలు దిద్దుకున్న కవిత..ఇవాళ తండ్రి పార్టీని ధిక్కరించి.. తండ్రినే ఎదిరించి.. నిలదీసే స్థాయిలో..కొత్తగా పార్టీని ప్రకటించి పాంచజన్యం పూరించారు. ఒక్కరోజు తేడాలో పాత టిఆర్ఎస్ అవిర్భావ దినోత్సవం జరుగనుంది. దానికి రెండ్రోజుల ముందు కవిత తన పార్టీ కోసం ఎంచుకున్న తేదీ యాదృచ్ఛికం కాకపోయినా...ముహూర్త బలం ఉండేవుంటుంది. ఓ మహిళగా కవిత మహిళా లోకానికి బాగా తెలుసు. బతుకమ్మతో తెలంగాణ సంస్కృతిని ప్రపంచానికి చాటారు. తెలంగాణ ఉద్యమం లో మమేకం అయ్యారు. తెలంగాణ ఏర్పడితే అందరూ బాగుపడతారని నమ్మి అంతా కెసిఆర్ జెండా మోసారు. కానీ తెలంగాణ ఆగమయ్యింది. కెసిఆర్ కుటుంబం బాగుపడ్డది. అవినీతిలో ఆరితేరారు. లక్షల కోట్లు వెనకేసుకున్నారు. ఈ అవినీతి, తెలంగాణ ఆకాంక్షలను పక్కదారి పట్టించిన తీరుతోనే కెసిఆర్ పార్టీని ప్రజలు బొందపెట్టారు. టిఆర్ఎస్‌ను బిఆర్ఎస్‌గా మార్చాక ఉన్న పేగుబంధం కూడా తెగిపోయింది. బిఆర్ఎస్ అవినీతిని ఎదరించిన రేవంత్ రెడ్డి కూడా ఇప్పుడు అదే దారిలో ప్రయాణిస్తున్నారు. రెండున్న రేళ్లు కావస్తున్నా..ఒక్కటంటే ఒక్క నిర్మాణాత్మక పని చేయలేదు. రేషన్ కార్డులు ఇచ్చాం..సన్న బియ్యం ఇచ్చాం..ఇదే పల్లవి. కానీ ప్రజల బాధ మరోలా ఉంది. ధాన్యం కొనడం లేదు. గిట్టుబాటు ధరలు రావడం లేదు. ఉద్యోగాలు దక్కడం లేదు. అవినీతి పెరిగింది. పైసా ఇవ్వనిదే ఫైలు కదలడం లేదు. కిందిస్థాయి నుంచి మంత్రుల వరకు అవినీతి అంటూ ఆరోపణలు గుప్పుమంటున్నాయి. పేదల ఇళ్లను కూల్చేస్తున్నారు. వెలుగమట్ల ఘటన ఒక్కటి చాలు..పేదలను ఎంతగా రాచి రంపాన పెట్టారో అర్థం చేసుకోవచ్చు. 50శాతం ఉన్న మహిళలు. 50 శాతం ఉన్న దళిత,గిరిజన, బహుజనులకు రాజ్యాధికారంలో చోటులేదు. ఇలాంటి దుర్భర పరిస్థితుల్లో ...తెలంగాణ రాజకీయ యవనికపై కొత్త పార్టీ ఆవిర్భావం అన్నది ఒక అవసరం. ఆవశ్యకత కూడా ఉంది. ప్రజల పక్షాన పోరాడాల్సిన పార్టీ ఒకటి ఇప్పుడు తక్షణా వసరంగా ఉంది. ఎందుకంటే రాజకీయ పార్టీలన్నీ తమ సొంత ఎజెండాతో పనిచేస్తున్నాయి. సొంత వ్యవహారాల కోసం పనిచేస్తున్నాయి. అన్నింటికి మించి అవినీతి, ఆశ్రిత పక్షపాతంలో కూరుకుపోయాయి. కేంద్రంలో అధికారం లో ఉన్న బిజెపి కూడా తెలంగాణకు చేసిందేమీ లేదు. డబుల్ ఇంజిన్ సర్కార్ అంటూ ఊదరగొట్టుడే తప్ప నిలబడి తెలంగాణ పురోగతికి చేసిందేమీ లేదు. నిత్యం విమర్శలు తప్ప మరో ఎజెండా దానికి లేదు. అందుకే గత ఏడాదిగా ప్రజల్లో తిరుగుతూ..వారి సమస్యలను వింటూ..సమస్యలపై పోరాడుతూ వస్తున్న కల్వకుంట్ల కవిత నూతన రాజకీయ పార్టీని ప్రకటించారు. 'తెలంగాణ రాష్ట్ర సేన'గా నామకరణం చేశారు. గతంలో ఓమారు పార్టీ పెడతామని ప్రకటించిన సమయంలో పార్టీ పేరు గురించి అడిగితే ..అప్రయత్నంగానే టిఆర్ఎస్ పేరు కూడా ఖాళీగా ఉందన్నారు. అయితే అంతా టిఆర్ఎస్ పేరును ఓన్ చేసుకుంటుందని భావించారు. కానీ తెలివిగా టిఆర్ఎస్‌నే ప్రకటించినా..తెలంగాణ రాష్ట్రసేనగా ప్రకటించి ఆశ్చర్య పరిచారు. ఇది ఓ రకంగా బిఆర్ఎస్ పార్టీకి షాక్ లాంటిదే. టిఆర్ఎస్ పార్టీని పునరుద్ధరించాలనుకున్న ఆ పార్టీకి ఇదో అశనిపాతం లాంటిదే .నిజానికి గత టిఆర్ఎస్‌లో ఉంటూ.. తెలంగాణ కోసం అనేక కష్టాలు పడి.. పిడికిలి బిగించి కొట్లాడామన్న కవిత మాటలు ముమ్మాటికీ నిజం. జాగృతి ద్వారా తెలంగాణ సాంస్కృతిక దీపాలను వెలిగించారు. తెలంగాణ ఉద్యమకారులకు తెలంగాణ జాగృతి వెలుగునిచ్చింది. తెలంగాణ సమాజానికి కాంతిరేఖగా మారింది. మరోసారి బతుకమ్మను ప్రపంచానికి పరిచయం చేసుకున్నామంటే అందులో కవితనే కనిపిస్తారు. నిజానికి తెలంగాణ తెచ్చుకుంటే దరిద్రం పోతుందన్న భావనలో ఉండి పోరాడిన వారంతా ఆగమయ్యారు. ఆ కలలు నిజం కాలేదు. బీఆర్ఎస్ రాష్ట్ర ప్రజల ఆర్తిని అర్థం చేసుకోలేకపోయింది. సామాజిక తెలంగాణ రథ చక్రం విరిగి ముక్కలైంది. కొత్త రాష్ట్రంలో జరగాల్సిన పనులు సరిగా జరగలేదు. తెలంగాణ వస్తే బానిస సంకెళ్లు పోతాయని భావించిన వారంతా భంగపడ్డారు. పోరాటంలో ముందున్న కోదండరామ్ లాంటి వారు బయటకు తోయబడ్డారు. ఆయనే మరో పార్టీ పెట్టాల్సి వచ్చింది. కానీ ప్రజల మద్దతుల లేకపోవడంతో ఆయన ఇప్పుడు ఉనికి కోసం పాకులాడుతున్నారు. కాంగ్రెస్ చేస్తున్న అక్రమాలను ప్రశ్నించే శక్తి కూడా లేకుండా పోయింది. తెచ్చుకున్న తెలంగాణలో రైతులకు బేడీలు పడ్డాయి.. లాఠీలు విరిగాయి. ఇసుక దందా వల్ల దళితులు




దెబ్బలు తిన్నారు. ఫోన్లు ఎక్కడ వింటున్నారోనని భయం గుప్పిట్లో బతికారు. వ్యక్తిగత స్వేచ్ఛ లేదు. దారుణమైన నిఘా నీడలో తెలంగాణ అంతా బిక్కుబిక్కుమంటూ బతికింది. ఇవన్నీ కళ్లముందు కదలాడుతున్నాయి. బిఆర్ఎస్ పోయి కాంగ్రెస్ వచ్చినా మార్పు రాలేదు. మార్పు తెచ్చామని, స్వేచ్ఛను ఇచ్చామని ప్రకటించుకున్నా..అది సాకారంకాలేదు. సామాజిక తెలంగాణ అన్నది నినాదంగా మారింది. తెలంగాణలోని 3.5 కోట్ల మందికి అమ్మగా పరిణతి చెందాలనుకుంటున్న కవిత కష్టపడితే..ఆ పేరు సంపాదించుకోవచ్చు. కేవలం నినాదాల కోసం కాకుండా ప్రజలను అక్కున చేర్చుకునే అమ్మగా మారితే ప్రజలు బ్రహ్మరథం పడతారు. తెలంగాణ ప్రజలు నమ్మితే ప్రాణం ఇస్తారు. ఉద్యమకారులు పోరాడితేనే కొత్త రాష్ట్రం వచ్చింది. అది గుర్తించి కవిత అడుగుల వేయాల్సి ఉంటుంది. మాటలు చెప్పడం వేరు, అందుకు అనుగునంగా అడుగుల వేయడం వేరు. రాజకీయాల్లో చిరస్థాయిగా నిలవాలంటే నిబద్దత ముఖ్యం. నిజాయితీ అవసరం. నిలబడే ధైర్యం కావాలి. ప్రజలను ఆకట్టుకునే ప్రసంగాలే కాదు..పనులు చేసే ధైర్యం కనిపించాలి. కవిత ప్రకటించిన ఐదు సూత్రాలను ఆచరణలో పెడితే అద్భుతాలు సాధించవచ్చు. అందుకు కావాల్సిందల్లా ప్రజల పక్షాన పోరాడడం. ఎన్నికలకు మరో రెండేళ్లు గడువు ఉంది. మహిళా రిజర్వేషన్లు కూడా వస్తున్నాయి. మహిళలను, బడుగు బలహీనవర్గాలను రాజ్యాధికారంలో భాగం చేసేలా ప్రణాళికలు రచిస్తే కవిత తప్పకుండా విజయం సాధిస్తారు. రాజకీయ పార్టీగా ముందు నిలబడతారు. అవినీతి లేకుండా సాగుతారన్న నమ్మకం కూడా ముఖ్యం. అందుకు వీరిందరినీ కలుపుకుని పోవడంతో పాటు, గుంటనక్కలను ఎదుర్కొనే చాణక్యం కూడా ముఖ్యం.

## ఎంతయినా ఒరిజినల్ ..ఒరిజినలే

- **కవిత పార్టీపై బిఆర్ఎస్ సెటైర్లు**
- **అసలు ఒరిజినలే లేదుగా అంటూ టిఆర్ఎస్ ప్రతిదాడి**

**హైదరాబాద్,ఏప్రిల్25:** కవిత పార్టీపై బీఆర్ఎస్ వ్యంగ్యంగా స్పందించింది. కవిత తన కొత్త పార్టీ పేరును టీఆర్ఎస్ (తెలంగాణ రాష్ట్ర సేన)గా ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ అంశంపై స్పందించిన బీఆర్ఎస్.. ఎంతైనా ఒరిజినల్ ఒరిజినలే అని సెటైర్ వేసింది. కవిత పార్టీ పేరును కాపీ కొట్టిందని అర్థం వచ్చేలా ట్వీట్ చేసింది. సెటైర్‌గా ఒరిజినల్, డూప్లికేట్ కోల్గేట్, బిస్లెరీ ఫొటోలు షేర్ చేసింది బీఆర్ఎస్. ఒరిజినల్ ఎప్పటికీ ఒరిజినలే అంటూ బీఆర్ఎస్ పోస్ట్ చేసింది. అయితే టిఆర్ఎస్ అన్న ఒరిజినల్ పార్టీ కూడా ఇప్పుడు తమ వద్ద లేదన్న ఇంగితం కూడా బిఆర్ఎస్ గుర్తించలేదు. ఒరిజినల్ ఉంటే డూప్లికేట్ గుర్తించవచ్చారు. ఒరిజినల్ లేకుండానే బిఆర్ఎస్ విమర్శలు చేస్తోందని కొత్తగా ఏర్పాటైన టిఆర్ఎస్ నేతలు అప్పుడే విమర్శలకు పదను పెట్టారు. అంతేగాదు ఆయన ఫామ్‌హౌజ్నుంచి రారు అని కూడా కెసిఆర్‌పై సెటైలర్లు గుప్పించారు.

## విజ్ఞానం, నాగరికత, కర్తవ్యం!

భారతీయ నాగరికతకు మాత్రమే ప్రత్యేకమైన అనేకానేక ప్రాచీన గ్రంథాలు... తాత్విక, వైదిక సంప్రదాయాలు, అసమానతలను ఎక్కడా ప్రస్ఫుటంగా పేర్కొనలేదు. మానవులంతా సామర్థ్యంలో సమానంగా పుడతారని అవి ఘోషించాయి. జన్మించిన ప్రతి వ్యక్తినీ, 'జన్మతో శూద్రుడు' అనే వర్ణిస్తాయి అవన్నీ. అభ్యాసం, నియమశీలత, ధర్మాచరణ, సత్యావగాహన ద్వారా మాత్రమే ఎవరైనా 'బ్రాహ్మణ స్థితి'ని సాధిస్తారు. పరమ సత్యాన్ని, జ్ఞానాన్ని, విశ్వ సూత్రాన్ని సూచిస్తుంది బ్రాహ్మణ్. వేదాలు, ఉపనిషత్తులు, ఇతర సంబంధిత గ్రంథాల ద్వారా జ్ఞానాన్ని అభ్యసించి, అధ్యయనం చేసి, సంరక్షించి, ప్రచారం చేసి, విజ్ఞానాన్ని ఆబాలగోపాలానికి పంచినవారిని 'బ్రాహ్మణులు' అని సమాజం గుర్తించింది. వారి కర్తవ్యాలలో అభ్యాసం, బోధన, యజ్ఞాలు, కర్మకాండలు నిర్వహించడం; సమాజానికి నైతిక మార్గదర్శకత్వం ఇవ్వడం; జ్ఞాన పరంపరను కొనసాగించడం ఉన్నాయి. 'స్వచ్ఛంద దారిద్ర్యం' అనే మహత్తర, మానవీయ సిద్ధాంతాన్ని త్రికరణశుద్ధిగా ఆచరించడం కూడా బ్రాహ్మణులకు ప్రధానం. వైదిక తాత్విక గ్రంథాలలో వివరించిన విధంగా, మహర్షులు ఆచరించినట్లుగా, బ్రాహ్మణ జీవనయానానికి నిస్వార్థం ప్రధాన లక్షణం. బ్రాహ్మణుడు తపస్సు, నియమశీలత, సరళమైన జీవితం గడుపుతాడు. ఇవన్నీ ఆచరించడానికి ప్రాచీన సమాజం మాదిరిగానే, ఆధునిక సమాజం తోడ్పాటు అత్యంత అవశ్యం. వారి విధానాలను గౌరవించాలి.మహర్షి అగస్త్యుడు అనేక సంవత్సరాల తపస్సుతో సంపాదించిన తన సంపూర్ణ తపోశక్తిని రాజ్యంలో కరువు నివారణ కోసం త్యాగం చేసిన బ్రాహ్మణుడు. తన కుమార్తె వివాహం కోసం నిధులను సమకూర్చుకోవడానికి భిక్షాటన చేశాడు. రాజు తనకు ఇస్తానన్న సంపదను వాగ్గేయకారుడు త్యాగరాజు సున్నితంగా తిరస్కరించాడు. సమాజానికి సేవచేసిన ఎందరో బ్రాహ్మణులు ప్రతిఫలాపేక్ష లేకుండా ఈ సిద్ధాంతాన్ని కఠినంగా ఆచరించారు. బ్రాహ్మణులు 'స్వచ్ఛంద దారిద్ర్యం' అనే ఆదర్శాన్ని యుగయుగాలుగా నిబద్ధతతో పాటిస్తూవచ్చారు.బ్రాహ్మణుల కృషి ఆధ్యాత్మిక, మేధో, సాంస్కృతిక, రాజకీయ రంగాలన్నింటినీ ఆవరించిన మాట వాస్తవమే. కానీ వారు ఎన్నడూ 'ఆక్రమించుకోలేదు.' పరిమిత ఆలోచనతో మాట్లాడేవారికి, బ్రాహ్మణులు కర్మకాండల నిర్వహణతో సహా, సంస్కరణ, అభివృద్ధి, సామాజిక పరిరక్షణకు ప్రేరకశక్తులుగా నిలుస్తూ వస్తున్న విషయం, మహోన్నత భారతీయ తాత్విక, సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడుతూ వస్తున్న విషయం అవగాహనలో లేదు. విదేశీ దండయాత్రలు, పాలన సాగినా, భారతదేశ నాగరిక స్వరూపం నిలదొక్కుకుంది. కీలక గ్రంథాలను, సంప్రదాయాలను, విలువలను కాపాడిన వారిలో గణనీయంగా బ్రాహ్మణులు కూడా ఉన్నారనేది వాస్తవం.బ్రాహ్మణుడు జ్ఞానాన్ని ఎప్పుడూ వ్యాపారంగా భావన చేసి అమ్మడు. బ్రాహ్మణుడికి బోధన వృత్తి కాదు, ఒక కర్తవ్యం. కర్మకాండల నిర్వహణ జ్ఞానశక్తి ప్రదర్శన కాదు, సమాజ ఆధ్యాత్మిక కొనసాగింపునకు, పునరుద్ధరణకు చేసే పవిత్ర కార్యం. చారిత్రకంగా బ్రాహ్మణులు సాధారణ జీవితం గడిపి, మేధోపరమైన ఆధ్యాత్మిక సాధనలకు అంకితమయ్యారు. అద్వైత వేదాంత సిద్ధాంతాన్ని ఏకీకృతం చేసిన భారతీయ బ్రాహ్మణ తత్వవేత్త, వేదాంతవేత్త ఆదిశంకరాచార్యుడు. సమతా దిశలో మహత్వపూర్ణమైన కార్యక్రమాలు నిర్వహించిన

## గుంటనక్కలు, తోడేళ్ల మధ్య కెసిఆర్ బందీ

**మన మనిషి కాదు...మర మనిషిగా మారిన కెసిఆర్**

**గుంటనక్కలు, తోడేళ్ల మధ్య బందీగా కెసిఆర్**

**బిఆర్ఎస్ తెలంగాణ ఆత్మను కోల్పోయింది**

**టిఆర్ఎస్ అధినేత్రి కవిత విమర్శలు**

**హైదరాబాద్,ఏప్రిల్25:** గుంట నక్కల తోడేళ్ళ మధ్యలో బందీ అయిన మనిషి కేసీఆర్ అని కల్వకుంట్ల కవిత అన్నారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా మునీరాబాద్‌లోని అద్వయ కన్వెన్షన్‌లో కవిత తన కొత్త పార్టీ పేరు 'తెలంగాణ రాష్ట్ర సేన'గా ప్రకటించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. తన జీవితంలో మర్చిపోలేని రోజుగా అభివర్ణించారు. 'నేను అమ్మవారి భక్తురాలిని. నాకు సింగరేణి చాలా ఇష్టం. మీకంటే ఆడబిడ్డలంటే మరింత ఇష్టం. రాష్ట్రంలో అంత ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. 20 ఏళ్లుగా తెలంగాణ జాగృతి ఎంతో కీలకంగా పనిచేసింది. బతుకమ్మ పాట వచ్చాక మన సంస్కృతికి ఊపిరి వచ్చింది. ఏమేమి కలలతో తెలంగాణ తెచ్చుకున్నామో ఆ కలలో నిజం కాలేదు. కేసీఆర్ పాలనలో ఆశించిన ఫలితాలు రాలేదు. బానిస సంకెళ్లు తెగుతాయనుకుంటే రైతులకు బేడీలు



ఉద్యమకారులకు కేసులు వచ్చాయి. ఆనాడు పాలించిన కుటుంబంలో నేను ఒకదాన్ని. నాడు జరిగిన తప్పులకు క్షమించమని కోరుతున్నా. తెలంగాణ ప్రజల కలల సాకారం కోసం తెలంగాణ రాష్ట్ర సేన ఆవిర్భావించింది. రేపటి నుంచి చూస్తారు మా పని ఎలా ఉంటుందో మా పోరాటం ఎలా ఉంటుందో.' అని కవిత అన్నారు. బీఆర్ఎస్ పార్టీ గురించి కవిత సంచలన వ్యాఖ్యల చేశారు. ఆ పార్టీ తెలంగాణ ఆత్మను కోల్పోయిందన్నారు. అమ్మతనంతో పాలన సాగిస్తే ప్రజల కష్టాలు తెలుస్తాయని.. అనేకమంది తెలంగాణ రాష్ట్ర వచ్చిందన్నారు. నీళ్ల కోసం ఒక లక్ష ఇరవై ఒక్క వేల కోట్లు ఖర్చు పెట్టిందని.. 14 వేల ఎకరాలకు మాత్రమే నీళ్లు ఇచ్చిందన్నారు. ఆనాటి కేసీఆర్ వేరు.. ఇప్పటి కేసీఆర్ వేరన్నారు. ఇప్పుడు కేసీఆర్ మారిన మనిషి.. మర మనిషి అన్నారు. 'ఆ సారు రారు.. గుంట నక్కల తోడేళ్ళ మధ్యలో బందీ అయిన మనిషి కేసీఆర్. కేసీఆర్ రాజకీయ పరిణితి కోల్పోయి మాట్లాడుతున్నారు. కేటీఆర్‌కు ఏమి తెలియదు కాబట్టి మాట్లాడరు అనుకుందాం. కానీ కేసీఆర్ ఎందుకు మాట్లాడట్లేదు. ఆనాడు టీఆర్ఎస్ కోసం, కేసీఆర్ కోసం కొట్లాడిన వాళ్లకు ఏమి దక్కింది? ఇది మన కేసీఆర్ కాదు.. నేను కాళేశ్వరంలో అవినీతి జరిగిందని చెప్పాను. నన్ను బయటకు పంపి.. పందికొక్కులను పక్కన పెట్టుకున్నారు. ఇప్పుడు మనమే ప్రతిపక్షం అవుతాం. రెండేళ్ల తర్వాత మనమే అధికార పక్షం అవుతాం' అని కవిత వ్యాఖ్యానించారు.

## రాష్ట్రంలో కర్కోటకుడి పాలన

**గురుకులాల్లో పిల్లలు చనిపోతున్న పట్టింపేదీ**

**సిఎం రేవంత్ పాలనపై కవిత విమర్శలు**

**హైదరాబాద్,ఏప్రిల్25:** ఇది ప్రారంభం మాత్రమే, ఇన్‌ఫ్రంట్ దేరీజ్ క్రొకడైల్ ఫెస్టివల్ అని కొతత్గా టీఆర్ఎస్ తెలంగాణ రాష్ట్ర సేనను ప్రకటించిన పార్టీ అధినేత్రి కల్వకుంట్ల కవిత అన్నారు. రాష్ట్రంలో ఒక కర్కోటకుడి పాలన నడుస్తోందని.. ఒక రాజకీయ నేతను అలా అనకూడదు.. కానీ, అనాల్సి వస్తుందన్నారు. గురుకులాల్లో పిల్లలు చనిపోతున్నా.. సీఎం మాట్లాడట్లేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై మండిపడ్డారు. అందుకే కర్కోటకుడని అంటున్నాం.. ఇప్పుడు మనమే ప్రధాన ప్రతిపక్షం, రెండేళ్ల తర్వాత మనదే అధికారమన్నారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా మునీరాబాద్‌లోని అద్వయ కన్వెన్షన్‌లో కొత్త పార్టీ పేరు ప్రకటించిన ఆమె రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. పాంచజన్యం పేరుతో ఐదు హామీలు ప్రకటించారు. ప్రభుత్వ స్కూళ్లను బలోపతేం చేస్తూనే ప్రైవేట్ స్కూళ్లలో కూడా ఫ్రీగా విద్య అందిస్తాం.. ఏ రోగమైనా రానీ, ఏ ఆస్పత్రైనా సరే ఉచితంగా అందిస్తాం.. వ్యవసాయం: రైతే రాజు అన్న నినాదాన్ని నిజం చేస్తాం.. ఉపాధి: రూ.2 లక్షల-రూ.20 కోట్ల



వరకు యువతకు రుణాలు..ప్రభుత్వం దా÷-వారానే అందిస్తాం. మొదటి ఏడాదిలోనే సింగిల్ నోటిఫికేషన్‌లో 4 లక్షల ఉద్యోగాలు నియమిస్తాం. ఉద్యమకారుల కు లక్ష సూపర్ న్యూమరీ ఉద్యోగాలు ఇస్తాం.. . సామాజిక న్యాయం సాధించాల్సిందే' అని ప్రకటించారు.అనంతరం బీఆర్ఎస్, కేసీఆర్ గురించి కవిత మాట్లాడారు. 'మన కేసీఆర్ అయ్యుంటే పాలమూరు ప్రాజెక్టును కట్టించేవారు. మారిన కేసీఆర్ పంజాబ్ వెళ్లారు. జాతీయ పార్టీ పెడతానని చెప్పారు. సింగరేణిలో గనిలో కార్మికుడు చనిపోతే చూసొచ్చే వ్యక్తి. కేసీఆర్ రాజకీయ పరిణితి కోల్పోయారు. కేటీఆర్ మాట్లాడారంటే అనుకోవచ్చు. ఆయనకు రాజకీయం తెలియదు. ఒక కర్కోటకుడి పాలన నడుస్తోంది. ఇళ్లను కూల్చుతుంటే ఆదుకోవాల్సిన అమ్మలాంటి కేసీఆర్ ఎక్కడున్నారు..? మారుతారేమో నని చూశా.. కానీ, నన్నే సస్పెండ్ చేశారు. ఉద్యమకారులను పార్టీ నుంచి బయటకు పంపిన రోజే తాను మాట్లాడాల్సింది. కానీ, మాట్లాడలేదు.. ఇవాళ నాకు అదే జరిగింది. ఉద్యమంలో కొట్టినవారినే తీసుకొచ్చి పట్టం కట్టారు. వాళ్ల అనుచరులు మనవాళ్లను అణగతొక్కారు. ఉద్యమకారులను నామినేటెడ్ పోస్టులు ఇచ్చినా సరిపోయేది. కండువా వేసుకొని అప్పుడు పిచ్చోల్లలాగా తిరిగాం. ఆ పార్టీలో అమ్మతనం పోయింది, మమకారం పోయింది. అందుకే కేసీఆర్ మన కేసీఆర్ కాదు. మరబొమ్మ అయ్యారు అని కవిత వ్యాఖ్యానించారు.

Edited,Printed,Published and Owend by CHITLA DIVYA ,Printed at POTHUGANTI RACHANA , G2, TSRINIVAS, ROAD NO : 4 , RANGAREDDY , Hyderabad- 500035 . Published at H.NO : 177/P , PLOT NO : 402 ANJAMMA RESIDENCY , MANIKONDA , Hyderabad - 500089, Telangana. Editor : CHITLA VIJAYKUMAR REDDY , RNI : TGTEL/26/A0153 e-mail : bhavishyatprajapalana@gmail.com , Cell : 81061 86888

# ఆర్టీసీ కార్మికుల సమ్మెకు మద్దతు ఇచ్చిన ఇల్లందు బిఆర్ఎస్ నాయకులను కలిసి కృతజ్ఞతలు తెలిపిన ఆర్టీసీ కార్మికులు



**ఇల్లందు న్యూస్:-** ఆర్టీసీ కార్మికుల సమ్మెకు మద్దతు ఇచ్చి భరోసా కల్పించిన ఇల్లెందు బిఆర్ఎస్ నాయకులను కలిసి ఆర్టీసీ కార్మికులు శనివారం తెలిపారు.
ఆర్ టి సి కార్మికుల డిమాండ్స్ చాలావరకు రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించినందున శనివారం ఉదయం నుండి ఆర్టీసీ కార్మికులు సమ్మె విరమించి డ్యూటీలో పాల్గొన్న సందర్భంగా వారి సమ్మెకు మద్దతు ప్రకటించిన బి .ఆర్.ఎస్ పార్టీ వ్యవస్థాపక సభ్యులు ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దిండిగాల రాజేందర్ కార్యాలయమునకు ఆర్టీసీ జేఏసీ నాయకులు విచ్చేసి మిఠాయి తినిపించి బిఆర్ఎస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేయచేశారు.ఈ సందర్భంగా జేఏసీ నాయకులకు వారి సమ్మె విజయవంతమై నందుకు టిఆర్ఎస్ నాయకులు శుభాకాంక్షలు తెలియజేయచేశారు.ఈకార్యక్రమంలో జేఏసీ నాయకులు వి.నాగరాజు ,పి.కృష్ణయ్య , ఎస్డిఎస్ అలీ, బి హనుమ , పి. లక్ష్మణరావు , టి. శ్రీధర్ మరియు బి ఎన్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## లేబర్ కోడ్స్ రద్దుకై 140వ మేడేను జయప్రదం చేయండి




**ఇల్లందు న్యూస్ :-**కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ రద్దుకై పోరాటాన్ని ఉధృతం చేయాలని, 140వ మేడే ను జయప్రదం చేయాలని కోరుతూ ఐఎఫ్టియు జాతీయ కమిటీ ముద్రించిన వాల్పోస్టర్లను శనివారం ఇల్లెందు మండల పరిధిలోని రొంపేడు, చెక్పోస్టు,పోలారం, పోచారం,బోయి తండా,మాణిక్యారం, మసివాగు, ముత్తారపుకట్ట,మిట్టపల్లి గ్రామాల్లో గ్రామపంచాయతీ, హమాలి,భవనిర్మాణ కార్మికుల వద్ద ఆవిష్కరించి,కరపత్రాల ద్వారా విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.
కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు కొక్కు సారంగపాణి,రాష్ట్ర నాయకులు తోడేటి నాగేశ్వరరావు, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు తొగర సామెల్, హమాలి యూనియన్ జిల్లా అధ్యక్షులు పందిర్లపల్లి వీరన్న పాల్గొని మాట్లాడుతూ 8 గంటల పనిదినం,కనీసవేతనం 30 వేలు,పని ప్రదేశాలలో భద్రత,అసంఘటితరంగ కార్మికులకు సామాజిక ఉద్యోగ భద్రత కొరకు పోరాడాలని పిలుపునిచ్చారు.
లేబర్ కోడ్స్ రద్దుకై 140వ మేడే ను అన్ని రంగాల కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో పందిర్లపల్లి శ్రీను,బానోత్ భీముడు,అజ్మీర శ్రీను,పుల్యాల అప్పయ్య,మంజా,భూక్య చిన్న,సుమన్,పరమేష్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ సమ్మె పోరుతో విజయం సాధించిన కార్మిక వర్గానికి విప్లవ జేజేలు

**- టి యు సి ఐ జిల్లా కార్యదర్శి యాకూబ్ షావలి**



**ఇల్లందు న్యూస్:-** ఆర్టీసీ సమ్మె కోరుతూ విజయం సాధించిన కార్మిక వర్గానికి విప్లవ జేజేలను టియుసిఐ జిల్లా కార్యదర్శి యాకూబ్ షావలి తెలిపారు. శనివారం
ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టియుసిఐ) జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి విలేకరులకు పంపిన ఓప్రకటనలో వారు మాట్లాడుతూ ఆర్టీసీలో మూడు రోజులపాటు సమ్మె చేసి విజయం సాధించిన ఆర్టిసి కార్మిక వర్గానికి విప్లవ జేజేలు తెలియజేశారు.ఇదే విజయమని సంబరాల్లో మునుగొద్దనీభవిష్యత్తు ఉద్యమాన్ని మరింత జాగ్రత్తగా నడపాల్సిన కర్తవ్యాన్ని చేపట్టాలని వారు ఆర్టీసీ కార్మికులకు విజ్ఞప్తి చేశారు. ఆర్టీసీ సమ్మెలో చనిపోయిన కోలా శంకర్ గౌడ్ కుటుంబానికి కోటి రూపాయల నష్టపరిహారాన్ని ప్రభుత్వం చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లనే కార్మికులు సమ్మెలోకి వెళ్లాల్సి వచ్చిందని వారు గుర్తు చేశారు.నామమాత్రంగా నష్టపరిహారాన్ని ప్రకటించి రాష్ట్ర ప్రభుత్వం చేతులు దులుపుకున్నదని మండిపడ్డారు. వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

## భోజనం తర్వాత చేయకూడని పనులు ఇవే



ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా, బలంగా ఉండాలనే ఉద్దేశంతో ఆరోగ్యకరమైన ఆహారం తీసుకుంటారు. సమయానికి భోజనం చేస్తారు. అయితే మీరు ఎంత ఆరోగ్యకరమైన ఆహారం తీసుకున్నా, భోజనం చేసిన వెంటనే చేసే కొన్ని చిన్న తప్పులు మీ ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపవచ్చు.భోజనం తర్వాత చేసే అలవాట్లు జీర్ణవ్యవస్థపై నేరుగా ప్రభావం చూపుతాయి. వీటిని నిర్లక్ష్యం చేస్తే క్రమంగా జీర్ణ సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. కాబట్టి భోజనం తర్వాత చేయకూడని కొన్ని తప్పులు ఏమిటో తెలుసుకుందాం..తిన్న వెంటనే నిద్రపోవడం:భోజనం చేసిన వెంటనే నిద్రపోవడం వల్ల ఆహారం రిగా జీర్ణం కాదు. దీని వల్ల గ్యాస్, ఎసిడిటీ, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు రావచ్చు. కాబట్టి కనీసం 30 నిమిషాల తర్వాతే నిద్రపోవడం మంచిది.టీ లేదా కాఫీ తాగడం:భోజనం వెంటనే టీ లేదా కాఫీ తాగడం వల్ల శరీరంలో ఇనుము శోషణ తగ్గుతుంది. దీని వల్ల రక్తహీనత వచ్చే అవకాశం ఉంటుంది. కాబట్టి భోజనం తర్వాత కనీసం 45 నిమిషాల తర్వాత మాత్రమే టీ లేదా కాఫీ తాగాలి.ఎక్కువగా నీరు తాగడం:భోజనం చేసిన వెంటనే ఎక్కువ నీరు తాగడం జీర్ణరసాలను దెబ్బతీస్తుంది. దీనివల్ల జీర్ణక్రియ నెమ్మదిస్తుంది. అందుకే భోజనం సమయంలో కొద్దిగా నీరు తాగినా సరే, వెంటనే ఎక్కువగా నీరు తాగకూడదు.తిన్న వెంటనే స్నానం చేయడం:భోజనం చేసిన వెంటనే స్నానం చేస్తే రక్త ప్రసరణ కడుపు నుంచి చర్మానికి మళ్లుతుంది. దీని వల్ల జీర్ణక్రియ మందగిస్తుంది. కాబట్టి కనీసం ఒక గంట తర్వాతే స్నానం చేయడం మంచిది. ఈ చిన్న జాగ్రత్తలు పాటిస్తే జీర్ణవ్యవస్థ ఆరోగ్యంగా ఉండి, శరీరం కూడా ఫిట్‌గా ఉంటుంది.

# సంస్థా గత నిర్మాణంపై కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు దృష్టి సారించాలి పులి సైదులు



**ఇల్లందు న్యూస్ :-**మన కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలలోనికి బలంగా తిసుకువెళ్ళాలని ఇదే సమయంలో కాంగ్రెస్ పార్టీ క్షేత్రస్థాయి నుంచి పార్టీ బలోపేతానికి కాంగ్రెస్ ముఖ్య నాయకులు క్రియాశీలక కార్యకర్తలు దృష్టి సారించాలని ఇల్లందు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పులి సైదులు పేర్కొన్నారు. ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య ఆదేశాల మేరకు శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం మండల అధ్యక్షులు పులి సైదులు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పులి సైదులు మాట్లాడుతూ మన ప్రజా ప్రభుత్వం పట్ల ఆకర్షితులైన వారిని మన పార్టీలోనికి ఆహ్వానించి సముచిత స్థానం కల్పిధ్ధామన్నారు. పార్టీ సంస్థాగత నిర్మాణంపై చర్చించి,ప్రజా ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలలోనికి బలంగా తీసుకువెళ్లాలని అప్పుడే కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజలు ఆకర్షితులు అవుతారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ గత ప్రభుత్వాల కంటే ప్రజలకు మహిళలకు మిన్నగా అనేక రకాల సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన విషయాల గురించి ప్రతి నాయకుడు ప్రతి కార్యకర్త ప్రజలలోకి బలంగా




తీసుకెళ్లాలని తీర్మానించడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ

మరో 10 కాలాలపాటు రాష్ట్రంలో అధికారంలో ఉండాలంటే కాంగ్రెస్ పార్టీ ప్రతి నాయకుడు ప్రతి క్రియాశీలక కార్యకర్త సైనికుడు మాదిరిగా కాంగ్రెస్ పార్టీకి అండగా ఉంటూ ప్రభుత్వం అందించే ప్రతి పథకాన్ని ప్రజలకు చేరవేయాలని ఆయన తెలిపారు. గ్రామస్థాయి నుండి మండల స్థాయి గ్రామపంచాయతీ వారిగా ముఖ్య నాయకులంతా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పట్ల ఇందిరమ్మ రాజ్యం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరంగా చెప్పాలని అప్పుడే పార్టీ గ్రామస్థాయి నుండి బలోపేతం అవుతుందన్నారు. మండలంలోని 29 గ్రామ పంచాయతీ నుండి హాజరైన ఈ సమావేశంలో మాజీ వైస్ ఎంపీపీ మండల రాంమహేష్,మాజీ ఎంపీపీ మోకాళ్ళ వెంకటమ్మ,మాజీ సొసైటి ఛైర్మన్ మెట్ల క్రిష్ణ, మాజీ సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ జనగం కోటేశ్వరరావు,
ఇల్లందు బి బ్లాక్ అధ్యక్షులు సాౖమాట్, నాయకులు తాటి భిక్షం మూతి కృష్ణ కిన్నెర నరసయ్య,అరెం కిరణ్,ఎట్టి హరికృష్ణ,పూనెం సురేందర్, పలు గ్రామాల సర్పంచులు, ముఖ్య నేతలు తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో వికారంగా అనిపిస్తే ఏమి చేయాలో తెలుసా

వేసవిలో డీహైడ్రేషన్ సాధారణ సమస్య. అంతేకాకుండా, చాలా మందికి వికారం, వాంతులు, నీరసం వంటి సమస్యలు ఎదురవుతాయి. వాంతులు తరచుగా అయితే శరీరం నుంచి నీటితో పాటు సోడియం, పొటాషియం వంటి ముఖ్యమైన ఎలక్ట్రోలైట్లు కూడా తగ్గిపోతాయి. దీని వల్ల నీరసం, తల తిరగడం, నోరు ఎండిపోవడం, మూత్రం తగ్గడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఫుడ్ పాయిజనింగ్, కలుషిత నీరు లేదా వడదెబ్బ వల్ల కూడా వాంతులు పెరగవచ్చు. అయితే, ఇలాంటి సమయంలో ఏమి చేయాలి, ఏమి చేయకూడదో మీకు తెలుసా?వికారంగా అనిపిస్తే ఏమి చేయాలి?నిపుణుల ప్రకారం, ముందుగా శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచడం చాలా అవసరం. ఒకేసారి ఎక్కువ నీరు తాగడం కంటే, కొద్దికొద్దిగా నీరు తాగడం



మంచిది. కొబ్బరి నీరు లేదా ఓఆర్ఎస్ తీసుకోవడం వల్ల శరీరానికి అవసరమైన లవణాలు తిరిగి అందుతాయి. గంజి, అరటిపండు వంటి తేలికపాటి ఆహారం తీసుకోవడం మంచిది.ఏం చేయకూడదు?ఒకేసారి ఎక్కువగా నీరు తాగకూడదు.మసాలా, వేయించిన ఆహారాలకు దూరంగా ఉండాలి.ఎండలో ఎక్కువసేపు ఉండకూడదు.
విశ్రాంతి కూడా అవసరంశరీరానికి సరైన విశ్రాంతి ఇవ్వడం చాలా ముఖ్యం. ఎండకు దూరంగా చల్లని ప్రదేశంలో ఉండాలి. వాంతులు ఆగకపోతే, ఎక్కువ నీరసం, తల తిరగడం లేదా జ్వరం ఉంటే వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. సరైన జాగ్రత్తలు తీసుకుంటే వేసవిలో వచ్చే వాంతులు, వికారం సమస్యలను సులభంగా నియంత్రించవచ్చు.

## ఇవి రెండు రెబ్బలు తింటే రక్తపోటు, కొలెస్ట్రాల్ కు చెక్.. గుండె సేఫ్..



వెల్లుల్లి. వంటకే కాదు... ఆరోగ్యానికి మేలు చేసేది. వెల్లుల్లిలో అల్లిసిన్ అనే క్రియాశీలక పదార్థం ఉంటుంది. వెల్లుల్లిని తీసుకోవడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. లిపిడ్ ప్రొఫైల్స్, గ్లైసెమిక్ ఇండెక్స్, రక్తపోటు, ఆక్సీకరణ ఒత్తిడి వంటి వాటిని తగ్గించి గుండె ఆరోగ్యాన్ని కాపాడ డంలో వెల్లుల్లి ఎంతో దోహదపడుతుంది. రక్తపోటును.. కొలెస్ట్రాల్ నియంత్రణకు సహకరిస్తుంది. అదే విధంగా గుండె నాళాల్లో రక్త ప్రసరణ సులభంగా జరిగేలా చూస్తుంది. దీంతో, గుండె ఆరోగ్యాని కి వెల్లుల్లి ప్రయోజనకరంగా ఉంటుంది. వెల్లుల్లి ఉపయోగాల పై నిపుణులు స్పష్టత ఇస్తున్నారు.
వెల్లుల్లిలో ఉండే అల్లిసిన్ నైట్రిక్ ఆక్సైడ్ ఉత్పత్తిని పెంచుతుంది. దీంతో రక్తనాళాలు వ్యాకోచం చెందుతాయి. తద్వారా రక్తపోటు తగ్గుతుంది. గుండెపై ఒత్తిడి తగ్గుతుంది. గుండె మొత్తం పనితీరును మెరుగుపరచడంలో వెల్లుల్లి మనకు సహాయపడ ుతుంది. చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించి మంచి కొలెస్ట్రాల్ ను పెంచడంలో వెల్లుల్లి మనకు ఎంతో ఉపయోగపడుతుంది. చెడు కొలెస్ట్రాల్ వల్ల ధమనుల్లో అడ్డంకులు ఏర్పడతాయి. వెల్లుల్లిని తీసుకోవడం వల్ల చెడు కొలెస్ట్రాల్ తగ్గి గుండె పనితీరు మెరుగుపడడంతో పాటు గుండె కండరాలు బలంగా తయారవుతాయి. రాత్రి పడుకునే ముందు వెల్లుల్లి తీసుకోవడం వల్ల మీ రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. వెల్లుల్లిలో అల్లిసిన్ అనే శక్తివంతమైన సమ్మేళనం ఉంటుంది. ఇది యాంటీ బాక్టీరియల్, యాంటీ వైరల్, యాంటీ ఫంగల్ గుణాలను కలిగి ఉంటుంది.రాత్రి పూట వెల్లుల్లి తీసుకోవడం రక్తపోటు (బీపీ) ను నియంత్రించడంలో సహాయపడుతుంది. రక్తనాళాలను రిలాక్స్ చేసి, రక్త ప్రసరణ మెరుగుపరుస్తుంది. ఇది చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించి, మంచి కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచడంలో కూడా తోడ్పడుతుంది. రాత్రి సమయంలో గుండెపై ఒత్తిడి తక్కువగా ఉండే సమయంలో వెల్లుల్లి ప్రభావం చూపి, గుండె ఆరోగ్యానికి రక్షణ కవచంలా పనిచేస్తుంది. రక్తనాళాల ఆరోగ్యాన్ని మెరుగుపరిచి రక్తప్రసరణ సాఫీగా సాగేలా చేయడంలో కూడా వెల్లుల్లి మనకు సహాయపడుతుంది. ఇలా అనేక రకాలుగా వెల్లుల్లి మనకు సహాయపడుతుంది. దీనిని ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడడంతో పాటు శరీర ఆరోగ్యానికి కూడా మేలు కలుగుతుంది. వెల్లుల్లిని ఆహారంలో భాగంగా తీసుకుంటూ చక్కని జీవన శైలిని పాటిస్తూ పోషకాలు కలిగిన ఆహారాలను తీసుకోవడం వల్ల గుండె జబ్బులు వచ్చే అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయి.

# కోడిగుడ్లు ఉడకబెట్టిన నీటితో ఎన్ని బెనిఫిట్స్ ఉన్నాయో తెలుసా..

గుడ్లు ఉడకబెట్టిన తర్వాత మిగిలే నీటిని చాలా మంది పనికిరాదని భావించి పారబోస్తారు. కానీ నిజానికి అది పోషకాలతో నిండిన సహజ వనరు. గుడ్డు పెంకుల్లో ఉండే అధిక కాల్షియం, మాగ్నీషియం, పొటాషియం వంటి ఖనిజాలు ఉడికించే సమయంలో కొంతవరకు నీటిలోకి చేరుతాయి. ఈ నీటిని సరైన విధంగా ఉపయోగిస్తే మొక్కల నుంచి మన ఆరోగ్యం వరకు ఎన్నో ప్రయోజనాలు పొందవచ్చు.గుడ్లు ఉడికించిన నీరు మొక్కలకు ఒక అద్భుతమైన సహజ ఎరువుగా పనిచేస్తుంది. ఇందులోని కాల్షియం నేల పోషక విలువను పెంచి, మొక్కల వేర్లను బలపరుస్తుంది. ముఖ్యంగా టమోటా, మిర్చి, గులాబీ వంటి మొక్కలకు ఇది ఎంతో ఉపయోగకరం. అయితే నీటిని పూర్తిగా చల్లార్చి మాత్రమే మొక్కలకు పోయాలి. ఈ నీటిలోని ఖనిజాలు జుట్టుకు సహజ మెరుపును ఇస్తాయి. షాంపూ తర్వాత చివరగా ఈ నీటితో కడిగితే జుట్టు మృదువుగా



మారుతుంది. కొంతమంది వద్ద చుండ్రు తగ్గడంలో కూడా ఇది సహాయపడుతుందని అనుభవం చెబుతోంది.
వంటల్లో వినియోగం..గుడ్లను ముందుగా బాగా శుభ్రం చేసి ఉడికిస్తే, ఆ నీటిని వంటల్లో వాడుకోవచ్చు. సూప్‌లు, పప్పులు, కూరలు ఇవన్నింటిలో ఉపయోగిస్తే అదనపు ఖనిజాలు శరీరానికి అందుతాయి. కాల్షియం లోపం ఉన్నవారికి ఇది చిన్న సహజ సప్లిమెంట్‌లా పనిచేస్తుంది.ఇంటి పనుల్లో ఉపయోగం ..పాతకాలంలో ఈ నీటిని పాత్రలు శుభ్రం చేయడానికి కూడా వాడేవారు. ఇందులోని ఖనిజాలు జిడ్డు తొలగించడంలో కొంతవరకు సహాయపడతాయి. ముఖ్యంగా స్టీల్ పాత్రలకు తేలికపాటి మెరుపు ఇస్తుంది.గార్డెనింగ్ చేసే వారికి ఇది బాగా ఉపయోగపడుతుంది. గుడ్లు ఉడికించిన నీటిని కంపోస్ట్‌లో కలిపితే మట్టి పోషకాలు పెరిగి, పంట దిగుబడి మెరుగుపడుతుంది.పెంపుడు జంతువులకు..
చల్లారిన ఈ నీటిని కొద్దిగా పెంపుడు జంతువులకు (కుక్కలు, పిల్లులు) ఇవ్వవచ్చు. అయితే ఉప్పు లేదా ఇతర పదార్థాలు కలిపి ఉడికించిన నీటిని మాత్రం ఇవ్వకూడదు.

ఆదివారం , ఏప్రిల్ 26 , 2026
భవిష్యత్ ప్రజాపాలన
తెలుగు దినపత్రిక



# 36 బంతుల్లో సెంచరీ బాదిన వైభవ్ సూర్యవంశీ



క్రికెట్ చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో ఒక 15 ఏళ్ల బాలుడు విధ్వంసం సృష్టించాడు. జైపూర్ వేదికగా సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ కేవలం 36 బంతుల్లోనే శతకం పూర్తి చేసి ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచాడు. ఈ అద్భుత ఇన్నింగ్స్‌తో ఐపీఎల్ చరిత్రలో అత్యంత వేగవంతమైన సెంచరీ రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు.సవాయ్ మాన్‌సింగ్ స్టేడియంలో జరిగిన ఈ పోరులో వైభవ్ బ్యాటింగ్ చూస్తుంటే మైదానంలో పరుగుల వరద పారిందని చెప్పవచ్చు. టాస్ గెలిచిన హైదరాబాద్ బౌలింగ్ ఎంచుకోగా, బ్యాటింగ్‌కు దిగిన రాజస్థాన్ ఓపెనర్ వైభవ్ మొదటి బంతి నుంచే బౌలర్లపై విరుచుకుపడ్డాడు. కేవలం 36 బంతుల్లోనే 100 పరుగులు పూర్తి చేసిన ఇతని ఇన్నింగ్స్‌లో 12 భారీ సిక్సర్లు, 5 ఫోర్లు ఉండటం విశేషం. అంటే దాదాపు 92 పరుగులు కేవలం బౌండరీల రూపంలోనే రావడం గమనార్హం.అంతర్జాతీయ స్థాయిలో ఎంతో అనుభవం ఉన్న సన్‌రైజర్స్ బౌలర్లను ఈ చిన్న కుర్రాడు గల్లీ క్రికెట్ రేంజ్‌లో ఆడుకున్నాడు. వేగంగా వస్తున్న బంతులను అలవోకగా స్టాండ్స్‌లోకి పంపిస్తూ స్టేడియంలోని అభిమానులను ఉర్రూతలూగించాడు. పవర్‌ప్లే ముగిసే సమయానికే రాజస్థాన్ స్కోరును ఆకాశానికి తీసుకెళ్లిన వైభవ్, ప్రతి బౌలర్‌ను లక్ష్యంగా చేసుకుని విరుచుకుపడ్డాడు. అతనిలోని ఆత్మవిశ్వాసం, బంతిని బాదే తీరు చూస్తుంటే భవిష్యత్తు భారత క్రికెట్‌కు ఒక ధ్రువతార దొరికిందని విశ్లేషకులు భావిస్తున్నారు. గతంలో ఐపీఎల్‌లో అత్యంత వేగవంతమైన సెంచరీ రికార్డు క్రిస్ గేల్ (30 బంతులు) పేరిట ఉండగా, టీనేజ్ వయసులో ఇంత తక్కువ బంతుల్లో శతకం బాదిన ఘనత మాత్రం వైభవ్‌కే దక్కుతుంది. ఈ అద్భుత ప్రదర్శనతో వైభవ్ సూర్యవంశీ రాత్రికి రాత్రే గ్లోబల్ స్టార్‌గా మారిపోయాడు. 15 ఏళ్ల వయసులో ఒత్తిడిని అధిగమించి, ఇంతటి భారీ ఇన్నింగ్స్ ఆడటం క్రికెట్ పండితులను సైతం ఆశ్చర్యానికి గురిచేస్తోంది.వైభవ్ ఇన్నింగ్స్ ధాటికి సన్‌రైజర్స్ హైదరాబాద్ బౌలింగ్ లైనప్ పూర్తిగా చెల్లాచెదురైపోయింది. స్టేడియం నలుమూలలా సిక్సర్ల వర్షం కురిపించిన ఈ యువ ఆటగాడు, రాజస్థాన్ రాయల్స్ జట్టుకు భారీ స్కోరును అందించాడు. ఈ సీజన్‌లోనే కాకుండా ఐపీఎల్ చరిత్రలోనే ఇది అత్యుత్తమ ఇన్నింగ్స్‌లలో ఒకటిగా నిలిచిపోవడం ఖాయం. భవిష్యత్తులో ఈ వండర్ కిడ్ మరెన్ని అద్భుతాలు చేస్తాడో వేచి చూడాలి.



# సృష్టించిన కేఎల్ రాహుల్..

ఐపీఎల్ చరిత్రలో అరుదైన రికార్డు నమోదైంది. టీమిండియా స్టార్ బ్యాటర్ కేఎల్ రాహుల్ ఐపీఎల్ టోర్నీలో 150 పరుగులు సాధించిన మొట్టమొదటి భారతీయ క్రికెటర్‌గా సరికొత్త చరిత్ర సృష్టించాడు. ఇప్పటివరకు ఈ మెగా టోర్నీలో ఒక ఇన్నింగ్స్‌లో 150కి పైగా పరుగులు సాధించిన ఘనత కేవలం వెస్టిండీస్ దిగ్గజం క్రిస్ గేల్, న్యూజిలాండ్ మాజీ కెప్టెన్ బ్రెండన్ మెకల్లమ్ పేరిట మాత్రమే ఉండేది. ఇప్పుడు ఆ ఎలైట్ జాబితాలో కేఎల్ రాహుల్ చేరాడు. తన అద్భుతమైన ఇన్నింగ్స్‌తో మైదానంలో సిక్సర్లు, ఫోర్ల వర్షం కురిపించి అభిమానులను ఉర్రూతలూగించాడు. పదునైన బౌలింగ్‌ను సైతం ధీటుగా ఎదుర్కొంటూ ఏ దశలోనూ తగ్గకుండా స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. స్వదేశీ ఆటగాళ్లలో ఇప్పటివరకు ఉన్న అత్యధిక వ్యక్తిగత స్కోరు రికార్డులన్నింటినీ చెరిపేస్తూ భారత క్రికెట్ అభిమానులకు మరపురాని ఆనందాన్ని పంచాడు. ఎంతో కాలంగా ఊరిస్తున్న ఈ భారీ స్కోరును అందుకున్న తొలి భారతీయుడిగా రాహుల్ పేరు సువర్ణాక్షరాలతో లిఖించబడింది. ఐపీఎల్ ప్రారంభమైనప్పటి నుంచి దేశవాళీ బ్యాటర్లు ఎవరికీ సాధ్యంకాని అరుదైన ఫీట్‌ను సాధించి అంతర్జాతీయ క్రికెట్‌లో తనదైన ముద్ర వేశాడు. గత రికార్డులను ఒకసారి నిశితంగా పరిశీలిస్తే, 2013 ఐపీఎల్ సీజన్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తరపున బరిలోకి దిగిన క్రిస్ గేల్ అజేయంగా 175 పరుగులు చేసి అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. అలాగే 2008 ప్రారంభ సీజన్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ బ్యాటర్ బ్రెండన్ మెకల్లమ్ ఆర్సీబీపై 158 పరుగులు సాధించాడు.

# భారీ టార్గెట్‌ను చేజ్ చేసిన పంజాబ్

**ప్రియాన్ష్ ఆర్య, ప్రభుసిమ్రన్ మెరుపు ఆరంభం**

**కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ సమయోచిత బ్యాటింగ్**



టార్గెట్ 265.. టోర్నీలోనే బెస్ట్ బౌలింగ్ సైడ్ అని పేరు తెచ్చుకన్న ఢిల్లీ.. ఎంత బ్యాటింగ్ లైనప్ ఉన్నా, ఇంత భారీ టార్గెట్ అంటే ప్రెజర్‌లో కష్టమే అనుకున్నారు. కానీ 265 కాదు కదా.. 300 టార్గెట్ కూడా ఈజీగా ఛేజింగ్ చేసేలా ఉన్నారు పంజాబ్ కింగ్స్. ఢిల్లీ నిర్దేశించిన భారీ లక్ష్యాన్ని మరో 7 బంతులు మిగిలి ఉండగానే కొట్టి పడేశారు. ఓపెనర్లు ప్రియాన్ష్ ఆర్య, ప్రభుసిమ్రన్ ప్రారంభించిన మెరుపు ఆరంభాన్ని అందిస్తే.. సర్పంచ్ సాబ్ దిమ్మతిరిగే ఫినిషింగ్ ఇచ్చాడు. ప్రభుసిమ్రన్ సింగ్ అయితే ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. కేవలం 29 బంతుల్లో 76 (9 ఫోర్లు, 5 సిక్సులు) పరుగులు సాధించాడు. ప్రియాన్ష్ సైతం కేవలం 17 బంతుల్లో 43 (2 ఫోర్లు, 5 సిక్సులు) బాదాడు. వీరిద్దరు ఔటైన తర్వాత వచ్చిన కెప్టెన్ శ్రేయస్ అయ్యర్.. 36 బంతుల్లో 71 (3 ఫోర్లు, 7 సిక్సులు) పరుగులు బాది.. జట్టుకు విజయాన్ని అందించాడు. ఇక ఢిల్లీ బౌలర్లలో కుల్దీప్ 2 వికెట్లు పడగొట్టగా.. విప్రాజ్, అక్షర్ చెరో వికెట్ తీసుకున్నారు. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఢిల్లీ.. నిర్ణీత 20 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి 264 పరుగులు సాధించింది. కేఎల్ రాహుల్, నితీష్ రాణా ఆకాశమే హద్దుగా చెలరేగిపోయారు. కేఎల్ రాహుల్ కేవలం 67 బంతుల్లో 152 (16 ఫోర్లు, 9 ఫోర్లు) పరుగులు బాదగా.. నితీష్ రాణా 44 బంతుల్లో 91 (11 ఫోర్లు, 4 సిక్సులు) పరుగులు సాధించాడు. ఆరంభంలో పథుమ్ నిస్సంక (11) తక్కువ పరుగులకే ఔటయ్యాడు. ఐతే, వన్‌డౌన్‌లో వచ్చిన నితీష్ రాణాతో కలిసి కేఎల్ రాహుల్ స్కోర్ బోర్డును పరుగులు పెట్టించాడు. వీరిద్దరు కలిసి రెండో వికెట్‌కు ఏకంగా 220 పరుగులు జతచేశారు. 19వ ఓవర్‌లో నితీష్ ఔటయ్యాడు. ఇక పంజాబ్ బౌలర్లలో అర్ష్‌దీప్, బార్ట్‌లెట్ చోరో వికెట్ తీసుకున్నారు. అనంతరం పంజాబ్ కింగ్స్ 18.5 ఓవర్లలో 265 పరుగులు చేసి గెలుపొందింది. ప్రభ్‌సిమ్రాన్ సింగ్(26 బంతుల్లో 9 ఫోర్లు, 5 సిక్స్‌లతో 76), ప్రియాన్ష్ ఆర్య(17 బంతుల్లో 2 ఫోర్లు, 5 సిక్స్‌లతో 43), శ్రేయస్ అయ్యర్(36 బంతుల్లో 3 ఫోర్లు, 7 సిక్స్‌లతో 71 నాటౌట్) విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగారు. ఢిల్లీ బౌలర్లలో కుల్దీప్ యాదవ్(2/46) రెండు వికెట్లు తీయగా.. అక్షర్ పటేల్, విప్రజ్ నిగమ్ తలో వికెట్ తీసారు. 28, 35 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద శ్రేయస్ అయ్యర్ ఇచ్చిన రెండు సునాయస క్యాచ్‌లను కరుణ్ నాయర్ నేలపాలు చేశాడు. విప్రజ్ నిగమ్ బౌలింగ్‌లో ఒకటి కుల్దీప్ యాదవ్ బౌలింగ్‌లో మరో క్యాచ్‌ను కరుణ్ నాయర్ అందుకోలేక పోయాడు. ఈ అవకాశాలతో చెలరేగిన శ్రేయస్ అయ్యర్.. పంజాబ్ కింగ్స్ విజయలాంఛనాన్ని పూర్తి చేశాడు. ఇన్నింగ్స్ ఆరంభంలో ప్రియాన్ష్ ఆర్య ఇచ్చిన క్యాచ్‌ను లుంగి ఎంగిడి నేలపాలు చేశాడు. ఈ క్యాచ్ అందుకునే క్రమంలో అతను తీవ్రంగా గాయపడి మ్యాచ్‌కు దూరమయ్యాడు. క్యాచ్‌తో పాటు అతని గైర్హాజరీ ఢిల్లీ క్యాపిటల్స్ విజయవకాశాలను దెబ్బతీసింది. అక్షర్ పటేల్ వేసిన 9వ ఓవర్‌లో కూపర్ కానల్లీ ఇచ్చిన క్యాచ్‌ను ముఖేష్ కుమార్ అందుకొని బౌండరీ లైన్ తాకాడు. దాంతో ఈ క్యాచ్ కాస్త సిక్సర్‌గా మారింది. ఓవరాల్‌గా నాలుగు క్యాచ్ డ్రాప్స్ ఢిల్లీ క్యాపిటల్స్ పతనాన్ని శాసించాయి. లుంగి ఎంగిడి గాయపడక పోయినా ఫలితం మరోలా ఉండేది. కట్టడిగా బౌలింగ్ చేయడంలో ఎంగిడి దిట్ట. కానీ తీవ్రమైన గాయంతో అతను మైదానం వీడాల్సి వచ్చింది.

# సింధు కంటి పక్కన వింత పరికరం!?



ఇటీవల జరిగిన ఉబెర్ కప్ మ్యాచ్ లో భారత బ్యాడ్మింటన్ స్టార్ పీవీ సింధు కంటి పక్కన(కణత భాగంలో) ఓ స్టిక్కర్ లాంటి పరికరాన్ని ధరించి కనిపించింది. మ్యాచ్ జరుగుతున్నంత సేపు ఆ పరికరం అందరి దృష్టిని ఆకర్షించింది. అసలు అది ఏంటి? ఆటలో దానికి ఉన్న ప్రాముఖ్యత ఏంటనే చర్చ క్రీడా ప్రపంచంలో మొదలైంది. నిజానికి అది ఓ అత్యాధునిక పరికరం.. దీనిని 'టెంపుల్' అని పిలుస్తున్నారు. ఈ పరికరం అథ్లెట్ల మానసిక స్థితిని అంచనా వేయడానికి రూపొందించబడింది. ఇది ప్రధానంగా మెదడులోని రక్త ప్రసరణను, ఆలోచనల తీవ్రతను, ఏకాగ్రత స్థాయిలను ట్రాక్ చేస్తుంది. ఆట సమయంలో క్రీడాకారులు ఎంత ఒత్తిడికి లోనవుతున్నారు? వారు ఏ సమయంలో అత్యంత ఏకాగ్రతతో ఉన్నారు? వంటి అంశాలను ఈ పరికరం డేటా రూపంలో విశ్లేషిస్తుంది. అథ్లెట్ల 'మెంటల్ స్టేటస్'ను అర్థం చేసుకోవడం ద్వారా వారి ప్రదర్శనను మరింత మెరుగుపరచడానికి ఇది ఉపయోగపడుతుంది. ఈ వినూత్న ప్రాజెక్ట్ వెనుక ప్రముఖ వ్యాపారవేత్తలు ఉన్నారు. జొమాటో ఫౌండర్ దీపిందర్ గోయల్ టీమ్ ఈ పరికరాన్ని అభివృద్ధి చేసింది. అత్యంత ఆసక్తికరమైన విషయం ఏమిటంటే.. పీవీ సింధు భర్త వెంకట దత్తసాయి కూడా ఈ ప్రాజెక్ట్‌లో భాగస్వామిగా ఉన్నారు. ఓ రకంగా చెప్పాలంటే.. స్పోర్ట్స్ టెక్నాలజీలో ఇదొక కొత్త విప్లవం అని చెప్పవచ్చు. ప్రస్తుతం ఈ 'టెంపుల్' పరికరం ఇంకా టెస్టింగ్ దశలోనే ఉంది. ఓ అంతర్జాతీయ మ్యాచ్‌లో ప్రయోగాత్మకంగా దీన్ని మొదటిసారిగా పీవీ సింధుపై పరీక్షించారు. మైదానంలో ఆటగాళ్ల మెదడు ఏ విధంగా స్పందిస్తుందో తెలుసుకోవడానికి ఈ డేటా కోచ్‌లకు, శాస్త్రవేత్తలకు ఎంతో కీలకం కానుంది. భవిష్యత్తులో ఈ టెక్నాలజీ క్రీడా ప్రపంచంలో మరింత కీలకంగా మారే అవకాశం కనిపిస్తోంది.

# సాయి సుదర్శన్ సెంచరీ చేసినా గుజరాత్‌కు నిరాశే



డిఫెండింగ్ చాంపియన్ రాయల్ చాలెంజర్స్ బెంగళూరు ఈ సీజన్‌లోనూ అదరగొడుతూ మరో విజయాన్ని ఖాతాలో వేసుకుంది. సాయి సుదర్శన్ సెంచరీతో విజృంభించినా కూడా గుజరాత్ టైటాన్స్‌కు నిరాశే ఎదురైంది. విరాట్ కోహ్లీ, పడిక్కల్ వేగంగా చేసిన అర్థ సెంచరీలతో మిగతా బ్యాటర్లు దూకుడుగా ఆడడంతో బెంగళూరు ఐదో విజయాన్ని సొంతం చేసుకుంది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన గుజరాత్ టైటాన్స్ నిర్ణీత 20 ఓవర్‌లలో 3 వికెట్లు కోల్పోయి 205 పరుగులు చేసింది. శుభ్‌మన్ గిల్‌తో కలిసి సాయి సుదర్శన్ అదిరే ఆరంభమిచ్చారు. ఓపెనర్ సాయి సుదర్శన్(100) సంచలన ఇన్నింగ్స్ ఆడి సెంచరీ నమోదు చేశాడు. బౌలర్లను ఎడాపెడా ఉతికేసిన సాయి శతకం బాట పట్టాడు. కెప్టెన్ శుభ్‌మన్ గిల్(32)తో రాణించగా.. జోస్ బట్లర్(25) మెరిశాడు. జేసన్ హోల్డర్(23 నాటౌట్), వాషింగ్టన్ సుందర్ (19) కొన్ని షాట్లు ఆడడంతో గుజరాత్ భారీ స్కోర్ నమోదుచేసింది. పరుగులకు కళ్లెం వేసినా వికెట్లు తీయడంలో బెంగళూరు బౌలర్లు విఫలమయ్యారు. అతికష్టంగా మూడు వికెట్లు తీయగా.. భువనేశ్వర్ కుమార్, జోష్ హేజిల్‌వుడ్, సుయాశ్ శర్మ ఒక్కో వికెట్ పడగొట్టారు. గుజరాత్ విధించిన లక్ష్యాన్ని రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఐదు వికెట్ల నష్టానికి 18.5 ఓవర్‌లలోనే ఛేదించింది. విరాట్ కోహ్లీ (81) భారీ ఇన్నింగ్స్ ఆడగా.. పడిక్కల్ అదే స్థాయిలో దూకుడుగా ఆడి అర్థ సెంచరీ నమోదు చేశాడు. 44 బంతుల్లో కోహ్లీ 81 పరుగులు చేయగా.. వాటిలో 8 ఫోర్లు, 4 సిక్సర్లు ఉన్నాయి. జాకబ్ బెతెల్ 14 పరుగులకే ఔటయిన వేళ క్రీజులోకి వచ్చిన పడిక్కల్ 27 బంతుల్లో 55 పరుగులు చేసి ధనాధన్ అర్థ సెంచరీ నమోదు చేశాడు. కెప్టెన్ రజత్ పాటిదార్ (8), జితేశ్ శర్మ (10), టిమ్ డేవిడ్ (10) కొంత స్కోర్ చేయగా.. ఆఖరులో కృనాల్ పాండ్యా భారీ షాట్లు ఆడి జట్టుకు విజయాన్ని అందించాడు.బ్యాటర్లు చేసిన లక్ష్యాన్ని గుజరాత్ బౌలర్లు కాపాడలేకపోయారు. మొదట దూకుడుగా ప్రదర్శన కనబర్చినా ఆవగింజంతా అదృష్టం కూడా కలిసిరావడంలో బెంగళూరు ఓటమిపాలైంది. రషీద్ ఖాన్ 2 వికెట్లు తీయగా.. జేసన్ హోల్డర్, సిరాజ్ తలా ఒక్కో వికెట్ తీశారు.

# ఆర్సీబీ ఖాతాలో చెత్త రికార్డు..



ఐపీఎల్ 2026 సీజన్లో భాగంగా బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో గుజరాత్ టైటాన్స్ జట్టుతో జరిగిన మ్యాచ్‌లో ఆర్సీబీ ఘనవిజయం సాధించింది. మ్యాచ్ గెలుపొందినా కానీ ఆర్సీబీ ఓ చెత్త రికార్డును తన పేరిట లిఖించుకుంది. ఈ మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ బ్యాటర్ సాయి సుదర్శన్ అద్భుత సెంచరీతో చెలరేగడంతో.. ఐపీఎల్ చరిత్రలో ప్రత్యర్థి ఆటగాళ్లకు అత్యధిక సెంచరీలు(15) సమర్పించుకున్న మొదటి జట్టుగా ఆర్సీబీ నిలిచింది. ఇప్పటివరకు 14 సెంచరీలతో కోల్‌కతా నైట్ రైడర్స్ పేరిట ఉన్న ఈ రికార్డును ఆర్సీబీ అధిగమించి ఈ చెత్త రికార్డులో అగ్రస్థానానికి చేరుకుంది. ఈ మ్యాచ్ కేవలం ఆర్సీబీకి చేదు జ్ఞాపకాన్ని మిగల్చడమే కాకుండా సాయి సుదర్శన్ కెరీర్లో ఓ మైలురాయిగా నిలిచిపోయింది. సాయి సుదర్శన్ తన సెంచరీ ద్వారా ఐపీఎల్‌లో అత్యంత వేగంగా 2000 పరుగులు పూర్తి చేసిన ఆటగాడిగా చరిత్ర సృష్టించాడు. కేవలం 47 ఇన్నింగ్స్‌ల్లోనే సాయి సుదర్శన్ ఈ ఘనత సాధించి, దిగ్గజ ఆటగాడు క్రిస్ గేల్ (48 ఇన్నింగ్స్‌లు) రికార్డును తుడిచిపెట్టాడు. ఐపీఎల్ చరిత్రలో అత్యంత వేగంగా ఈ మైలురాయిని చేరుకున్న ఆటగాళ్ల జాబితాలో సుదర్శన్ ఇప్పుడు అగ్రస్థానంలో ఉన్నాడు. టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌కు దిగిన గుజరాత్ టైటాన్స్ నిర్ణీత 20 ఓవర్లలో 205 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఓపెనర్లు సాయి సుదర్శన్, శుభ్‌మన్ గిల్ మొదటి వికెట్‌కు 128 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పి జట్టుకు బలమైన పునాది వేశారు. గిల్ 32 పరుగులకు ఔట్ అయినప్పటికీ, సుదర్శన్ తన దూకుడును కొనసాగించి మూడో ఐపీఎల్ సెంచరీని నమోదు చేశాడు. చివర్లో జేసన్ హోల్డర్ 10 బంతుల్లో 23 పరుగులు చేసి జట్టు స్కోరును 200 దాటించాడు.206 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఆర్సీబీకి విరాట్ కోహ్లీ వెన్నెముకగా నిలిచాడు. వాషింగ్టన్ సుందర్ చేతిలో డకౌట్ గండం నుంచి తప్పించుకున్న కోహ్లీ.. ఆ తర్వాత వెనుదిరిగి చూడలేదు. కేవలం 44 బంతుల్లోనే 81 పరుగులు బాది జట్టును విజయం అంచులకు చేర్చాడు. కోహ్లీ ఇన్నింగ్స్‌లో సిక్సర్లు, ఫోర్ల వర్షం కురవడంతో గుజరాత్ బౌలర్లు నిస్సహాయంగా ఉండిపోయారు. ఆర్సీబీ ఈ లక్ష్యాన్ని 19వ ఓవర్లోనే పూర్తి చేసి మరో అద్భుత విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. బ్యాటింగ్ స్వర్గధామంగా భావించే చిన్నస్వామి స్టేడియంలో ఆర్‌సీబీ బౌలర్లు మరోసారి భారీగా పరుగులు సమర్పించుకోవడం ఆ జట్టు అభిమానులను నిరాశకు గురిచేసింది.

ఆదివారం , ఏప్రిల్ 26 , 2026

భవిష్యత్ ప్రజాపాలన
తెలుగు దినపత్రిక



# నాగార్జున నమ్మకపోతే వర్మ కెరీర్ ముగిసిపోయేది : జేడీ చక్రవర్తి




టాలీవుడ్ నటుడు జేడీ చక్రవర్తి తాను నటించిన తాజా చిత్రం 'గాయపడ్డ సింహం' ప్రమోషన్లలో బిజీగా ఉన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తన సినీ కెరీర్‌ను మలుపు తిప్పిన 'శివ' సినిమా షూటింగ్ మొదటి రోజు జరిగిన ఒక అద్భుతమైన సంఘటనను గుర్తు చేసుకున్నారు.

"షూటింగ్ మొదటి రోజే ఒక భారీ యాక్షన్ సీక్వెన్స్ ప్లాన్ చేశారు. అప్పటి టాప్ ఫైట్ మాస్టర్ రాజు గారు టైర్లు కాల్చడం, పొగ ఎఫెక్ట్స్ వంటివి డిజైన్ చేశారు. కానీ అప్పుడే ఇండస్ట్రీకి పరిచయమవుతున్న ఆర్జీవీ... అవన్నీ వద్దని, తనకు నేచురల్‌గా కావాలని ముక్కుసూటిగా చెప్పేశారు. ఒక కొత్త దర్శకుడు అంతటి మాస్టర్ ఆలోచనను కాదనడం అప్పట్లో చర్చనీయాంశమైంది. అయితే హీరో నాగార్జున మాత్రం వర్మ ప్రతిభను నమ్మి ఆయనకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చారు, ఆ నమ్మకమే నేడు ఆర్జీవీని ఈ స్థాయిలో నిలబెట్టింది" అని జేడీ విశ్లేషించారు. లేకపోతే ఆయన కెరీర్ అప్పుడే ముగిసిపోయేదని అన్నారు. రామ్ గోపాల్ వర్మ ముక్కుసూటి మనిషి అని, ఎవరి అభిప్రాయాలకు లొంగకుండా తన విజన్‌తోనే సినిమాను తెరకెక్కించే వారని జేడీ కొనియాడారు.


# 'నా పేరు కరసామి'..

## పవర్‌ఫుల్ డైలాగ్స్‌తో ధనుష్ 'కర' టీజర్ రిలీజ్




విలక్షణ నటుడు ధనుష్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'కర'. విఘ్నేశ్ రాజా దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమా తెలుగు టీజర్‌ను శుక్రవారం మేకర్స్ విడుదల చేశారు. టీజర్ ఆద్యంతం ఉత్కంఠభరితంగా, పవర్‌ఫుల్ డైలాగ్స్‌తో సినిమాపై అంచనాలను భారీగా పెంచింది. ఏప్రిల్ 30న ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు నిర్మాతలు ప్రకటించారు. తెలుగు రాష్ట్రాల్లో విఘ్నేశ్వర ఎంటర్టైన్మెంట్స్, ఆర్ స్టార్ లాజిస్టిక్స్ పతాకాలపై సిహెచ్ సతీష్ కుమార్, రాజేష్ కుమార్ బొబ్బర ఈ చిత్రాన్ని విడుదల చేస్తున్నారు. టీజర్‌లో వినిపించిన డైలాగ్స్ సినిమా కథాంశాన్ని, హీరో పాత్ర తీవ్రతను స్పష్టం చేస్తున్నాయి. "పంటో.. గడ్డో, పాపమో.. పుణ్యమో, తను నాటింది.. తనే నరుక్కోవాలి. నేను నాటిన విత్తనం ఇప్పుడు కోత కొచ్చింది. అంత కంటే ముందు నామీద పడ్డ మచ్చని తుడిచేయాలి. నన్ను నమ్ముకున్న వారిని ముందుకు తీసుకెళ్లాలి. నా పేరు కరసామి" అంటూ ధనుష్ చెప్పే సంభాషణలు ఆకట్టుకుంటున్నాయి. తనపై పడిన నిందను తుడిచివేసి, తన వారిని కాపాడుకునే ఓ యువకుడి ప్రయాణమే ఈ సినిమా అని టీజర్ చూస్తే అర్థమవుతోంది. టైటిల్ పాత్ర పోషిస్తున్న ధనుష్, ఇందులో పలు విభిన్న షేడ్స్ ఉన్న పాత్రలో కనిపించనున్నారు. ఒకవైపు సమస్యలతో సతమతమయ్యే యువకుడిగా, మరోవైపు ఎమోషన్స్‌ను అదుపులో పెట్టుకున్న పరిణతి చెందిన వ్యక్తిగా ఆయన నటనలో వేరియేషన్స్ ఆకట్టుకోనున్నాయి. కుష్మిత గణేష్ సమర్పణలో డాక్టర్ ఇషారి కె. గణేష్ ఈ చిత్రాన్ని నిర్మించారు. ధనుష్ సరసన 'ప్రేమలు' ఫేమ్ మమిత బైజు హీరోయిన్‌గా నటిస్తోంది. ఇప్పటికే విడుదల చేసిన పోస్టర్లకు మంచి స్పందన రాగా, తాజాగా విడుదలైన టీజర్‌తో సినిమాపై బజ్ మరింత పెరిగింది.

# నిర్మాతగా కొత్త అవతారం?



విరూపాక్ష వంటి బ్లాక్‌బస్టర్ విజయంతో ఫుల్ జోష్‌లోకి వచ్చిన హీరో సాయి దుర్గ తేజ్, ఆ తర్వాత కొంతకాలం సినిమాలకు దూరంగా ఉన్న విషయం తెలిసిందే. ప్రస్తుతం తేజ్ తన కెరీర్ లోనే అత్యంత భారీ బడ్జెట్ తో తెరకెక్కుతున్న సం బరాల ఏటి గట్టు చిత్ర షూటింగ్‌లో బిజీగా ఉన్నా రు. దాదాపు ఏడాది కాలంగా నిర్మాణంలో ఉన్న ఈ సినిమా కథ ఎంపిక నుంచి క్యారెక్టరైజేషన్, ఫిజికల్ ట్రాన్స్‌ఫర్మేషన్ వరకు ప్రతి అంశంలోనూ తేజ్ కష్టపడుతున్నాడని తెలిసింది. హీరో సాయి దుర్గ తేజ్ చేతిలో ఇప్పటికే పలు ఆసక్తికరమైన ప్రాజెక్టులు ఉన్నాయి. దర్శకుడు సుజీత్‌తో పాటు సందీప్ తో కూడా కొత్త సినిమాలు చేయనున్నట్లు టాక్ వినిపిస్తోంది. వీటితో పాటు మరో రెండు ప్రాజెక్టులు చర్చల దశలో ఉన్నాయని వినికిడి. సంబరాల ఏటి గట్టు విడుదలైన వెంటనే ఆ కొత్త ప్రాజెక్టులపై అధికారిక ప్రకటన వచ్చే అవకాశముంది. ఇక నటుడిగా మాత్రమే కాకుండా నిర్మాతగా కూడా మారేందుకు ఆయన సిద్ధమవుతున్న ట్లు సమాచారం. విజయ్ దుర్గ ప్రొడక్షన్స్ పేరుతో కొత్త బ్యానర్ ప్రారంభించేందుకు తేజ్ రెడీ అవుతున్నారట. త్వరలోనే ఆ నిర్మాణ సంస్థపై అధికారిక ప్రకటన వచ్చే అవకాశముందని తెలిసింది. ఆ బ్యానర్ మొదటి సినిమాలో తేజ్ స్వయంగా హీరోగా నటిస్తారా? లేక కొత్త టాలెంట్ ను ప్రోత్సహించేందుకు నిర్మాణ సంస్థను ప్రారంభిస్తున్నారా? అన్నది తెలియాల్సి ఉంది.

# అక్షయ కుమార్ కుమార్తెకు లైంగిక వేధింపులు.. ఒకరి అరెస్ట్



బాలీవుడ్ స్టార్ నటుడు అక్షయ కుమార్ కుమార్తెకు లైంగిక వేధింపుల కేసులో మహారాష్ట్ర సైబర్ క్రైమ్ పోలీసులు ఒకరిని అరెస్ట్ చేశారు. ఈ విషయాన్ని మహారాష్ట్ర సైబర్ అడిషనల్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు యశస్వీ మీడియాకు వెల్లడించారు. తన కుమార్తె వేధింపులకు గురవుతున్నట్లు అక్షయ్ కుమర్ స్వయంగా అధికారుల దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. ధైర్యంగా తనకు ఎదురైన ఇబ్బందిని చెప్పడం వల్లే నిందితుడిని పట్టుకోవడం సాధ్యమందని తెలిపారు.


గతేడాది అక్టోబర్‌లో ముంబై పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో అక్షయ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ గురించి అక్షయ్ మాట్లాడుతూ.. తన ఇంట్లో జరిగిన ఓ ఘటన గురించి తెలిపారు. తన కుమార్తె ఆన్‌లైన్‌లో గేమ్స్ ఆడుతుండగా.. గుర్తు తెలియని ఓ వ్యక్తి ఆమెకు అసభ్యకరంగా మెసేజ్ చేశాడని అన్నారు. ఆమె న్యూడ్ ఫోటోలను పంపించాలని అతను అడిగాడని పేర్కొన్నారు. ఈ విషయం అక్షయ్ కుమార్తె ఇంట్లో చెప్పడంతో వెంటనే సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. పాఠశాల విద్యార్థులకు సైబర్ క్రైమ్‌పై అవగాహన కల్పించేలా సైబర్ ఎడ్యుకేషన్‌ను వీక్లీ సబ్జెక్ట్‌గా పెట్టాలని ప్రభుత్వానికి సూచించారు.



# స్టైలిష్ లుక్ లో తమన్నా..

బాలీవుడ్ నుంచి టాలీవుడ్ వరకు తన అందం, అభినయంతో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న తమన్నా భాటియా మరోసారి సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా మారారు. షూటింగ్స్ తో బిజీగా ఉన్నప్పటికీ, అభిమానులతో టచ్ లో ఉండేందుకు ఆమె ఎప్పటికప్పుడు సోషల్ మీడియా లో ఫోటోలు, అభిప్రాయాలు పంచుకుంటూ వస్తోంది. తాజాగా ఆమె షేర్ చేసిన ఫోటోలు, పోస్ట్ నెటిజన్లను ఆకట్టుకుంటున్నాయి. ఇటీవల జరిగిన ఈు అత్యంత ప్రభావవంతమైన యువ భారతీయులు 2026 అవార్డుల కార్యక్రమంలో పాల్గొన్న తమన్నా, ఆ ఎక్స్పీరియన్స్ ను అభిమానులతో పంచుకున్నారు. ఆ సందర్భంగా ఆమె రాసుకొచ్చిన ఎమోషనల్ కామెంట్స్ అందరి దృష్టి ఆకర్షిస్తున్నాయి. ఆ ఈవెంట్ లో ఉన్న ఎన్విరాన్మెంట్, సహచరుల మధ్య ఉన్న అనుబంధం తనకు ఎంతో ప్రత్యేకంగా అనిపించిందని పేర్కొంది.'ఆ రాత్రి ఇప్పటికీ నా మనసులో ఉంది. అందరూ ఒకరికి ఒకరు సపోర్ట్ చేస్తూ, నిజమైన ఆనందాన్ని పంచుకున్నారు. విభిన్న రంగాల్లో ఉన్న వ్యక్తుల ప్రయాణాలను చూసి గర్వంగా అనిపించింది' అని ఆమె తన పోస్ట్ లో తెలిపారు. సహచరులు ఒకరిని ఒకరు అభినందించుకోవడం, ఎంకరేజ్ చేసుకోవడం వంటి అంశాలు తనను ఎంతగానో ప్రభావితం చేశాయని వెల్లడించారు తమన్నా. అలాగే ఆ రోజు తాను ఎలా రెడీ అయ్యారో అమ్మడు వివరించారు. సాధారణంగా తొందరపడే తనకు, ఈసారి మాత్రం ప్రతి అంశాన్ని ఆస్వాదిస్తూ నెమ్మదిగా రెడీ అయ్యానని చెప్పింది. డ్రెస్సింగ్ నుంచి స్టైలింగ్ వరకు ప్రతి చిన్న విషయానికీ ఇంపార్టెన్స్ ఇచ్చినట్లు వెల్లడించింది. ఆ ప్రాసెస్ ను ఎంతో ఎంజాయ్ చేశానని తెలిపింది. ఆ ఈవెంట్ లో తమన్నా ధరించిన డ్రెస్ కూడా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# పెద్ది.. ఆ డేట్ వెనుక ఎన్నో ఆలోచనలు



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, ఉప్పెన ఫేమ్ బుచ్చిబాబు సానా కాంబినేషన్లో వస్తున్న 'పెద్ది' చిత్రంపై అంచనాలు భారీగా ఉన్న విషయం తెలిసిందే. ఈ సినిమా షూటింగ్ మొదలైనప్పటి నుండి రిలీజ్ డేట్ విషయంలో రకరకాల ఊహాగానాలు వినిపిస్తున్నాయి. మొదట జూన్ 4న సినిమా వస్తుందని ప్రచారం జరిగినా, లేటెస్ట్ గా అందుతున్న సమాచారం ప్రకారం మేకర్స్ మరో డేట్‌ను ఖరారు చేశారు. కేవలం సెంటిమెంట్ కోసం కాకుండా, పక్కా బిజినెస్ లెక్కలతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ డేట్ మార్పు వెనుక ఉన్న అసలు కారణాలు ఇప్పుడు ఫిల్మ్ నగర్ లో ఆసక్తికరంగా మారాయి. అసలు విషయం ఏంటంటే, 'పెద్ది' సినిమాను జూన్ 25న విడుదల చేయడానికి చిత్ర బృందం మొగ్గు చూపుతోంది. జూన్ మొదటి వారంలో స్కూళ్లు రీఓపెన్ అయ్యే హడావిడి ఉండటంతో ఫ్యామిలీ ఆడియన్స్ థియేటర్లకు రావడం కష్టమని భావించి జూన్ 4 ఆప్షన్‌ను పక్కన పెట్టారు. అదే 25వ తేదీ అయితే నెలాఖరు కావడంతో పాటు శాలరీలు పడే టైమ్, దీనివల్ల ఓపెనింగ్స్‌కు ప్లస్ అవుతుంది. అంతేకాకుండా యూఎస్ మార్కెట్‌లో జూలై వీకెండ్ అడ్వాంటేజ్ కూడా ఈ సినిమాకు కలిసి వస్తుంది. ఓవర్సీస్ వసూళ్లపై కన్నేసిన చరణ్ టీమ్, ఈ లాంగ్ రన్ స్ట్రాటజీతోనే జూన్ 25ను లాక్ చేసినట్లు సమాచారం. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ చివరి దశకు చేరుకుంది. ఇప్పటికే 90 శాతం చిత్రీకరణ పూర్తవ్వగా, మే మొదటి వారంలో శ్రుతి హాసన్‌తో ఒక స్పెషల్ ఐటెం సాంగ్ షూట్ చేయబోతున్నారు. జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రానికి ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తుండటం మరో విశేషం. రూరల్ స్పోర్ట్స్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ కథ బి, సి సెంటర్ల ప్రేక్షకులకు బాగా కనెక్ట్ అవుతుందని మేకర్స్ నమ్ముతున్నారు. ల్ అందుకే ప్రమోషన్లకు కూడా తగినంత సమయం దొరికేలా జూన్ నెలాఖరును ఎంచుకున్నారు.

వృద్ధి సినిమాస్, మైత్రీ మూవీ మేకర్స్ సంయుక్తంగా ఈ భారీ ప్రాజెక్టును నిర్మిస్తున్నాయి. రామ్ చరణ్‌కు 'ఆర్ఆర్ఆర్' తర్వాత గ్లోబల్ మార్కెట్ పెరిగినప్పటికీ, సోలో హీరోగా తన బాక్సాఫీస్ స్టామినాను నిరూపించుకోవాల్సిన అవసరం ఉంది. బుచ్చిబాబు తన మార్క్ సెన్సిబిలిటీస్‌తో ఈ కథను చాలా ఇంటెన్సివ్ గా తీర్చిదిద్దినట్లు తెలుస్తోంది. రెహమాన్ ఇచ్చే మ్యూజిక్, సినిమాలో ఉండే ఎమోషనల్ సీన్లు ఆడియన్స్‌కు కొత్త అనుభూతిని ఇస్తాయని టాక్. డిస్ట్రిబ్యూటర్లకు కూడా జూన్ 25 సేఫ్ డేట్ అని అనిపించడంతో, అందరూ ఈ డేట్‌కే ఓటు వేశారు. త్వరలోనే దీనిపై ఒక అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది. మొత్తానికి 'పెద్ది' రిలీజ్ విషయంలో మేకర్స్ చాలా తెలివిగా అడుగులు వేస్తున్నారు. కేవలం హడావిడిగా సినిమాను థియేటర్లలోకి తీసుకురాకుండా, వసూళ్లు వచ్చే అవకాశం ఉన్న సమయాన్ని ఎంచుకున్నారు. షూటింగ్ పూర్తి చేసుకుని ప్యాచ్ వర్క్ కూడా ఫినిష్ చేస్తే, జూన్ లో చరణ్ మాస్ హడావుడి మొదలవ్వడం ఖాయం.

Edited,Printed,Published and Owend by CHITLA DIVYA ,Printed at POTHUGANTI RACHANA , G2, TSRINIVAS, ROAD NO : 4 , RANGAREDDY , Hyderabad- 500035 . Published at H.NO : 177/P , PLOT NO : 402 ANJAMMA RESIDENCY , MANIKONDA , Hyderabad - 500089, Telangana. Editor : CHITLA VIJAYKUMAR REDDY , RNI : TGTEL/26/A0153 e-mail : bhavishyatprajapalana@gmail.com , Cell : 81061 86888